సంపుటము-V
నం. -5

14 సెప్టెంబర్, 1996
శనివారం
శక సం. 1918,
భాద్రం - 23

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము - వాయిదా తీర్మానముల గురించి. | 585 |
| 2. | ప్రశ్నలు - వ్రాతపూర్వ సమాధానములు | 586 |
| 3. | జీరో అవర్ | 612 |
| 4. | అర్జీల సమర్పణ | 621 |
| 5. | సభా కార్యక్రమము | 621 |
| 6. | విశాఖపట్టణంలోని కెజిహెచ్ హాస్పిటల్‌లో కన్యత్వపు పరీక్షలు చేసారనే విషయంలో కమిటీని ఏర్పాటు చేయుట గురించి. | 634 |
| 7. | రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని వచ్చిన విషయములు : జాతీయ రహదారిపై టంగుటూరు-సింగరాయ కొండల మధ్య గల వంతెన కూలిపోవుట గురించి. | 638 |
| 8. | ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన ప్రాముఖ్యము గల విషయము : నల్లగొండ జిల్లా యాదగిరిగుట్ట శ్రీ నరసింహ స్వామి దేవస్థానపు ఉద్యోగుల అవినీతి చర్యలను గూర్చి. | 656 |
| 9. | సభా సమక్షములో ఉంచిన పత్రములు : | 660 |
| 10. | రొయ్యల పెంపకంపై సభా కమిటీ నివేదిక | 661 |
| 11. | 1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన : (ఎనిమిదవ రోజు) | 661 |


1. అభ్యర్థన నెం. XXIV - సాంఘిక సంక్షేమం
2. అభ్యర్థన నెం. XXV - గిరిజన సంక్షేమం
3. అభ్యర్థన నెం. XXVI - గిరిజన ఉప ప్రణాళిక
4. అభ్యర్థన నెం. XXVII - మహిళ, శిశు సంక్షేమం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదు నందు ముద్రించబడినది.
1997

LEGISLATIVE ... HYDERA

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి.వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి.సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ బి.వి.శర్మ |
| | | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానంద్‌సింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| సహాయ కార్యదర్శులు. | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి.డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎస్.సువర్ణరాజా |
| | | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి.కాశిరాజా |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పదవ శాసనసభ)

*(ఎనిమిదవ సమావేశము - పదిహేనవ రోజు)*

శనివారము 14 సెప్టెంబర్, 1996

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

*శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం)*:- సభా కార్యక్రమము వాయిదా తీర్మానం గురించి – అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. అక్కడి సమస్యని పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలి...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. ఈరోజు మెడికల్ అండ్ హెల్త్ మీద డిమాండ్ ఉంది. అప్పుడు కావాలంటే మాట్లాడవచ్చు.

(అంతరాయం)

**Mr. Deputy Speaker:-** I have received a notice for Adjournment Motion with regard to Death of nine patients due to non-availablity of medical treatment due to the hunger strike by Doctors of KGH, Vizag. This has been diallowed.

The Notice for this has been givenby Sri Ch.Vittal Reddy, Sri P.Nageswara Rao, Sri Ch.Rajeswara Rao, Sri D.Chinna Mallaiah, Sri Subba Raju, Sri Ramakrishna, Sri Chowhan, Sri M.Anjaneyulu, Sri Demudu, Sri K.Biksham, Sri P.Purushotham Rao and others. నాగేశ్వరరావుగారు అది డిజ్‌అలౌ చేశాను.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- అది అర్జంట్, పబ్లిక్ ఇంట్రస్ట్ అని నాకూ తెలుసు. క్వశ్చన్ అవర్ తరువాత పర్మిట్ చేస్తాను.

(అంతరాయం)

**Mr. Deputy Speaker:-** Question No.2641 has been postponed on the request of the Members. Now, Question No.2365

# ప్రశ్నలు - వా|గూప సమాధానములు

## ఇ.ఎ.ఎస్. నిధుల దుర్వినియోగం

ప్రశ్న నెం.2365-ఎల్, శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు, బి.సత్యానందరావు, ఎం.ఎల్.ఏలు.

152-

* 2365(ఎల్) - సర్వశ్రీ బి.సత్యానందరావు (కొత్తపేట), ఎస్.వెంకటేశ్వరరావు (ఎల్లవరం):- పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎల్లవరం నియోజకవర్గంలోని వై.రామవరం మండలానికి కేటాయించిన ఇ.ఎ.ఎస్. నిధులు సుమారు 40 లక్షలు దుర్వినియోగమైన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు బాధ్యులైన అధికారులపై తీసుకొన్న చర్య ఏమి?

*పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ (కె. విద్యాధరరావు):-* (అ) ఎల్లవరం నియోజకవర్గంలోని వై.రామవరం మండలానికి కేటాయించిన ఇ.ఎ.ఎస్. నిధులలో రూ.13.66 లక్షల మేరకు అవకతవకలున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడయింది.

(ఆ) తదుపరి విచారణ పెండింగులో వుండగా, వై.రామవరం మండలంలోని మండల పరిషత్తు అభివృద్ధి అధికారిని, మండల ఇంజనీరింగు అధికారిని సస్పెన్షన్‌లో వుంచడమయింది. కాకినాడలోని పంచాయతిరాజ్ సూపరింటెండింగు ఇంజనీరును కూడా తదుపరి సవివరమయిన విచారణ జరిపే నిమిత్తం, విచారణ అధికారిగా నియమించడం జరిగింది.

*శ్రీ పి.పురుషోత్తమరావు (సిర్‌పూర్):-* అధ్యక్షా, ఇ.ఎ.ఎస్. క్రింద ప్రతి జిల్లాలో మీడియేటర్స్‌ని పెట్టి గైడ్‌లైన్స్‌కి వ్యతిరేకంగా ఇంజనీర్స్, మధ్యవర్తులను పెట్టుకొని కాంట్రాక్ట్ చేసుకుంటున్నారు. ఎంప్లాయిమెంట్ జనరేషన్ కాకుండా 50 శాతం బయటవారికి ఇవ్వడం అలవాటు అయ్యింది. ఇది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? ఇ.ఎ.ఎస్. నిధులు దుర్వినియోగం కాకుండా డైరెక్ట్‌గా వ్యవసాయ కూలీలకు అంటే కూలి లేని వారికి అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

*శ్రీ కె. విద్యాధరరావు:-* ఉపాధి హామీ పథకం క్రింద కూలి లేనివారికి 100 రోజులు పని కల్పించడం అనేది ప్రభుత్వ పథకం. ఎక్కడయినా ఈ విషయంలో అవకతవకలు జరిగినట్టయితే, గౌరవ సభ్యులెవరయినా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే ఆ విషయమై చర్య తీసుకుంటాను.

*శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):-* గ్రామాలలో, మండలాలలో ఎం.డి.వోలు, ఇతర అధికారులు ఇందులో ఇన్‌వాల్వ్ అయినట్లు మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. ఏ సమయంలో ఇది జరిగింది? గౌరవ సభ్యులు ఎప్పుడు ప్రశ్న ఇచ్చారు.

ఈ విషయంలో విచారణ జరగడానికి ఇంత ఆలస్యం ఎందుకు? ఇందులో ఇన్వాల్వ్ అయిన వారి మీద ఏమి చర్యలు తీసుకున్నారు?

*శ్రీ కె. విద్యాధరరావు:-* ఈసంవత్సరం మార్చి నెలలో ఈ ప్రశ్న వేశారు. అవకతవకలు మార్చి 94, జులై 95 మధ్యలో జరిగాయి. ప్రాథమిక ఎంక్వయిరీ జరిగింది. ఇందులో ఇన్వాల్వ్ అయిన వారిని సస్పెండ్ చేయడం జరిగింది. రూ. 13,66,000/-ల వరకు అవకతవకలు జరిగాయి. దుర్వినియోగం జరిగినట్టు స్పష్టమయిన ఆరోపణ వుంది. వై. రామవరం మండలంలో అడ్డతీగల బ్లాక్లో రూ. 44,45,000/- లు కేటాయిస్తే, అందులో రూ. 44,32,766/- డ్రా చేయడం జరిగింది. ఆ ఎం.డి.వో. డ్రా చేసి చెక్ మెజర్ చేసింది రూ. 22,34,000/- Work recorded but not check measured is Rs.8,33,000/- రూ.13,66,000/- లకి వోచర్ లేదు. ఆ విధంగా గుర్తించడం జరిగింది. వారిని సస్పెండ్ చేయడం జరిగింది. ఎవరెవరు ఇన్వాల్వ్ అయ్యారో వారి మీద ఎంక్వయిరీ జరుగుతోంది. త్వరలో ఎంక్వయిరీ పూర్తిచేసి, సభ్యులకు వివరాలు తెలియజేస్తాము.

*శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు):-* లేబర్ కమిటీలు ఏర్పడి పనులు జరుగుతున్నాయని అన్నారు. అది వాస్తవం కాదు. ప్రతి జిల్లాలో ఒక కాంట్రాక్టర్ నామినల్గా లేబర్ పేర్లు వ్రాసి పనులు వేయిస్తున్నారు తప్ప అక్కడ అసలు లేబర్ ఇన్వాల్వ్మెంట్ వుండదు. కమిటీల ద్వారా పనులు తీసుకోవడం లేదు. ఈ విషయం శాసనసభ్యులకు, మంత్రిగారికి తెలుసు. భవిష్యత్తులో ఈ స్కీమ్లో లేబర్ని తీసుకునే పరిస్థితి కల్పిస్తారా?

*శ్రీ ఎన్. నరసింహారెడ్డి (నల్లగొండ):-* ఖమ్మం జిల్లాలో ఇ.ఎ.ఎస్. నిధులు పెద్దఎత్తున దుర్వినియోగం జరిగినట్లు మేము ఎస్.ఎల్.సి. కమిటీ ద్వారా అక్కడికి వెళ్లినప్పుడు ప్రజలు, అక్కడి అధికారులు చెప్పినప్పుడు తెలుసుకున్నాము. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఆ విషయమై ఏమి చర్యలు గైకొన్నారు?

*శ్రీ చిక్కాల రామచంద్రరావు (తాళ్లరేవు):-* అధ్యక్షా, ఇ.ఎ.ఎస్. క్రింద ఎల్లవరం నియోజకవర్గంలో రూ. 40,00,000/- లు దుర్వినియోగం జరిగింది. మార్చి నెలలో కంప్లయింట్ వచ్చింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఎందుకు చర్య తీసుకోలేదు. ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్స్ అన్నీ వున్నాయి. అయినా కూడా ఎందుకింత. ఆలస్యం జరిగింది? దానికి గల కారణాలు ఏమిటి? కాకినాడ నుంచి అధికారిని విచారణ నిమిత్తం పంపుతున్నామని చెప్పారు. ఎందుకింత ఆలస్యం జరిగింది? మొత్తం ఎంత శాంక్షన్ జరిగింది? ఎన్ని బ్లాక్లకు సంబంధించి ఈ శాంక్షన్ జరిగింది? ఎంతవరకు ఖర్చుపెట్టారు? ఈవిధంగా ఇంకా ఎక్కడయినా జరిగిందా? వెరిఫై చేయించమనండి.

*శ్రీ కె. విద్యాధరరావు:-* వరదరాజులురెడ్డిగారు లేబర్ పని చేయడంలేదు అని చెప్పారు. కాంట్రాక్టర్స్ అంతా చేయిస్తున్నారని అన్నారు. వారికి అంతా తెలుసు. కాంగ్రెస్ పాలనలో ఆ 5 సంవత్సరాల్లో, మా పార్టీ పాలనలో అంటే ఈ సంవత్సరంలో అప్పటికి ఇప్పటికి ఏమయినా మార్పులు వుంటే మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా

8.40 ఉ. చర్యలు తీసుకుంటాము. ఈ విషయం ఇందాకే చెప్పారు. నరసింహారెడ్డిగారు ఖమ్మంలో ఒక పని విషయంలో అడిగారు. అక్కడ ఫ్రాక్షన్ వాడారనేది మా దృష్టికి వచ్చింది. దాని మీద చర్య తీసుకున్నాము. ఆ వర్క్ క్యాన్సిల్ చేసినట్లునాకు గుర్తు. ఇంకా వివరాలు కావాలంటే వారికి అందచేస్తాను. Sir, this is the state of situation. If he needs I will give him further details.

చిక్కాల రామచంద్రరావుగారు చెప్పారు. 1990లో మార్చిలో ప్రశ్నవేస్తే యింతవరకూ ఏమి చేశారని. అవకతవకలు 1994-95లో జరిగింది. వారు కూడా ఆ సమయంలో మంత్రిగారే. వెంటనే విచారణ జరిపించి అధికారులను సస్పెండ్ చేశాం. సమాధానం చెప్పేటప్పుడు యాక్షను తీసుకోవడం కాదు. ఇప్పటికే సస్పెండు చేయడం జరిగింది. ఎస్.ఇ.కి ఆదేశాలు యివ్వడం జరిగింది. We are awaiting the report. As soon as we get details, I will take further action on this matter. బ్లాకువైజ్ డిటెయిల్సు అడిగేరు. 125 బ్లాకులున్నాయి. చెప్పాలంటే చాలా పెద్దది. మరి అనుమతిస్తే చెబుతాను. లేకపోతే వారికి యివ్వమంటే యిస్తాను.

*శ్రీ ఎన్. రాఘువరెడ్డి (నకిరేకల్)*:- 1994-95లో జరిగిందన్నారు. సస్పెండు చేశామంటున్నారు. లక్షల రూపాయలు దుర్వినియోగం అయినట్లు మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. అయితే యింతవరకూ విచారణ చేసి రికవరీ చేయకుండా ఏం చేస్తున్నారు? సస్పెండు చేస్తే చాలా? 6 నెలలు సస్పెండు అయ్యేక తిరిగి ఉద్యోగంలోకి వస్తాడు. ఇలాంటివి చాలా చూశాం. కోట్ల రూపాయలు దుర్వినియోగం అయితే సస్పెండు అయ్యి, మళ్లీ ఉద్యోగంలో చేరి అదేచోట పని చేస్తాడు. డబ్బు మాత్రం రావడంలేదు. ఈ డబ్బు రికవరీ చేయడానికి ప్రయత్నం చేస్తారా? ఎస్.ఇ.కి ఏ తేదీన యిచ్చారు. విచారణ రిపోర్టు రావడానికి కారణం ఏమిటి? కేసును సిబిసిఐడికి అప్పగించండి.

*శ్రీ కె. విద్యాధరరావు*:- రూ. 44 లక్షల చిల్లరలో రూ. 44 లక్షలు పనూలు చేశాం. రూ, 13 లక్షలు అవకతవకలు జరిగాయి. కరెక్టు ఫిగర్సు వచ్చాయి. ఎందుకు రికవరీ చేయలేదని అడిగేరు. Sir, I agree with him that there is a slight delay even to fix the responsibility. We are awaiting the reply. We are taking all the necessary steps to recover the money. I will inform the Hon'ble Member as soon as the action is completed.

*శ్రీ పి. జనార్థనరెడ్డి (ఖైరతాబాద్)*:- ఎంప్లాయిమెంటు ఎష్యూరెన్సు స్కీములో 1994-95లో ఎంతమొత్తం కేటాయించడం జరిగింది? ఎంత ఖర్చు చేశారు? 1995-96లో సెంట్రల్ గవర్నమెంటు షేరు ఎంత వుంది? స్టేట్ గవర్నమెంటు షేరు ఎంత? పనులు మొత్తం జరిగేయా?

*శ్రీ కె. విద్యాధరరావు*:- 1994-95ల రూ. 129.88 కోట్లు, 1993-94లో రూ. 45 కోట్లు, 1995-96లో రూ. 181.88 కోట్లు, 1996-97లో మొదటి దశకు రూ. 13.68 కోట్లు విడుదల చేశాం. కేంద్రం 80 శాతం యిస్తే, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం మ్యాచింగ్ గ్రాంటు యిస్తుంది. 1994-95కి మనం ఆడిట్ రిపోర్టు

పంపించడం జరిగింది. 1995-96కి ఆడిట్ రిపోర్ట్సు తయారవుతున్నాయి. పంపిస్తున్నాము. గౌరవ సభ్యులకు మనవి చేసేదేమిటంటే, మొట్టమొదటిసారిగా ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే పూర్తిగా 3వ విడత ముఖ్యమంత్రి గారి కృషి వల్ల వచ్చింది. Not only the first and second instalments but we are getting even the third instalment also. జనార్ధనరెడ్డిగారు నవ్వుతున్నారు. 2 సంవత్సరాలు వారి హయాములో జరిగింది. Sir, in the history of this programme Andhra Pradesh is the only State which got the third instalment.

*శ్రీ ఎస్.వి. చిన అప్పలనాయుడు (బొబ్బిలి)*:- అధ్యక్షా, ఎల్లవరం నియోజకవర్గంలోనే కాకుండా చాలా చోట్ల ఇంజనీర్లను ఇన్‌ఛార్జి చేయడం వల్ల డ్రాయింగు పవర్సు వుండటం వల్ల లక్షలాది రూపాయలు దుర్వినియోగం అయ్యాయి. విజయనగరం జిల్లాలో కూడా జరిగింది. కాబట్టి ఆసిస్టెంటు ఇంజనీర్లు, ఎం. డి. ఓ. లు వున్నచోట్ల రాష్ట్ర వ్యాప్తంగా కంబైండుగా ఎంక్వయిరీ వేస్తారా?

*శ్రీ కె. విద్యాధరరావు*:- అధ్యక్షా, క్వశ్చన్ ఏమిటి? ఇతర జిల్లాలలో జరిగిందని, విజయనగరంలో కూడా జరిగిందని అంటున్నారు. విజయనగరం నుంచి కూడా రిపోర్టు వచ్చినట్లు నాకు గుర్తు. ఎంక్వయిరీ జరుగుతోంది. వచ్చాక తెలియజేస్తాను.

## కల్లూరు పంచాయతీ రహదారులపై అక్రమ కట్టడాలు

153-

*2303- శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు): ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కర్నూలు జిల్లాలోని కల్లూరు మేజర్ పంచాయతీలో రహదారులు, కల్వర్టులపై అక్రమ కట్టడాలు నిర్మాణం జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ప్రభుత్వ భూములను ఆక్రమించిన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమి;

(ఇ) ఆక్రమణదారుల పేర్లను, ఆక్రమించిన స్థలాల వివరాలను సభాసమక్షములో ఉంచెదరా?

*ముఖ్యమంత్రి తరపున అటవీ శాఖ మంత్రి (డాక్టర్ ఎన్. జనార్ధనరెడ్డి)*:- (అ) అవునండి.

కర్నూలు జిల్లా, కల్లూరు మేజరు గ్రామ పంచాయతిలోని రహదార్లు, కల్వర్టులపై 72 తాత్కాలిక అక్రమ నిర్మాణాలు వున్నాయి.

(ఆ) కర్నూలులోని రోడ్లు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కర్నూలు జిల్లా, కల్లూరు మేజరు పంచాయతిలోని రోడ్లు, భవనాల శాఖకు చెందిన రోడ్లపై గల ఆక్రమణదారులను గుర్తించి, ఆక్రమణలను తొలగించటానికి అవసరమైన చర్యలను చేపట్టడం కొరకు వారి వివరాలను రెవిన్యూ డివిజనల అధికారికి అందజేశారు.

(ఇ) అవునండి.

ఆక్రమణదారుల పేర్లను, వారు ఆక్రమించుకున్న విస్తీర్ణాన్ని సూచించే జాబితాను సభా సమక్షంలో వుంచడమయింది.

*శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:–* అధ్యక్షా, ఇది చాలా యింపార్టెంట్ క్వశ్చన్. నేషనల్ హైవేస్, కాలనీలు, ఆటస్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. మొన్న మునిసిపల్ అడ్మినిస్ట్రేషను మంత్రిగారు తమ దృష్టికి తెస్తే తప్పకుండా చర్య తీసుకుంటామన్నారు. కల్లూరులో హైవేల మీద మొదట టెంపరరీగా చిన్న నిర్మాణం చేసుకుని, తర్వాత క్యాంటీనుగా కన్వర్టు చేయడం, తర్వాత పక్కా బిల్డింగ్సు నిర్మాణం చేస్తున్నారు. వాటి మీద ఏమి యాక్షను తీసుకుంటారు? వాటిని వెకేట్ చేయిస్తారా? ట్రాఫిక్‌కు వీటివల్ల అంతరాయం కలుగుతోంది. వీకర్ సెక్షన్సు గుడిసెలు వెకేట్ చేయమంటే వారు వేరే చోటు చూపించమని అడుగుతున్నారు. దీనిని గురించి యిమీడియెట్‌గా ఏమి చర్య తీసుకుంటారు?

*డా. ఎన్. జనార్ధనరెడ్డి:–* ఎన్‌క్రోచ్‌మెంట్సు గురించి, వాటిని ఐడెంటిఫై చేసి తగు చర్య తీసుకోమని కర్నూలు ఆర్.డి.ఓ. గారికి ఆదేశాలు పంపించాము. వారు చర్య తీసుకుంటామని చెప్పారు. వీకర్ సెక్షన్సు ఎన్‌క్రోచ్‌మెంట్సు అంశం నాకు సంబంధించినది కాదు. వేరే రూపంలో ప్రశ్నిస్తే సంబంధిత మంత్రి సమాధానం చెబుతారు.

*శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):–* అధ్యక్షా, జాతీయ రహదారి అది. దానిపైన అక్రమ నిర్మాణాలు. నిర్మాణాలన్నీ పూర్తి అయ్యేదాకా ఆర్ అండ్ బి శాఖ నిద్రపోతోందా? కుంభకర్ణ నిద్రపోతున్నారా అధికారులు? పర్యవసానం లేనిపోని ఆందోళన. మళ్లీ యిళ్ళు కూలదోశారని ఆందోళన. బాధ్యులైన అధికారులు ఏమి చేస్తున్నారు? నిర్మాణాలు జరుపుతూ వుంటే పట్టించుకోని అధికారులపై ఏమి చర్య తీసుకున్నారు? ఇది చాలా అన్యాయం. స్థానికంగా వున్న అసిస్టెంటు ఇంజనీర్లు, యితర అధికార్లు నిర్మాణాలు జరుగుతున్న సమయంలో కుంభకర్ణ నిద్రపోతున్నారా? వీరిపైన ఏమి చర్య తీసుకుంటారు?

*డా. ఎన్. జనార్ధనరెడ్డి:–* అధ్యక్షా, అక్కడ వున్న కట్టడాలను వెంటనే ఎవిక్ట్ చేయవలసిందిగా ఆర్ అండ్ బి అధికారులకు రాయడం జరిగింది. అది ఆర్.డి.వో. పరిధిక్రిందకు వస్తుంది కాబట్టి ఆయన యాక్షన్ తీసుకోవాలి. దీనిపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటానని మనవి చేస్తున్నాను.

*శ్రీ బి. వెంకటేశ్వరరావు:–* అక్కడ డబ్బాకొట్ల వారు వున్నారు అంటున్నారు. వారికి ప్రత్యామ్నాయం చూడండి. వారు బలహీన వర్గాలకు చెందినవారు కాబట్టి వారికి ప్రత్యామ్నాయంగా స్థలం చూపించే ఏర్పాటు చేస్తారా?

*డా. ఎన్. జనార్ధనరెడ్డి:–* పరిశీలిస్తాము.

*శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):–* అధ్యక్షా ఇందులో రెండు అంశాలు వున్నాయి. ఆర్ అండ్ బి డిపార్టుమెంటు వారు, కొంతమంది పెద్ద మనుషులు ఉన్నారు.

పెద్ద పెద్ద భవనాలు కట్టారు. ఇందులో పేదలు వున్నారు. రోడ్డు మార్జిన్‌లోనే కాకుండా కల్వర్టు మీద కూడా కట్టారు. ఇది ఎంత కాలం నుంచి వుంది? మంత్రిగారు అన్నారు పంచాయతీరాజ్ వాళ్లకు, ఇంకొక డిపార్ట్‌మెంట్‌కు అడుగుతున్నాము. నాకు సంబంధించిన క్వశ్చన్ కాదు అన్నారు. ఒక డిపార్ట్‌మెంట్‌కు ఇంకొక డిపార్ట్‌మెంట్‌కు సమన్వయం లేక ఇటువంటి అక్రమాలు వస్తున్నాయి. ఇటువంటి అక్రమ కట్టడాల వలన యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. అధికారులు ఏమీ చేస్తున్నారు? కొన్ని సంవత్సరాల నుంచి పక్కా బిల్డింగులు కట్టారు కదా! ఇమీడియట్‌గా కన్సర్న్డ్ డిపార్ట్‌మెంట్‌తో మీటింగ్ పెట్టుకొని ముందు రెవిన్యూ అఫీషియల్స్‌ను పిలవండి. పేదవారికి ఆల్టర్‌నేట్ ల్యాండ్ ఇవ్వండి. కట్టినవారు ఎంత పెద్దమనుషులయినా ఆ ఇండ్లు తొలగిస్తారా?

*డా. ఎన్. జనార్ధనరెడ్డి:-* పేదవారికి తిరిగి ఎకామడేట్ చేయాలనే మా ఉద్దేశ్యం. పక్కా బిల్డింగుల విషయంలో సమగ్రమయిన రిపోర్టు తెప్పించుకొని యాక్షన్ కోసం ఆర్.డి.వో.కు రాస్తాము.

*శ్రీ ఎం. శిఖామణి (కోడుమూరు):-* ఈ అక్రమ కట్టడాలు ఎప్పుడు తీస్తారు? గవర్నమెంట్‌కు తీసే ఉద్దేశ్యం వుందా? ఎప్పటిలోపల తీస్తారని ప్రశ్నిస్తున్నాను. ఇది చాలా ఇల్లీగల్‌గా కట్టారు. ఎప్పటిలోపల ఈ అక్రమ కట్టడాలను తొలగిస్తారు?

*డా. ఎన్. జనార్ధనరెడ్డి:-* ఆర్.డి.వో.కు ఎవిక్షన్ చేయమని రాశాము. వెంటనే చర్య తీసుకొంటాము.

**లీకేజీలను, అనధికృత త్రాగునీటి కనెక్షన్లను నిరోధించేందుకు ఉపకరణాలు**

154-

*2735- శ్రీ సిహెచ్.విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి): పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలోని త్రాగునీటి గొట్టాల లీకేజీలను, అనధికృత కనెక్షన్లను నిరోధించేందుకు 60 లక్షల రూపాయల విలువైన ఉపకరణాలను బ్రిటన్ నుంచి కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ ఉపకరణాలు ఏ విధంగా పనిచేస్తున్నాయి; తద్వారా సాధించిన ఫలితాలెవ్వి?

*మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ టి. సీతారాం):-* (అ) అవునండి.

(ఆ) డిస్ట్రిబ్యూషన్ మెయిన్ సర్వీసు కనెక్షన్లలోని లీకేజీలను కనుగొనడానికి ఈ పరికరాన్ని ఉపయోగించడమవుతున్నది. పైపు లొకేటరును వుపయోగించి అనధికారిక కనెక్షన్లను కూడా గుర్తించడమయింది. ఈ పరికరం సహాయంతో పైపు లీకేజీలను కనుగొన్న పిదప, హైదరాబాదు మహానగర నీటి సరఫరా, మురుగు పారుదల మండలి పైపులైన్ల లీకేజీలను అరికట్టింది. సుమారు 400 అనధికారిక కనెక్షన్లను కూడా గుర్తించి, వాటిని డిస్‌కనెక్టు చేయడమయింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- జంట నగరాలలో మంచినీటి పైప్ లీకేజిలను అరికట్టడానికి అనాథరైజ్డు కనెక్షన్లు గుర్తించడానికి 60 లక్షల రూపాయలతో ఒక యంత్రాన్ని కొనుగోలు చేశారు. దీని ద్వారా ఈ జంట నగరాలలో ఎన్ని లీకేజెస్ గుర్తించారు? ఎన్ని మరమ్మతులు చేశారు? రెండవది అనాథరైజ్డు కనెక్షన్లు కనుగొన్నాము అన్నారు. ఎన్ని కేసులు నమోదు చేశారు? వారి వద్ద జుర్మానా ఎంత వసూలు చేశారు?

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, లీకేజిలు రెండు రకాలుగా వున్నాయి. ఒకటి విజిబుల్, రెండవది ఇన్‌విజిబుల్. బయట ఓపెన్‌గా బ్రేక్‌డౌన్ చేసినవి, పైప్‌లైన్ క్రింద లీకేజి వున్నవి. ఈ పరికరం తీసుకొన్న తరువాత 400 లీకేజిలను కనుగొన్నాము. జనరల్‌గా లోపల జరిగేది అబ్జర్వ్ చేయడం కష్టం. దీనివలన ఇండికేషన్ వస్తుంది కాబట్టి దానిని గుర్తించి ఎక్కడ హోల్స్ వున్నాయో పరిశీలించి రెక్టిఫై చేయడం జరుగుతుంది. విజిబుల్ బ్రేకప్ అయితే వాటర్‌ను పంప్‌చేయడం జరుగుతుంది. కట్ అయినచోట వాటర్ బ్యాక్‌కు వచ్చి కర్వింగ్ డైరెక్షన్‌లో 110 మీటర్ల ఫ్రీక్వాన్స్ వరకూ వచ్చే పద్ధతి వుంటుంది. ఈ రెండు రకాల లీకేజి జరుగుతోంది. ఈ పరికరం వచ్చిన తరువాత 3 శాతం లీకేజి కనుగొనడం జరిగింది. అయితే ఓవరాల్‌గా 34 శాతం లీకేజి వుంది. 2 వేల సంవత్సరాల నాటికి ఇంకా 20 శాతం లీకేజిని దీనిమూలంగా అరికట్టవచ్చు. 10 శాతం అనేది ఓవరాల్‌గా స్ట్రక్చర్‌లో వుంటుంది. వరల్డ్ ఆర్గనైజేషన్స్‌లో కూడా 10 శాతం లీకేజి జనరల్‌గా జరుగుతుంటుందనేది మాకు వచ్చే సమాచారం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మూడు శాతం మాత్రమే కనుగొన్నారు. ఇంకా 31 శాతం కనుక్కోవాలి. 60 లక్షలతో కొనుగోలు చేసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వానికి ఒక్క పైసా అయినా లాభం కలిగిందా? ఎన్ని లీకేజెస్ సమర్థవంతంగా అరికట్టారు? జంట నగరాలలో ఎన్ని అనాథరైజ్డు కనెక్షన్లు వున్నాయి? ఇంతవరకు ఎంత జుర్మానా విధించారు?

9.00 ఉ. శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, దీనివలన మనకు ఒక కోటి 38 లక్షల రూపాయలు ఈ జుర్మానా రూపంగా వసూలయింది. దీనిని ఎక్స్‌పరిమెంటల్‌గా జంట నగరాలలో ప్రయోగించాము. జంటనగరాలలో 10 వేల ఇంటి సర్వీసు కనెక్షన్లకు 46.70 కిలోమీటర్ల నిడివిగల మంచినీటి పైప్‌లైన్లలో 160 లీకేజిలు కనుగొన్నాం, జుర్మానా వసూలుచేసిన ప్రాంతాలు అల్లంపేట, సంతోష్‌నగర్, మాదన్నపేట, గోషామహల్, కళాసిగూడ, చిలకలగూడ, వారాసిగూడ, పార్సీగుట్ట, బండమైసమ్మ, గన్‌ఫౌండ్రీ, ఆగాపురా, మహరాజ్‌గంజ్, మలక్‌పేట, లాల్‌దర్వాజా, యూసఫ్‌గూడా, ఎర్రగడ్డలలో ఈ లీకేజ్‌లు పరిశీలించబడినవి. ఇందు ఫలితంగా 2 మిలియన్ లీటర్స్ పర్ డే నీటిని పొదుపు చేయడం జరిగింది. తరువాత పైన పేర్కొనబడ్డ 166 నివాసిత ప్రాంతాలలో నీటి సరఫరా వ్యవస్థ యందు ఈ నీటి డిటెక్షన్ పరికరమును వుపయోగించి 5,000 లీకేజీలను గుర్తించడం జరిగింది. ఈ పరీక్షల యందు అక్రమ నీటి కనెక్షను కనుగొనడం, క్రమబద్ధీకరణ చేయడం జరిగింది. ఇంతవరకు పై పరికరాలను వుపయోగించి 400 అక్రమ కనెక్షన్లను కేవలం బోరబండ ప్రాంతంలోనే గుర్తించడం జరిగింది. ఈ నీటి వృథాను గత 7 సంవత్సరాల కాలంలో చెప్పుకోదగిన రీతిలో

అరికట్టబడలేదు. తాత్కాలిక ఉపశమన పద్ధతులు మాత్రమే అవలంభించబడ్డాయి. ఈ నీటి వృధాను అరికట్టే పథకం కేవలం ఈ సంవత్సరంలోనే మొదలు పెట్టడంచేత కేవలం 3 శాతం మాత్రమే ఈ నీటి వృధా అరికట్టబడింది.

*శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) :-* అధ్యక్షా, జంట నగరాలలో అనాథరైజ్డ్‌గా వాటర్ కనెక్షన్లు తీసుకున్న విషయంలో మంత్రిగారు మొదటి ప్రశ్నకు 'ఎస్ సర్' అని చెప్పారు. 2వ ప్రశ్నకు...

"The equipment is being used to detect the pipe leakages on distribution mains and service connections. Unauthorised connections are also identified by using pipe locator. After detecting the pipe leakages with the help of instrument the Hyderabad Metropolitan Water Supply & Sewerage Board has arrested leakages on pipe lines. Around 400 unauthorised connections have also been detected and disconnected" అని చెప్పడం జరిగింది. మంత్రిగారు సమాధానం ఇస్తూ 400 అక్రమ కనెక్షను కేవలం బోరబండ ప్రాంతంలోనే గుర్తించడం జరిగిందని చెప్పడం జరిగింది. మీ అధికారులకు వీకర్ సెక్షన్స్, స్లమ్ ఏరియాలలోనే అనాథరైజ్డ్ కనెక్షన్లు కనబడతాయి. కమర్షియల్ ప్రాంతాలలోకి పోవడానికి మీ అధికారులకు ధైర్యం సరిపోదా? లేక మీ అధికారులు వారితో కుమ్మక్కు అవుతూ వుంటారా? బజార్‌ఘాట్‌లో లీకేజెస్‌కు సంబంధించి, 2 మాసాల క్రిందట ముఖ్యమంత్రిగారు అక్కడకు వచ్చినపుడు ప్రత్యేకంగా ఆయన చూసి చెప్పడం జరిగింది. ఇంతవరకు లీకేజీలను మేము ఎన్నో రెక్టిఫై చేశామని చెబుతున్నారు. ఇటువంటి తప్పుడు సమాచారం ఇవ్వడం మంచి పద్ధతి కాదు. జంట నగరాలలో ఎన్నోరకాలుగా లీకేజీలు జరుగుతున్నాయి. అవన్నీ అరికట్టండి. ఇన్ని లక్షల రూపాయలతో బ్రిటన్ నుంచి ఎక్విప్‌మెంట్ తీసుకురావడం, ప్రజల డబ్బును దుర్వినియోగం చేయడం మంచిది కాదు. మీరు లీకేజీలను అరికట్టండి. మా నియోజకవర్గంలో బజార్‌ఘాట్, ఫస్ట్‌లాన్సర్‌లలో జరుగుతున్న లీకేజీల గురించి ఎన్నోసార్లు రిపోర్టు చేశాను. ఇంతవరకూ రెక్టిఫై చేసే నాథుడు లేడని మనవి చేస్తున్నాను. లీకేజెస్ అరికట్టండి, వారిపై చర్య తీసుకోండి. ఇల్లీగల్ కనెక్షన్స్ గురించి చెబుతున్నారు. హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థలు వారు తీసుకుంటున్న అక్రమ కనెక్షన్లను ముందు అరికట్టండి. వీకర్ సెక్షన్స్ వారికి ఆల్టర్‌నేటివ్ అరేంజ్‌మెంట్ లేక వారు చేస్తూ వుండవచ్చు. అధికారులూ, మీరూ కూర్చుని వారికి సహాయం చేయండి. కాని బిజినెస్ చేసుకునేవారిని అరికట్టే ధైర్యం లేదు కాని వీకర్ సెక్షన్స్ కాలనీలలో మాత్రం పడుతున్నారు మీ అధికారులంతా.

*శ్రీ టి. సీతారాం:-* గౌరవ సభ్యులు నాగేందర్‌గారు వెలిబుచ్చిన అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. మహానగరాలలో లీకేజెస్ రెండు విధాలుగా జరుగుతున్నాయి. విజిబుల్ అండ్ ఇన్‌విజిబుల్ – 2 ఇల్లీగల్ కనెక్షన్స్. ఇల్లీగల్ కనెక్షన్ల ద్వారా మన మహానగరానికి రావలసిన రాబడికి గండి కొట్టబడుతోంది. కాబట్టి ఈ లీకేజీలను పేచప్ చేయడంలో కాని, ఇల్లీగల్ కనెక్షన్లను తొలగించి రెగ్యులరైజ్ చేయడంలో కాని వారు ఎంతటివారైనా సరే, ప్రభుత్వానికి ఏవిధమైన పక్షపాత ధోరణి లేదు. వారన్నారు

- మీరు భాగ్యవంతులు నివసిస్తున్న జోన్స్‌కు పోవడంలేదు, కమర్షియల్ కాంప్లెక్స్‌లో చేసే ఇల్లీగల్ కనెక్షన్స్ జోలికి పోవడంలేదని చెప్పారు. అది వాస్తవానికి దూరంగా వుంది. వాస్తవంగా లీకేజ్ క్రమబద్ధీకరణ పథకంలో లీకేజ్‌ను గుర్తించి నివారించుటకై మొత్తం 20 నీటి సరఫరా మండలాలలో మూడింటిని సూత్రప్రాయంగా, ఎక్స్‌పరిమెంటల్‌గా పెట్టాము. బంజారుహిల్స్, రెడ్‌హిల్స్ అండ్ ఆస్మాన్‌ఘడ్. ఈ మూడింటిని గుర్తించి లీకేజ్ నివారణ పనులు ఈ 3 మండలాలలో చేపట్టడం జరిగింది. దానికి కారణమేమిటంటే, (1) పోష్ లొకాలిటీస్, (2) మిడిల్ క్లాస్ పీపుల్ నివసిస్తున్నటువంటిది (3) ఆస్మాన్‌ఘడ్ - వీకర్ సెక్షన్స్ నివసిస్తున్నటు వంటిది. ఈ మూడింటిలో సర్వే జరిపి...

(అంతరాయం)

వాస్తవంగా పైన పేర్కొనబడిన 3 మండలాలలో అన్ని రకాల వర్గాల ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలుగా గుర్తించడం జరిగింది. ధనిక వర్గాల ప్రజలు బంజారాహిల్స్ మండలంలోనూ, మధ్యతరగతి ప్రజలు రెడ్‌హిల్స్ ప్రాంతంలోనూ, ఆస్మాన్‌ఘడ్ మండలం వీకర్ సెక్షన్స్ వారు అత్యధికంగా నివసిస్తూ వుండడం వల్ల ఈ మండలాలను పై లీకేజి నివారణ పనుల నిమిత్తం మొదటి దశలో ఎంపిక చేయడం జరిగింది. ఇది ఫేజెస్ వైజ్, జోన్స్ వైజ్ సర్వే చేసి, ఈ లీకేజీలను ఐడెంటిఫై చేసి గుర్తించడం జరిగింది. ఇందులో గౌరవ సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. పేదవారున్నారు, బడుగు వర్గాలవారు వున్నారని. వారికి ప్రభుత్వపరంగా సహకారం చేయడానికి ఆలోచన చేయవలసిన అవసరం వుందన్నారు. ప్రభుత్వం తప్పకుండా వారి పట్ల సానుభూతితో ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను. ఎట్టి పరిస్థితులలోనూ ఇల్లీగల్ కనెక్షన్లను ఎంత పెద్దవారైనా సరే, నిర్దాక్షిణ్యంగా చట్ట పరిధిలో వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

*శ్రీ డి. నాగేందర్:-* అధ్యక్షా, మంత్రిగారు ఇప్పుడు చెబుతూ, కమర్షియల్ ఏరియాలలో అవన్నీ కూడా ఇల్లీగల్ కనెక్షన్స్ అన్నపుడు వాస్తవానికి దూరంగా వున్నాయని చెబుతున్నారు. బోర్డుకు రెవిన్యూ రావాలని...

**Sri T.Seetharam:-** Sir, it seems he is under the wrong impression. కమర్షియల్ జోన్స్‌లో ఇల్లీగల్ కనెక్షన్స్ వాస్తవానికి దూరంగా వున్నాయని నేను అనలేదు. వారు చెప్పిందేమిటంటే, మీరు పేదవారిని పీడిస్తున్నారు. భాగ్యవంతులు, ధనవంతులు నివసిస్తున్న చోట లీకేజెస్, ఇల్లీగల్ కనెక్షన్స్ వున్నపుడు ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంభించింది అంటే చెప్పాను. ప్రభుత్వానికి అటువంటి పక్షపాత ధోరణి లేదు. ఎవరైనా ఎంతటివారైనా సరే చట్టపరిధిలో వారు చేసిన తప్పుడు శిక్షింపబడతారని చెబుతున్నాను.

*శ్రీ డి. నాగేందర్:-* నేను చెప్పేది వినండి. ఎందుకంటే హైదరాబాదు సిటీలో డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ బాగోలేదు. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మాకు ఎన్నో సందర్భాలలో లెటర్స్ రావడం జరిగింది. మేము కోఆర్డినేట్ చేసి, అధికారులకు సహాయం చేస్తున్నాము. బిల్స్ రానిచోట్ల * We are also trying and co-operat-

ing our level best. ఇప్పుడు మంత్రిగా ను చెప్పిన దానికి, బోర్డుకు ఆదాయం రావాలనే ఉద్దేశ్యంతోనే వారి దృష్టికి తీసుకువస్తున్నాను. వారు చర్య తీసుకోకపోతే వారి ఇష్టం, మేము ఏమి చేస్తాం?

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:–* అధ్యక్షా, హైదరాబాదు సిటీలోని లీకేజ్ సమస్య గురించి చెబుతున్నారు. అనాథరైజ్డ్ లీకేజ్ గురించి చెబుతున్నారు. డ్రైనేజ్ పైపు కనెక్షన్లు డ్రింకింగ్ వాటర్ పైప్‌లైన్లతో కలిసిపోవడం వల్ల నీరు కలుషితమై కొంతమంది చనిపోవడం జరుగుతోంది. ఎక్కడైతే లీకేజ్ వుందో, దానిని ఈ మెషిన్ గుర్తించిన తరువాత ఈ లీకేజ్ ఎందుకు అవుతోంది, ఈ పైప్‌లైన్స్ ఎన్ని సంవత్సరాల క్రిందట వేసిన పైపులైను అనేది ఆలోచించాలి. హైదరాబాదు సిటీలో 100 సంవత్సరాల క్రిందట వేసిన పైపులైను. దానికి ఆల్టర్‌నేటివ్‌గా గత ప్రభుత్వం రీ–మోడిలింగ్ చేయాలని కొద్దిగా అమౌంట్స్ శాంక్షన్ చేయడం జరిగింది. పనులు కూడా మొదలు పెట్టడం జరిగింది. దాని గురించి ఏమి చర్యలు తీసుకొన్నారు?

**9.10 ఉ.** స్లమ్ ఏరియాల్లో కొంతమంది అనాథరైజ్డ్ కనెక్షన్స్ తీసుకున్నారని చెప్పారు. దానిని రెగ్యులరైజ్ చేసేందుకు, ఏదో కొంత నామినల్ అమౌంట్ పెట్టి రెగ్యులరైజ్ చేసేందుకు ఏమైనా ప్రభుత్వం దగ్గర ప్రపోజల్ వుందా?

*శ్రీ టి. సీతారాం:–* అధ్యక్షా, గౌరవ సభ్యులు జనార్ధనరెడ్డిగారు ఏదయితే చెప్పారో అది గతంలో 5 లక్షల జనాభా వున్నవుడు బేస్ చేసుకొని అప్పట్లో చేశారు. అయితే ఇప్పుడు రోడ్స్‌ను వైడెన్ చేయవలసిన పరిస్థితి వుంది కాబట్టి, రోడ్స్ వైడెన్ చేస్తున్నప్పుడు గతంలో ఒక మూలకు వున్న పైప్‌లైన్స్ ఇప్పుడు సెంటర్ పాయింట్‌కు రావడం వల్ల, వాటి మీద నుంచి చాలా హెవీ వెహికల్స్ పోతూ వుండటం వల్ల వాటి యొక్క వైబ్రేషన్స్ వల్ల ఎప్పుడో వేసిన ఎ.సి. పైపులు దెబ్బతింటున్నాయి. దానిని నివారించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. అదేవిధంగా గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఎక్కడయితే ఇల్లీగల్ కనెక్షన్స్ వున్నాయో వాటిని రెగ్యులరైజ్ చేసేందుకు బోర్డు ఒక పాలసీ తీసుకోబోతున్నది. రెగ్యులరైజ్ చేసేటప్పుడు ఒకటి మాత్రం అడుగుతున్నాం – స్థానిక ప్రజాప్రతినిధులు, పబ్లిక్ రెప్రజెంటేటివ్స్, స్థానిక ప్రజలతో సంప్రదించి, ఎన్నాళ్లు నుంచి నీళ్లు రాలేదో ఆ పీరియడ్‌ను వదిలిపెట్టి, నీళ్లు వచ్చిన పీరియడ్‌కు డబ్బులు తీసుకుని రెగ్యులరైజ్ చేయడానికి బోర్డు ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానిమీద గౌరవ సభ్యులు అనేకసార్లు ఈ సభలో ఆందోళన వెలిబుచ్చారు. ఈ విషయంపై త్వరలోనే అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌ను సమావేశపరిచి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. తరువాత లీకేజ్ ఇన్‌వెంటర్స్ గురించి వారు అడిగారు. (1) లీకేజ్ ఇన్‌వెంటర్స్ కొనుగోలు కొరకు డెసిషన్ తీసుకోవడం జరిగింది. 70 వేల ఇళ్ళ సర్వీస్ కనెక్షన్స్‌కు 15 ఎం.ఎల్. సైజ్ ఎం.డి.పి.ఇ. పైప్‌లైన్స్ మరియు అంతర్జాతీయ ప్రమాణాల మేరకు నీటి మీటర్లను అమర్చుట (2) 134 కిలోమీటర్ల పొడవు గల ఆర్.సి.సి. లేదా ఎ.సి. పైపులను సి.ఐ. పైపులచే మార్చుట (3) సుమారు నాలుగు కిలోమీటర్ల పొడవు గల 1500 ఎం.ఎం. పి.వి.సి. పైపులతో రామచంద్రాపురం దగ్గర మంజీరా వ్యవస్థను మార్చుట (4) గతంలో లీకేజ్‌కు గురైన 100 ఎం.ఎం. సైజుల పైపుల స్థానంలో కొత్త పైపులు మార్చుట. ఈ విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

ఇప్పుడు మంజీరా పైప్‌లైన్స్ మార్చాం కాబట్టి, అది కూడా మీకు చెపుతాను. జనరల్‌గా 5 సంవత్సరాల నీటి ప్రవాహంలో 5 శాతం చొప్పున వృధా క్రింద తీసుకోవడం జరుగుతుంది. రెండు వేల సంవత్సరం నాటికి ఈ నీటి వృధా శాతం 14 శాతం మాత్రం తగ్గించబడుతుంది. అయితే అంతర్జాతీయ ప్రమాణాల మేరకు ఈ నీటి వృధా శాతం 10 శాతం వరకు వుండవచ్చు. ఇక ఎక్కడయినా లీకేజ్ వుంటే, వాటిని ఫూల్‌- ప్రూఫ్‌గా అరికట్టేందుకు దానికొక నెట్‌వర్క్ ఎస్టాబ్లిష్ చేసి, ఏలాంటి లీకేజ్ లేకుండా వీలైనంతవరకు, అంతర్జాతీయ ప్రమాణాల మేరకు, వాటిని ''మీట్'' కావడానికి బోర్డు తమవంతు కృషిచేస్తుంది.

*శ్రీ సి. కృష్ణా యాదవ్ (హిమాయత్‌నగర్)*:- మా నియోజకవర్గం హిమాయత్‌నగర్ టేయిల్-ఎండ్ ఏరియా. అక్కడ పాత పైప్‌లైన్స్ వుండడం వల్ల పొల్యూషన్ వస్తున్నది. దానిని అధికారులు గుర్తించారా? నేను సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా, డబ్బులు లేవని చెప్పడం జరుగుతున్నది. కాబట్టి పాత పైపుల స్థానంలో కొత్త పైపులు వేసేందుకు చర్యలు తీసుకొంటారా?

రెండవది, బోర్డులోని క్రిందిస్థాయి అధికారులు ఇల్లీగల్ కనెక్షన్స్ గురించి పట్టించుకోవడం లేదు. ఇల్లీగల్ కనెక్షన్స్ అనేవి క్రిందిస్థాయి అధికారులకు తెలియకుండా జరగవు. కాబట్టి ఆ అధికారులపై ఏమి చర్య తీసుకొంటారు?

మూడవది, టేయిల్-ఎండ్ ఏరియాలో వున్న ఇల్లీగల్ కనెక్షన్స్‌ను గుర్తించి, పెనాల్టీ ఏదైనా వేసి, ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం వుందా? పైపుల ద్వారా వస్తున్న కలుషిత నీటిని ఆపడానికి మీరేమైనా ప్రయత్నం చేస్తారా? మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

*శ్రీ టి. సీతారాం*:- ఇల్లీగల్ కనెక్షన్స్, అనాథరైజ్డ్ కనెక్షన్స్ జరిగాయి అంటే, అవి ఖచ్చితంగా క్రిందిస్థాయి అధికారుల కొల్యూషన్ లేకుండా జరగవు. ఇప్పుడు తప్పనిసరిగా వాటిని నివారించేందుకు బోర్డులో ఒక పాలసీ తీసుకోవడం జరుగుతున్నది. ఏ జోన్‌లో అయినా గాని, ఏ సర్కిల్‌లో అయినా గాని అనాథరైజ్డ్ కనెక్షన్స్ వుంటే, అక్కడి అధికారులపై అకౌంటబిలిటీ ఫిక్స్ చేయడం జరిగింది. కాబట్టి క్రమబద్ధీకరణలో పరిపాలనాపరమైన డిసిప్లినరీ యాక్షన్స్ తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అదేవిధంగా లీకేజ్ అవుతున్న పైప్‌లను ఆల్‌రెడీ కనుక్కోవడం జరిగింది. వాటన్నింటిని దశల వారీగా తొలగించి, కొత్త పైపులను వేసే కార్యక్రమాన్ని టేకప్ చేస్తాం. అయితే బోర్డు కూడా తన ఆర్థికపరమైన ఇబ్బందుల్ని కూడా అధిగమించవలసిన అవసరం వుంది. వాటన్నింటిని సానుకూలంగా ఎప్పటికప్పుడు సమీక్షించి, బాటిల్‌నెక్స్‌ను ఓవర్‌కమ్ కావడానికి బోర్డు తన వంతు కృషి చేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

*శ్రీ సి. కృష్ణయాదవ్*:- నా నియోజకవర్గం టేయిల్-ఎండ్... దాని గురించి...

*శ్రీ టి. సీతారాం*:- వీ ఆర్ టేకింగ్ అప్. లీకేజ్ వాటర్ పైప్‌లైన్స్‌కు ప్రయార్టీ ఇచ్చి చేస్తున్నాం. వీ ఆర్ టేకింగ్ ఇట్.

*శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):-* ఇల్లీగల్ కనెక్షన్స్‌ను డిస్‌కనెక్టు చేయడంలో తప్పు ఏమి లేదు. చేయండి. కాని డిస్‌కనెక్టు చేసిన తరువాత, ఎక్కడయితే స్లమ్ ఏరియాలున్నాయో, వాటికి తిరిగి కనెక్షన్స్ ఇవ్వడం లేదు. కనెక్షన్స్ తీసుకోవడానికి మీరు ఉత్తర్వులు జారీచేయాలని కోరుతున్నాను.

రెండవది, లీకేజ్ విషయం గురించి చెప్పారు. పైపుల లొకేటర్ గుర్తించిన తరువాత, పొల్యూషన్‌ను అరికట్టవలసి వుంది. కాని అది జరగడంలేదు. గతంలో నాలుగైదు సంవత్సరాల మంచి టాటా కన్సల్‌టేషన్ వారు సర్వే చేయడం జరుగుతున్నది. మీకు లోగడే చెప్పడం జరిగింది. ఆ పైపులను ఎందుకు మీరు ఇమ్మిడియేట్‌గా ఛేంజ్ చేయడం లేదు. ఎప్పుడో ఛేంజ్ చేస్తామంటున్నారు. అప్పటివరకు ప్రజలు మురికినీళ్లు త్రాగవలసిందేనా? కాబట్టి ఈ విషయంలో తగు చర్య తీసుకోమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మూడవది, పైపుల లొకేటర్ వచ్చిన తరువాత బోర్డుకు ఆదాయం వచ్చిందని అంటున్నారు. కొంత లీకేజ్‌ను అరికట్టగలుతున్నామని, పొల్యూషన్ అరికట్టకల్గుతున్నామని అన్నారు. కాబట్టి ఇటువంటి లొకేటర్స్‌ను రాష్ట్రంలోని ఇతర కార్పొరేషన్లకు, మునిసిపాల్టీలకు కూడా సమకూర్చి పెట్టేందుకు ప్రభుత్వం ఏమైనా ఆర్థిక సహాయం అందించి, ఆ మెషీన్స్‌ను ఇప్పిస్తుందా?

*శ్రీ టి. సీతారాం:-* గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయం గురించి- డిస్‌కనెక్టు చేసిన తరువాత మళ్లీ రెగ్యులరైజ్ చేయడం లేదు అని చెప్పారు. దానికి ఒక పద్ధతి వుంది. ఒకసారి డిస్‌కనెక్టు చేసిన తరువాత రెగ్యులరైజ్ కోసం మళ్లీ వాళ్లు అప్లికేషన్ పెట్టుకోవలసిన అవసరం వుంది. దానిని కన్జ్యూమర్ అబ్జర్వ్ చేయవలసిన అవసరం వుంది. ఈరోజు వరకు బోర్డు దగ్గర కొత్త కనెక్షన్స్ కోసం, రెగ్యులరైజ్ చేయవలసిన కనెక్షన్స్ కోసం అప్లికేషన్స్ ఏవీ పెండింగ్‌లో లేవు. అయితే ఇంకా అటువంటి ఏవైనా వున్నట్లయితే, గౌరవ సభ్యులు వారి వారి నియోజకవర్గాల వారీగా వివరాలను బోర్డుకు ఇవ్వండి. లేదా నాకు అందించినా, నేరుగా నేను చర్య తీసుకుంటాను. తక్షణమే రెగ్యులరైజ్ చేసే ఏర్పాటు చేస్తాను. పొల్యూటెడ్ వాటర్ గురించి చెప్పారు. ఇంటర్నల్‌గా ఎక్కడయితే పొల్యూట్ అయిందో, దానికి ప్రాధాన్యత ఇచ్చి, యాక్షన్ తీసుకోవడం జరుగుతున్నది. అయితే బోర్డు కూడా కొన్ని ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ ఫేస్ చేస్తున్నది. దానిని అధిగమించుకుంటా, ఏవిధంగా చేయాలో ఆలోచిస్తున్నాం.

అట్లాగే, పైపుల లొకటేర్స్‌ను ఇతర కార్పొరేషన్లకు, మునిసిపాల్టీలకు సమకూరుస్తారా అని అడిగారు. ఆయా కార్పొరేషన్ల, మునిసిపాల్టీల ఫైనాన్షియల్ స్టేటస్‌ను బట్టి మేము సమీక్ష చేసి, అత్యంత అవసరం వున్న దగ్గర, వాటికి ప్రయార్టీ ఇస్తాం. లేదూ, ప్రభుత్వమే దీనిని నేరుగా తీసుకోవలసి వస్తే, దానిని కూడా పరిశీలిస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకుంటున్నాను.

*మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-* క్వశ్చన్ నంబర్...

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* ఒక సెకండ్ సార్...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టరుగారు చాలా క్లియర్‌గా చెప్పారండీ.

*శ్రీ ఎం. కోదండరెడ్డి:*- స్పీకర్ సార్, కృష్ణయాదవ్, టెయిల్-ఎండ్ గురించి చెప్పారు, జనార్ధనరెడ్డిగారు స్లమ్స్ గురించి చెప్పడం జరిగింది. నాగేందర్ పేదల గురించి చెప్పడం జరిగింది. నేను ఏమి చెవుతున్నాను అంటే, మంత్రిగారు సరిగా అవగాహన చేసుకోలేదు. నేను మనవి చేసేదేమిటంటే, ఎంతో మంది మోటార్లు పెట్టి నీళ్ళు లాగుతున్నారు. మోటార్స్ పెట్టి నీరు అక్రమంగా తీసుకొంటున్న వారిపై మీరు చర్యలు తీసుకొంటారా? ఆ మోటార్లను గుర్తించి పట్టుకోడానికి మీ దగ్గర ఏమైనా పరికరాలు వున్నాయా? ఈ విషయాలపై మీరు మీ శాఖ అధికారులతో సమీక్ష చేయండి. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ బోర్డు ఫైనాన్షియల్ క్రైసెస్‌లో వుందని అంటున్నారు. కానీ ఈ బోర్డులో ఫైనాన్సియల్ క్రైసెస్ లేదు. వరల్డ్ బ్యాంకు సంపూర్తిగా నిధులు ఇస్తున్నది. మీరు తెలుసుకోకుండా మాట్లాడితే ఎట్లా? కలుషిత నీరు త్రాగి వేలాది మంది ఆసుపత్రులలో వున్నారు. మీరు ఆ విషయాలు పట్టించుకోరు. కేవలం ఆఫీసర్లు ఇచ్చిన రిపోర్టుని చదువుతారు. సరైన సమాధానం చెప్పకపోతే ఎట్లా?

*శ్రీ టి. సీతారాం:*- అధ్యక్షా, బోర్డు ఆర్థిక పరిస్థితి కొంత ఇబ్బందిగా వుంది కాబట్టే వరల్డ్ బ్యాంక్ నుంచి, హడ్కో నుంచి, ఎల్.ఐ.సి. నుంచి లోన్స్ తెచ్చుకొంటున్నాము. పైప్‌లైన్స్ లీకేజీలు ఎక్కడైతే వున్నాయో వాటిని అరికట్టడానికి ప్రయారిటీలో తీసుకొంటాము. రీ మోడలింగ్ ప్రాసెస్ జరుగుతోంది.

(అంతరాయం)

గౌరవ సభ్యులడిగే అన్ని ప్రశ్నలకు సమాధానం చెపుతాను. నాకు ఇబ్బంది ఏమీ లేదు. పైప్‌లైన్స్ వ్యవహారంలో ఏదో అవకతవకలు జరిగాయని అంటున్నారు. ఆ వివరాలు నాకు ఇస్తే నేను తప్పకుండా యాక్షన్ తీసుకుంటాను. యాక్షన్ తీసుకోడానికి తరతమ భేదాలు లేవు. కోదండరెడ్డిగారు చెప్పిన విషయాలకు సంబంధించిన ఫైల్స్ తెప్పించుకొంటాను. గౌరవ సిటీ శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తాను. మోటార్స్ ద్వారా నీటిని తీసుకొంటున్న వారి విషయాలు కూడా వారితో (సిటి ఎం.ఎల్.ఏ. లతో) చర్చిస్తాను. సలహాలు ఇచ్చినాక తప్పకుండా చర్యలు తీసుకొంటానని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**భద్రాచలం కాగితపు మిల్లు నుంచి వ్యర్థ పదార్థాల విడుదల వల్ల కాలుష్యం**

155-

*2562- సర్వశ్రీ పి. సింగన్నదొర (పోలవరం), కె. బొజ్జి (భద్రాచలం), జె. బాబాజీరావు (గోపాలపురం): అడవులు, పర్యావరణ శాఖ మంత్రి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) భద్రాచలం కాగితపు మిల్స్ నుంచి వ్యర్థపదార్థాల విడుదల వల్ల గోదావరి నది నీరు కలుషితమవుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) దిగువ ప్రాంతంలోని గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లా, పోలవరం నియోజకవర్గంలోని తూటగుంట గ్రామంలో నివసిస్తున్న

ప్రజలు కాలుష్యం వల్ల తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, కాలుష్యాన్ని నివారించుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

*డాక్టర్ ఎన్. జనార్ధనరెడ్డి:-* (అ) కాదండీ.

(ఆ) కాదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

*శ్రీ పి. సింగన్నదొర:-* అధ్యక్షా, మంత్రిగారి దగ్గర నుంచి సరైన సమాధానం రాలేదు. నా నియోజకవర్గంలోని తూటిగుంట గ్రామంలోనూ, భద్రాచలం పేపరు మిల్లుకి దిగువన వున్న పాపికొండల ప్రాంతంలోని గిరిజన గ్రామాలలోని వారు అతిసార వ్యాధితో బాధపడుతున్నారు. దీనికి కారణం వారు గోదావరి జలాలు త్రాగడమే. భద్రాచలం పేపరు మిల్స్ నుంచి కలుషితమైన జలాలు గోదావరి నదిలో కలవడం వల్ల, ఆ నీటిలో అమీబియాసిస్ అనే ఒకరకమైన బ్యాక్టీరియా వుండడం వల్ల ఈ వ్యాధి వస్తోంది. ఈ విషయాన్ని విశాఖపట్టణం నుంచి వచ్చిన నిపుణులు కూడా నిర్ధారించడం జరిగింది. కానీ మంత్రిగారి సమాధానంలో మాత్రం ''లేదండి'', ''కాదండీ'' అని చెప్పడం హాస్యాస్పదంగా వుంది. ఈ విషయమై మంత్రిగారు వివరాలు చెప్పాలని కోరుతున్నాను.

*డా. ఎన్. జనార్ధనరెడ్డి:-* భద్రాచలం పేపర్ మిల్స్ వారికి సొంతగా ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వుంది. రోజుకి దాదాపు 60 వేల క్యూబిక్ మీటర్ల నీటిని ఈ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా ఈ నదిలోకి వదులుతున్నారు. నీరు నదిలోకి పోయే ముందు 1700 ఎకరాలకు వ్యవసాయానికి వాడుకొంటున్నారు. మిగిలినది మాత్రమే ఈ నదిలోకి వెళుతోంది. వాడపల్లి, తూటిగుంట, సింగన్నపల్లి మరియు దిగువన వున్న ప్రాంతాలను రీసర్చ్ ఎపిడెమిక్ టీమ్ వారు ఒక సీనియర్ వాటర్ ఎనాలసిస్ట్‌ని తీసుకువెళ్లి అక్కడ నీటిని పరిశీలించడం జరిగింది. వారు ఆ నీటిలో కెమికల్స్ లేవని చెప్పారు. బ్యాక్టీరియా వున్న మాట వాస్తవమే. అదే డయేరియాకి కారణమౌతోంది. ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా వచ్చే నీటిలో బ్యాక్టీరియా వుండే అవకాశం లేదు. కెమికల్స్, పొల్యూషన్ ఎక్కడా కనుగొనలేదని తెలియజేస్తున్నాను.

*శ్రీ బి. వెంకటేశ్వరరావు:-* అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రిగారు సమాధానం చెబుతూ కాదండి, కాదండి అని చెప్పి వివరాలు ఏమీ ఇవ్వలేదు. నేను ఖమ్మం జిల్లాకు సంబంధించిన వాడిని. భద్రాచలం పేపరు మిల్లు ఐ.టి.సి. వారిది. కాలుష్యం అసలు లేదనడం... అధ్యక్షా, 1986లో భద్రాచలం పేపరు మిల్స్, నాయకునిగూడెం పేపర్ మిల్స్, వదులుతున్న కాలుష్య నీరు త్రాగడం వల్ల గొడ్లు, మనుషులు చనిపోవడం జరిగింది. ఇదే శాసనసభలో ఆ అంశాలపై చర్చించడం జరిగింది. పాల్వంచ థర్మల్ పవర్ స్టేషన్ వారు యాష్‌ని నీటిలో కలవడం వల్ల పొలాలు పండడం లేదని చర్చ కూడా జరిగింది. మంత్రిగారు పరిశీలించకుండానే సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ కాలుష్య నీటిని వ్యవసాయానికి వాడుతున్నట్లు కూడా

చెప్పారు. కానీ యదార్థంగా ఈ కలుషితమైన నీరు గోదావరిలో కలుస్తోంది. ఆ ప్రాంతం చుట్టుప్రక్కల రెండు కిలోమీటర్ల వరకు వాసన వస్తోంది. అయినప్పటికీ మీరు ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంటు ద్వారా పరిశుభ్రం చేసి గోదావరిలో కలుపుతున్నట్లు చెపుతున్నారు. ఇది వాస్తవం కాదు. పాలేరు దగ్గర వున్న నాయకునిగూడెం పేపరు మిల్‌లో పేపరు వరిగడ్డి ద్వారా తయారౌతోంది. దీని నుంచి వెలువడే కాలుష్యం వల్ల గొడ్లు, మనుషులు చనిపోవడం జరుగుతోంది. యదార్థాన్ని మీరు పరిశీలించాలి. ఐ.టి.సి. చాలా పెద్ద సంస్థ. వారికి కోటానుకోట్ల రూపాయలు వస్తాయి. వారు నీటిని పరిశుభ్రం చేసే చర్యలు చేపట్టవచ్చు. కాదండీ, లేదండి అని మీరు సమాధానం చెప్పడం అవాస్తవం. మంత్రిగారు ఇప్పటికైనా అక్కడి వాతావరణాన్ని పరిశీలించి, కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, వారు వేసిన ప్రశ్నలకు సమాధానంగా నేను జవాబు చెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ పేపరు మిల్లులో వున్న ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ సరిగా పనిచేస్తున్నదా లేదా అనీ, ఏర్ పొల్యూషన్ విషయంలో స్టాండర్డ్స్ గురించి ఎప్పటికప్పుడు కంట్రోల్ చేస్తోంది. ప్రయిమరీ క్లాసిఫయర్, సెకండరీ క్లాసిఫయర్, స్లడ్ రికవరీ ప్లాంట్ తదితర ప్రాసెస్‌లలో అక్కడక్కడ వున్న ఎఫ్లూయంట్స్‌ని ట్రీట్ చేయడం జరుగుతోంది. అనంతరం వదిలిన వాటర్‌తో 1500 ఎకరాలు సాగౌతున్నాయి. ఆ పేపర్ మిల్ యొక్క 10 ఎకరాల ఆవరణలోనూ, బయట 35 ఎకరాలలో చెట్లు నాటి ఏర్ పొల్యూషన్ కాకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే ప్లాంటులో వున్న రెండు బాయిలర్స్ ద్వారా సోడియం హైడ్రాక్సైడ్ మొదలైన కెమికల్స్ రికవర్ అవుతాయి. ఒక దాంట్లో 29 టన్నులు పర్ అవర్, మరొక దాంట్లో 18 టన్నులు పర్ అవర్ కలెక్ట్ చేస్తున్నారు. అన్ని చర్యలు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఎప్పటికప్పుడు చేపడుతున్నారు. అయినప్పటికి మళ్లీ ప్రత్యేకంగా అధికారులను పంపించి అక్కడ ఇంకేమైనా ఎఫ్లూయంట్స్ వుంటే అవి నదిలో కలువకుండా వుండేట్లు జాగ్రత్తలు తీసుకోవడం కోసం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన సమస్య. ఏ విధంగా ఈ పేపర్ మిల్ ఆ ఏజెన్సీ ప్రాంతంలో వచ్చిందో మీకందరకు తెలుసు. ఈ కంపెనీ పెట్టుబడిదారులకు సంబంధించింది. ఈ పేపర్ మిల్ ప్రారంభించే సమయంలో గిరిజన ప్రాంతంలో వున్న సగం మందికి ఉద్యోగాలు కల్పిస్తారన్న ఆశతో ఏజెన్సీ ఏరియాలో నెలకొల్పడం జరిగింది. నేడు మన అధికారులు అందరూ వారికి బానిసలుగా వ్యవహరిస్తున్నారు. నేడు మంత్రి గారు కాలుష్యం లేదని చెపుతున్నారు. ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఇక్విప్‌మెంట్, పొల్యూషన్ ఇక్విప్‌మెంట్ అక్కడ సరిగా పనిచేయడం లేదని ఆర్.డి.ఓ., కలెక్టర్ అనేక సందర్భాలలో రిపోర్టులు ఇవ్వడం జరిగింది.

9.30 ఉ. ఇవన్నీ వున్నప్పటికీ వాళ్లను రక్షించేందుకు గాను తగు చర్యలు తీసుకోవాలి. గిరిజన ప్రాంతాలలో కోట్లాది రూపాయల కేటాయించైనా కలుషిత నీటివలన కలిగే సమస్యల నుంచి వారిని రక్షించవలసి వుంది. అక్కడి

యువత అంతా ఆందోళన చేపడుతున్నారు. కనుక దీనిమీద ఒక హౌస్ కమిటీ వేయండి. అక్కడ యువత, ఎం.ఎల్.ఏ.లు ముఖ్యమంత్రి గారికి వినతిపత్రాలు యిచ్చారు. భవిష్యత్తులో పోలవరం ప్రాంతం సర్వనాశనం కాకుండా దానిని రక్షించుకోవలసిన విధి మనకు ఎంతైనా వుంది. కనుక ముందు జాగ్రత్త చర్యగా మీరు ఒక హౌస్ కమిటీ వేయండి. ఈ సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చు. ఇక్కడ తెలుపబడిన అన్ని సమస్యల గూర్చి చర్చించి, సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు తీసుకునేందుకు వీలుంటుంది.

*డా. ఎన్. జనార్ధనరెడ్డి:-* అధ్యక్షా, ఈ భద్రాచలం పేపర్ మిల్‌లో ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ రెగ్యులేటర్ పవర్ ద్వారా మానిటర్ చేయబడుతోంది. అది సక్రమంగా పనిచేస్తున్నది. అవసరం అయితే సీనియర్ అధికారులను పంపించి సమగ్రంగా పరిశీలించి, నదీ జలాలలోకి కలుషిత నీరు పోకుండా తగు చర్యలు తీసుకుంటామని తమ ద్వారా తెలుపుతున్నాను.

(అంతరాయం)

*శ్రీ జె. బాబాజీరావు:-* అధ్యక్షా, పొల్యూషన్ కంట్రోల్ నిమిత్తం ఈ పేపర్ మిల్ పెట్టిన మొదట్లోనే ఒక ఎఫ్లూయింట్ ట్రీట్‌మెంట్ ప్లాంటును పెట్టి, పొల్యూషన్ రాకుండా అరికట్టడం కోసం చేసిన ప్లాంట్ రెగ్యులేట్ చేయబడుతున్నదా? మంత్రిగారు డాక్టరుగారు. ఈవిధంగా కలుషిత నీరు నదిలో కలవడం వల్ల ఆ ప్రాంతాల ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారు. మరి వారిని కాపాడవలసిన బాధ్యత మనకు వుంది. ఈ విషయంలో వెంటనే తగు చర్యలు చేపట్టవలసిందని మనవి చేస్తున్నాను. మా ప్రాంతంలో దీనివల్ల జనులు అతిసార వ్యాధికి గురిఅవుతున్నారు. కనుక చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను.

*శ్రీ ఎం. శశిధరరెడ్డి (సనత్‌నగర్):-* అధ్యక్షా, పొల్యూషన్ కంట్రోల్ ఎఫ్లూయింట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ సరిగా పనిచేయడం లేదన్న మాట వాస్తవమా? ఎందుకంటే అనేకసార్లు మనం ఈవిధమైన ప్లాంట్స్ పనిచేయకపోవడం గూర్చి తరచు చూస్తున్నాము. సరైన పద్ధతిలో దానిని మానిటర్ చేయకపోతే ఎన్విరాన్‌మెంట్ ప్రాబ్లమ్స్ ఎక్కువ అవుతున్నాయి. ఈ విషయం నేను ఎన్విరాన్‌మెంట్ మినిష్టరుగా వున్నప్పుడు గమనించాను. కొన్ని సందర్భాలలో పవర్ కట్ విధించడం ద్వారా ఈ పొల్యూషన్ కంట్రోల్ ఎక్విప్‌మెంట్‌ను సక్రమంగా నడుపలేక పోతున్నారు. అవి సక్రమంగా పనిచేసేట్లు చూడాలి. పర్యావరణ పరిరక్షణ చేయాలి. లేని పక్షంలో అనేక సమస్యలు పొల్యూషనుకు సంబంధించినవి ఏర్పడుతున్నాయి. వీటిని అధిగమించేందుకు గాను జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఎన్విరాన్‌మెంట్ కమిటీలు ఏర్పాటు చేశారు. మరి వాటితో మంత్రిగారు ఎప్పుడైనా మీటింగులు పెట్టి సమస్యలను చర్చించారా? అందులో ప్రజా ప్రతినిధులు, ఆయా జిల్లాలకు సంబంధించిన ఎం.పి.లు, ఎం.ఎల్.ఏ.లు సభ్యులుగా వున్నారు. మరి ఆ కమిటీలు యిప్పుడు వున్నాయా? ఉంటే అవి ఏవిధంగా పనిచేస్తున్నాయి? మంత్రిగారికి ఈ విషయం తెలియకపోవడం దురదృష్టకరం. మంత్రిగారు ఈ జిల్లా ఎన్విరాన్‌మెంట్ కంట్రోల్ కమిటీలు సక్రమంగా పనిచేసే

విధంగానూ, రెగ్యులర్‌గా మీట్ అయ్యే విధంగానూ చేయవలసిందిగాను, అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుచున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఈ విషయంలో చేసిన సూచన సభ్యులతో ఏకీభవిస్తున్నాను. ఈ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ బాగా పనిచేయడంలేదు అన్నదానిని వ్యతిరేకించలేను. అయితే అవి సరిగా పనిచేసే విధంగా తక్షణం చర్యలు చేపట్టి, ఆ ప్లాంట్స్ సక్రమంగా పనిచేసేట్లు చూస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలుపుతున్నాను. శశిధరరెడ్డిగారు చెప్పినట్లుగా పవర్ కట్ విధించడం ద్వారా ఈ ప్లాంట్స్ సరిగా పనిచేయడంలేదన్నారు. వాటిని గూర్చి పరిశీలిస్తాము. భద్రాచలం పేపర్ మిల్స్ ద్వారా పొల్యూటెడ్ వాటర్ నదిలోకి రావడం గూర్చి పెట్టబడిన ట్రీట్‌మెంట్ ప్లాంట్ సక్రమంగా పనిచేస్తున్నది. జిల్లాస్థాయి కమిటీలు ఏర్పరచిన విషయం తెలియదు. కొత్తగా నేను ఈ పోర్టుఫోలియోను స్వీకరించడం జరిగింది. కనుక ఈ విషయం పరిశీలించి, కమిటీలు జిల్లాస్థాయిలో వున్నట్లయితే తప్పకుండా అవి మీట్ అవుతాయి. ఈ విషయాలను జనరల్‌గా రెగ్యులర్‌గా హామీల కమిటీ పరిశీలిస్తున్నది. ఈ హామీలను కూడా అది పరిశీలిస్తున్నది. అన్ని విషయాలను సక్రమంగా పరిశీలించి వదలిపెట్టకుండా సరైన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. జె. వి. బుచ్చిమహేశ్వరరావు (అల్లవరం):- అధ్యక్షా, ఈ పొల్యూషన్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వదిలే కలుషిత నీరు మా నియోజకవర్గంలోని గోదావరి నదిలో వదలడం ద్వారా మా ప్రాంత ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారు. అతిసార వ్యాధి ప్రబలుతున్నది. జననష్టము కూడా కలుగుతోంది. దయచేసి మీరు ఈ విషయంలో ఏమి చర్యలు చేపట్టబోతున్నారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

9.40 ఉ. డా. ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, బ్యాక్టీరియా వృద్ధి విషయం వాస్తవం. క్లెబిసెల్లా అనేది డయేరియాకు దారితీస్తుంది. దానివల్ల ఆరోగ్యం చెడిపోయే అవకాశం వుంది. దానికి క్లోరినేషన్ చేయాల్సిన అవసరం వుంటుంది. దానికోసం ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది.

శ్రీ ఎం. మల్లేష్ (మేడారం):- అధ్యక్షా, ఈ యొక్క సమస్య పెద్ద సమస్య. ఫ్యాక్టరీల నుంచి వచ్చే కాలుష్యం రెండు రకాలుగా వుంటుంది. ఒకటి ఎయిర్ పొల్యూషన్. ఫ్యాక్టరీల నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు గోదావరి నదిలో పడతాయి. ఒక్క ఖమ్మం కాకుండా ఆదిలాబాదు, కరీంనగర్ జిల్లాలో వున్నటువంటి పొల్యూషన్ గోదావరి నదిలో పడి, కాళేశ్వరం వరకూ వెళ్ళి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో వరకు వెళుతుంది. మా దగ్గర శివరాత్రి రోజున స్నానానికి వెళితే కరీంనగర్ జిల్లాలోని రామగుండంలో నివశిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు చనిపోవడం జరిగింది. పొల్యూషన్ అరికట్టడానికి చెట్లు నాటడం అనేది సత్యదూరం. దానివలన 10 శాతం 20 శాతం తక్కువ అవుతుంది. 80 శాతం పొల్యూషన్ సందిగ్ధమైనటువంటి పరిస్థితిలో వున్నది. ఛైర్మన్‌గా కలెక్టరుగారు వున్నారు. అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం వలన చాలా మందికి కాళ్లు, చేతులు పక్షవాతం వచ్చి చచ్చిపోయినటువంటి పరిస్థితులు కూడా వున్నాయి. దీని మీద ఏమైనా చర్య తీసుకుంటున్నారా?

డా. ఎస్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ ఫ్యాక్టరీ నుంచి వచ్చేటటువంటి వ్యర్థ పదార్థాల ద్వారా బ్యాక్టీరియా ఉత్పత్తి కాదు. ఈ నది లోపల బ్యాక్టీరియా వున్నది. డి.ఎం.హెచ్.ఓ. రెగ్యులర్‌గా వాటర్ శాంపిల్స్ పెట్టించడం జరుగుతోంది. గోదావరి బేసిన్‌లో దానికోసం వాటర్ [illegible] జరుగుతూ వున్నది. అందుకోసం డి.ఎం.హెచ్.ఓ. పరివాహక ప్రాంతాలకు రెగ్యులర్‌గా [illegible] చేయడం జరుగుతూ వున్నది. [illegible] క్లోరినేషన్ చేయవలసిన అవసరం [illegible]. దానికోసం చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, భద్రాచలం పేపర్ మిల్లు నుంచి వచ్చేటటువంటి వ్యర్థ పదార్థాల వలన ఎయిర్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్ జరుగుతోంది. భద్రాచలం పేపర్ మిల్లు ఒక్కటే కాదు రాజమండ్రి పేపర్ మిల్లు, సిర్పూర్ పేపర్ మిల్లు, ఆంధ్రప్రదేశ్‌లో వున్నటువంటి పేపర్ మిల్లు అన్నిటి నుంచి వచ్చే వాటర్ పొల్యూషన్, ఎయిర్ పొల్యూషన్ వలన చనిపోవడం జరుగుతోంది. సభ్యులు అందరూ ఆవేదన, ఆందోళన తెలియచేస్తున్నారు. ఆ చుట్టుప్రక్కల వుండే కార్మికులు అదే కర్మాగారాల్లో పనిచేస్తున్నారు. వాళ్లకు హాని కల్గుతున్నది. ఎక్విప్‌మెంటు పనిచేస్తుందని అంటున్నారు. అది పనిచేయదు. హౌస్ కమిటీ వేస్తే నిజానిజాలు బయటపడతాయి. రాష్ట్రంలో వున్నటువంటి అన్నిటిపైనా హౌస్ కమిటీ వేయమని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విజయరెడ్డి:- అధ్యక్షా, ఈ కలుషిత జలాల వలన లక్షలాది మంది గిరిజనులకు ఆరోగ్యాలు చెడిపోతున్నాయి. మంత్రిగారు ట్రీట్‌మెంటు ప్లాంటు సక్రమంగా పనిచేస్తున్నాయని చెబుతున్నారు. అది సత్యదూరమైన విషయం. కాబట్టి హౌస్ కమిటి వేయవలసిందిగా మా పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, అందరూ కూడా చాలా తీవ్రమైన ఆందోళన వెలిబుచ్చారు. పరిశ్రమలు పెట్టవద్దని మా అభిప్రాయం కాదు. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన తరువాత ఇలాంటి కాలుష్య నివారణ కోసం కొన్ని యంత్రాల ద్వారా నివారించాలని, అటువంటిది రూపొందించారు. ఈ ప్రశ్న ఎం. శశిధరరెడ్డిగారు వాతావరణ మంత్రిగా వున్నప్పుడు వచ్చింది. తరువాత 1986లో వచ్చింది. మా జిల్లాకు సంబంధించినంతవరకు భద్రాచలం పేపర్ మిల్లు, థర్మల్ స్టేషన్‌లో కొన్ని లక్షల రూపాయలు పెట్టినటువంటి యాష్ లిఫ్టు యాష్‌తో నిండిపోయింది. దానిని మేము ఏర్పాటు చేస్తామని అన్నారు. నాయకునిగూడెం దగ్గర ఒక పేపర్ మిల్లు వుంది. అది కూడా పలుకుబడి కల్గినవారిదే. వారు మిల్లు పెట్టినందుకు మేము వ్యతిరేకం కాదు. కొంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయి. కాని కోట్ల కొలది లాభాలు గడించేవారు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడం అనేది అన్యాయం, దుర్భరం. గోదావరి పరివాహక ప్రాంతాల్లో వున్నచోట అన్ని భూముల్లో కూడా నీరు పోతా వున్న[illegible] బ్యాక్టీరియా వున్నదని మంత్రిగారు ఒప్పుకున్నారు. ఈ సంస్థల అన్నిటిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. సభా కమిటి వేస్తే విచారణ చేస్తుంది. అప్పుడు చర్యలు తీసుకోవచ్చు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, భద్రాచలం పేపర్ మిల్లు ద్వారా

వస్తున్నటువంటి కాలుష్యం వల్ల లక్షలాది మంది బాధలకు గురి అవుతున్నారనేటటువంటి విషయాన్ని మేము చెబుతున్నాము. మంత్రిగారు సమాధానంలో వ్యర్థ పదార్ధాల వల్ల నష్టం జరుగుతోందని చాలా స్పష్టంగా చెప్పారు. ఎక్విప్‌మెంటు వున్నప్పటికి బ్యాక్టీరియా మాత్రం వుంది అంటున్నారు. బ్యాక్టీరియా దానిపై ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయి అన్నారు. మనకు మంచి బ్యాక్టీరియా వుండవచ్చు లేకపోతే చెడ్డ బ్యాక్టీరియా వుండవచ్చు. బ్యాక్టీరియా వున్నదని మంత్రిగారు చాలా స్పష్టంగా శాసనసభలో చెప్పిన తరువాత దానిని నివారించడం కోసం భవిష్యత్తులో దానివల్ల వచ్చేటటువంటి ప్రమాదాలు నివారించడం కోసం హౌస్ కమిటి వేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ఆ ఫ్యాక్టరీని శాసించే అధికారం ఇప్పుడు వున్నటువంటి అధికారులకు ఎవ్వరికి లేదు. వీళ్లు బానిసలుగా మారుతున్నారు. 5 కోట్ల రూపాయలు వసూలు చేయలేకపోతున్నారు. అక్కడ ఉద్యోగాలు గిరిజనులకు కల్పించాలని ఎగ్రిమెంటు కూడా వున్నది, లెక్క చేయడం లేదు. కలెక్టరు కాని, ఆర్.డి.ఓ. కాని ఎన్నో సందర్భాలలో ఎంక్వయిరీ చేయడం జరిగింది. కాలుష్యం వుందని ధృవీకరించడం జరిగింది. మంత్రిగారు దేనికీ ఒప్పుకోము అనేది సరైనది కాదు. దీని మీద సభా కమిటీ వేయమని కోరుతున్నాము.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, ఈ పేపరు మిల్లు వాళ్లు ట్రీట్‌మెంటు ప్లాంటు పెట్టారు అంటున్నారు. అది వున్నా కూడా నామ్‌కే వాస్తే. అధికారులు వచ్చినప్పుడు పెడతారు తప్పితే అది ఫంక్షన్ చేయదు. అది ఫంక్షన్ చేస్తే విద్యుచ్ఛక్తి ఎక్కువ ఖర్చు అవుతుంది. ప్రజల ఆరోగ్యం గురించి వారు పట్టించుకోవడం లేదు. నేను అనుభవం మీద చెబుతున్నాను. మా ప్రాంతాలలో ప్రాణ నష్టం, పశువులకు, వ్యవసాయానికి నష్టం వస్తూ వున్నది. బిర్లా యాజమాన్యం కోట్ల కోట్ల రూపాయలు వున్న వాళ్లు. పై నుంచి క్రింద దాకా కుమ్మక్కై ఈవిధంగా కార్యక్రమాలు చేస్తున్నారు. కాబట్టి హౌస్ కమిటి వేస్తే నిరూపిస్తామని తెలియచేస్తున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, ఫ్లోర్ లీడర్సుతో ఒక మీటింగ్ పెట్టి చర్చిద్దాము. దాని మీద సలహాలు తీసుకొని చర్య తీసుకొంటామని తెలియచేస్తున్నాను. బ్యాక్టీరియా అనేది డొమెస్టిక్ ఎఫ్లూయెంట్ ద్వారా వస్తుంది. ఫ్యాక్టరీ నుంచి రాదండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, హౌస్ కమిటి వేయమనండి.

9.50 ఉ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగు పెడతాము అంటున్నారు.

డాక్టర్ ఎన్. జనార్ధనరెడ్డి:- బ్యాక్టీరియా అనేది డొమెస్టిక్ ఎఫ్లూయంట్స్ వల్ల వస్తుంది, ఫ్యాక్టరీ వల్ల రాదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఫ్లోర్ లీడర్స్‌ని పిలిచి మీటింగు పెడతాము అంటున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు ఏదయితే ఫ్లోర్ లీడర్స్‌తో

విధంగానూ, రెగ్యులర్‌గా మీట్ అయ్యే విధంగానూ చేయవలసిందిగాను, అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఈ విషయంతో మేము గౌరవ సభ్యులతో ఏకీభవిస్తున్నాము. ఈ ఎఫ్లూయింట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ బాగా పనిచేయడంలేదు అన్నదానిని వ్యతిరేకించలేదు. అయితే అవి సరిగా పనిచేసే విధంగా సత్వరం చర్యలు చేపట్టి, ఆ ప్లాంట్స్ సక్రమంగా పనిచేసేట్లు చూస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలుపుతున్నాను. శశిధరరెడ్డిగారు చెప్పినట్లుగా పవర్ కట్ విధించడం ద్వారా ఈ ప్లాంట్స్ సరిగా పనిచేయడంలేదన్నారు. వాటిని గూర్చి పరిశీలిస్తాము. భద్రాచలం పేపర్ మిల్స్ ద్వారా పొల్యూటెడ్ వాటర్ నదిలోకి రావడం గూర్చి పెట్టబడిన ట్రీట్‌మెంట్ ప్లాంట్ సక్రమంగా పనిచేస్తున్నది. జిల్లాస్థాయి కమిటీలు ఏర్పరచిన విషయం తెలియదు. కొత్తగా నేను ఈ పోర్టుఫోలియోను స్వీకరించడం జరిగింది. కనుక ఈ విషయం పరిశీలించి, కమిటీలు జిల్లాస్థాయిలో వున్నట్లయితే తప్పకుండా వాటిని మీట్ అవుతాను. ఈ విషయాలను జనరల్‌గా రెగ్యులర్‌గా హామీల కమిటీ పరిశీలిస్తున్నది. ఈ హామీలను కూడా అది పరిశీలిస్తున్నది. అన్ని విషయాలను సక్రమంగా పరిశీలించి వదలిపెట్టకుండా సరైన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. జె. వి. బుచ్చిమహేశ్వరరావు (అల్లవరం):- అధ్యక్షా, ఈ పొల్యూషన్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వదిలే కలుషిత నీరు మా నియోజకవర్గంలోని గోదావరి నదిలో వదలడం ద్వారా మా ప్రాంత ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారు. అతిసార వ్యాధి ప్రబలుతున్నది. జననష్టము కూడా కలుగుతోంది. దయచేసి మీరు ఈ విషయంలో ఏమి చర్యలు చేపట్టబోతున్నారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

9.40 ఉ. డా. ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, బ్యాక్టీరియా వున్న విషయం వాస్తవం. క్లెబిసెల్లా అనేది డయేరియాకు దారితీస్తుంది. దానివల్ల ఆరోగ్యం చెడిపోయే అవకాశం వుంది. దానికి క్లోరినేషన్ చేయాల్సిన అవసరం వుంటుంది. దానికోసం ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది.

శ్రీ ఎం. మల్లేష్ (మేడారం):- అధ్యక్షా, ఈ యొక్క సమస్య పెద్ద సమస్య. ఫ్యాక్టరీల నుంచి వచ్చే కాలుష్యం రెండు రకాలుగా వుంటుంది. ఒకటి ఎయిర్ పొల్యూషన్. ఫ్యాక్టరీల నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు గోదావరి నదిలో పడతాయి. ఒక్క ఖమ్మం కాకుండా ఆదిలాబాదు, కరీంనగర్ జిల్లాలో వున్నటువంటి పొల్యూషన్ గోదావరి నదిలో పడి, కాళేశ్వరం వరకూ వెళ్లి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో వరకు వెళుతుంది. మా దగ్గర శివరాత్రి రోజున స్నానానికి వెలితే కరీంనగర్ జిల్లాలోని రామగుండంలో నివశిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు చనిపోవడం జరిగింది. పొల్యూషన్ అరికట్టడానికి చెట్లు నాటడం అనేది సత్యదూరం. దానివలన 10 శాతం 20 శాతం తక్కువ అవుతుంది. 80 శాతం పొల్యూషన్ సందిగ్ధమైనటువంటి పరిస్థితిలో వున్నది. చైర్మన్‌గా కలెక్టరుగారు వున్నారు. అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం వలన చాలా మందికి కాళ్లు, చేతులు పక్షవాతం వచ్చి చచ్చిపోయినటువంటి పరిస్థితులు కూడా వున్నాయి. దీని మీద ఏమైనా చర్య తీసుకుంటున్నారా?

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ యొక్క ఫ్యాక్టరీ నుంచి వచ్చేటటువంటి వ్యర్థ పదార్థాల ద్వారా బ్యాక్టీరియా ఉత్పత్తి కాదు. ఈ నది లోపల బ్యాక్టీరియా వున్నది. డి.ఎం.ఎచ్.ఒ. రెగ్యులర్‌గా వాటర్ శాంపిల్సు తెప్పించడం జరుగుతోంది. గోదావరి బేసిన్‌లో దానికోసం వాటర్ ఎనాలిసిస్ జరుగుతా వున్నది. అందుకోసం డి.ఎం.ఎచ్.ఒ. పరిసర ప్రాంతాలకు లెటర్సు వ్రాసి రెగ్యులర్‌గా మానిటర్ చేయడం జరుగుతా వున్నది. త్రాగునీటిని క్లోరొనేషన్ చేయవలసిన అవసరం వున్నది. దాని కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, భద్రాచలం పేపర్ మిల్లు నుంచి వచ్చేటటువంటి వ్యర్థ పదార్థాల వలన ఎయిర్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్ జరుగుతోంది. భద్రాచలం పేపర్ మిల్లు ఒక్కటే కాదు రాజమండ్రి పేపర్ మిల్లు, సిర్‌పూర్ పేపర్ మిల్లు, ఆంధ్రప్రదేశ్‌లో వున్నటువంటి పేపర్ మిల్లు అన్నిటి నుంచి వచ్చే వాటర్ పొల్యూషన్, ఎయిర్ పొల్యూషన్ వలన చనిపోవడం జరుగుతోంది. సభ్యులు అందరూ ఆవేదన, ఆందోళన తెలియచేస్తున్నారు. ఆ చుట్టుప్రక్కల వుండే కార్మికులు అదే కర్మాగారాల్లో పనిచేస్తున్నారు. వాళ్లకు హాని కల్గుతున్నది. ఎక్విప్‌మెంటు పనిచేస్తుందని అంటున్నారు. అది పనిచేయదు. హౌస్ కమిటీ వేస్తే నిజానిజాలు బయటపడతాయి. రాష్ట్రంలో వున్నటువంటి అన్నిటిపైనా హౌస్ కమిటీ వేయమని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ కలుషిత జలాల వలన లక్షలాది మంది గిరిజనులకు అరోగ్యాలు చెడిపోతున్నాయి. మంత్రిగారు ట్రీట్‌మెంటు ప్లాంటు సక్రమంగా పనిచేస్తున్నాయని చెబుతున్నారు. అది సత్యదూరమైన విషయం. కాబట్టి హౌస్ కమిటి వేయవలసిందిగా మా పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, అందరూ కూడా చాలా తీవ్రమైన ఆందోళన వెలిబుచ్చారు. పరిశ్రమలు పెట్టవద్దని మా అభిప్రాయం కాదు. అధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన తరువాత ఇలాంటి కాలుష్య నివారణ కోసం కొన్ని యంత్రాల ద్వారా నివారించాలని, అటువంటిది రూపొందించారు. ఈ ప్రశ్న ఎం.శశిధరరెడ్డిగారు వాతావరణ మంత్రిగా వున్నప్పుడు వచ్చింది. తరువాత 1986లో వచ్చింది. మా జిల్లాకు సంబంధించినంతవరకు భద్రాచలం పేపర్ మిల్లు, థర్మల్ స్టేషన్‌లో కొన్ని లక్షల రూపాయలు పెట్టినటువంటి యాష్ లిఫ్టు యాష్‌తో నిండిపోయింది. దానిని మేము ఏర్పాటు చేస్తామని అన్నారు. నాయకునిగూడెం దగ్గర ఒక పేపర్ మిల్లు వుంది. అది కూడా పలుకుబడి కల్గినవారిదే. వారు మిల్లు పెట్టినందుకు మేము వ్యతిరేకం కాదు. కొంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయి. కాని కోట్ల కొలది లాభాలు గడించేవారు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడం అనేది అన్యాయం, దుర్భరం. గోదావరి పరివాహక ప్రాంతాల్లో వున్నచోట అన్ని గ్రామాల్లో కూడా నీరు పోతా వున్నది బ్యాక్టీరియా వున్నదని మంత్రిగారు ఒప్పుకున్నారు. ఈ సంస్థల అన్నిటిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. సభా కమిటీ వేస్తే విచారణ చేస్తుంది. అప్పుడు చర్యలు తీసుకోవచ్చు.

శ్రీ [illegible]

వస్తున్నటువంటి కాలుష్యం వల్ల లక్షలాది మంది బాధలకు గురి అవుతున్నారనేటటువంటి విషయాన్ని మేము చెబుతున్నాము. మంత్రిగారు సమాధానంలో వ్యర్థ పదార్థాల వల్ల నష్టం జరుగుతోందని చాలా స్పష్టంగా చెప్పారు. ఎక్విప్‌మెంటు వున్నప్పటికి బ్యాక్టీరియా మాత్రం వుంది అంటున్నారు. బ్యాక్టీరియా దానిపై ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయి అన్నారు. మనకు మంచి బ్యాక్టీరియా వుండవచ్చు లేకపోతే చెడ్డ బ్యాక్టీరియా వుండవచ్చు. బ్యాక్టీరియా వున్నదని మంత్రిగారు చాలా స్పష్టంగా శాసనసభలో చెప్పిన తరువాత దానిని నివారించడం కోసం భవిష్యత్తులో దానివల్ల వచ్చేటటువంటి ప్రమాదాలు నివారించడం కోసం హౌస్ కమిటి వేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ఆ ఫ్యాక్టరీని శాసించే అధికారం ఇప్పుడు వున్నటువంటి అధికారులకు ఎవ్వరికి లేదు. వీళ్లు బానిసలుగా మారుతున్నారు. 5 కోట్ల రూపాయలు వసూలు చేయలేకపోతున్నారు. అక్కడ ఉద్యోగాలు గిరిజనులకు కల్పించాలని ఎగ్రిమెంటు కూడా వున్నది, లెక్క చేయడం లేదు. కలెక్టరు కాని, ఆర్.డి.ఓ. కాని ఎన్నో సందర్భాలలో ఎంక్వయిరీ చేయడం జరిగింది. కాలుష్యం వుందని ధృవీకరించడం జరిగింది. మంత్రిగారు దేనికీ ఒప్పుకోము అనేది సరైనది కాదు. దీని మీద సభా కమిటీ వేయమని కోరుతున్నాము.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, ఈ పేపరు మిల్లు వాళ్లు ట్రీట్‌మెంటు ప్లాంటు పెట్టారు అంటున్నారు. అది వున్నా కూడా నామ్‌కే వాస్తే. అధికారులు వచ్చినప్పుడు పెడతారు తప్పితే అది ఫంక్షన్ చేయదు. అది ఫంక్షన్ చేస్తే విద్యుచ్ఛక్తి ఎక్కువ ఖర్చు అవుతుంది. ప్రజల ఆరోగ్యం గురించి వారు పట్టించుకోవడం లేదు. నేను అనుభవం మీద చెబుతున్నాను. మా ప్రాంతాలలో ప్రాణ నష్టం, పశువులకు, వ్యవసాయానికి నష్టం వస్తూ వున్నది. బిర్లా యాజమాన్యం కోట్ల కోట్ల రూపాయలు వున్న వాళ్లు. పై నుంచి క్రింద దాకా కుమ్మక్కై ఈవిధంగా కార్యక్రమాలు చేస్తున్నారు. కాబట్టి హౌస్ కమిటి వేస్తే నిరూపిస్తామని తెలియచేస్తున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, ఫ్లోర్ లీడర్లుతో ఒక మీటింగ్ పెట్టి చర్చిద్దాము. దాని మీద సలహాలు తీసుకొని చర్య తీసుకొంటామని తెలియచేస్తున్నాను. బ్యాక్టీరియా అనేది డొమెస్టిక్ ఎఫ్లూయెంట్ ద్వారా వస్తుంది. ఫ్యాక్టరీ నుంచి రాదండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, హౌస్ కమిటి వేయమనండీ.

9.50 ఉ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగు పెడతాము అంటున్నారు.

డాక్టర్ ఎన్. జనార్ధనరెడ్డి:- బ్యాక్టీరియా అనేది డొమెస్టిక్ ఎఫ్లూయెంట్స్ వల్ల వస్తుంది, ఫ్యాక్టరీ వల్ల రాదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఫ్లోర్ లీడర్స్‌ని పిలిచి మీటింగు పెడతాముఅంటున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు ఏదయితే ఫ్లోర్ లీడర్స్‌తో

సమావేశం పెడతాము అంటున్నారో అది భద్రాచలం పేపర్ బోర్డ్స్ స్పాట్‌లో పెట్టించండి. అక్కడ పరిశీలిద్దాము బ్యాక్టీరియాకు సంబంధించిన అంశాలు...

**Dr. N.Janardhan Reddy:-** O.K. We will hold a meeting at Bhadrachalam.

(ఇంటరప్షన్స్)

భద్రాచలములో పెడతాము. మీరు ఎప్పుడు అంటే అప్పుడు తయారుగా వున్నాము. Government is prepared.

### సరసపాడు గ్రామం నుంచి నరమామిడి బెరడు అక్రమ రవాణా

*2781- సర్వశ్రీ బి.సత్యనారాయణ మూర్తి (పరవాడ), జి.వీరశివారెడ్డి (కమలాపురం), ఆర్.చంద్రశేఖరరెడ్డి (వనపర్తి), జి.అప్పల సూర్యనారయణ (శ్రీకాకుళం) – అడవులు మరియు పర్యావరణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) అగరుబత్తులు, మందుల తయారీలో వుపయోగించే నరమామిడి బెరడు, చెక్క విజయనగరం జిల్లా, కొమరాడ మండలంలోని సరసపాడు గ్రామం నుంచి అక్రమంగా రవాణా అవుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) నరమామిడి బెరడు మాత్రమే తీసుకోవాలని, చెట్లను కొట్టివేయరాదని అటవీశాఖ వారు విధించిన ఆంక్షను గిరిజనులు ఉల్లంఘించుతున్నారా;

(ఇ) అక్రమ రవాణాదారులు కె.జి. పచ్చిచెక్కను గిరిజనుల నుంచి రూపాయి లేదా రూపాయి యాభై పైసలు చొప్పున కొని, దానిని బెంగుళూరుకు పంపి, అక్కడ కె.జి. ఒక్కింటికి 12 నుంచి 15 రూపాయల చొప్పున అముతున్నారా;

(ఈ) అక్రమ రవాణాను నిలుపుదల చేయుటకు, నరమామిడి చెట్లు రక్షించబడేటట్లుగా చూచుటకు అటవీశాఖవారు, గిరిజన సంస్థవారు సమష్టిగా చర్యలు తీసుకుంటారా?

*డాక్టర్ ఎన్. జనార్ధనరెడ్డి:-* (అ) నరమామిడి బెరడు అగరబత్తులను తయారు చేయుడానికి ఉపయోగపడుతుంది. కాని చక్క ఉపయోగపడదు. విజయనగరం జిల్లా కామరాడ మండలం, సరసపాడు గామం చుట్టుప్రక్కల నరమామిడి చెట్లు ఏమీ లేవు. అందువల్ల ఆ గ్రామంలో గడచిన నాలుగు సంవత్సరాలలో ఈ రకమైన చెక్క, బెరడు అక్రమంగా రవాణా చేస్తున్న సంఘటనలు ఏవీ లేవు.

(ఆ) బెరడును వెలికితీయడం గిరిజనులకు బాగా తెలుసు. చెట్లకు అంతగా నష్టం కలుగకుండా లేదా చెట్లకు కనీస నష్టం కలిగే విధంగా మాత్రమే వారు బెరడును తొలగిస్తారు.

(ఇ) లేదండి. ప్రస్తుతం ఈ ప్రాంతాల నుంచి నరమామిడి బెరడు అక్రమంగా రవాణా జరు[illegible]లో బెరడును అక్రమంగా తొలగించడం, రవాణా చేస్తున్న సంఘటనలేవీ అటవీశాఖ దృష్టి[illegible]

(ఈ) అవునండి. ఈ చెట్ల బెరడును అక్రమంగా తొలగించటం, అక్రమంగా రవాణా చేయటాన్ని ......నికి అన్ని ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవటం జరుగుతున్నది.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- మంత్రిగారు తమ సమాధానములో విజయనగరం జిల్లా, కొమరాడలో అసలు మేము ఏమీ కేసులు బుక్ చేయలేదని చెప్పారు. వాస్తవంగా అధికారులు 20-10-95 సాయంత్రం 5 గంటలకు మండల ప్రజాపరిషత్తు స్కూల్ బిల్డింగులో నరమామిడి చెక్క స్వాధీనం చేసుకున్న విషయం వాస్తవం అవునా, కాదా? ఎలాంటి కేసులు బుక్ చేయలేదని చెపుతున్నారు. 20-10-95 సాయంకాలం మండల ప్రజాపరిషత్ స్కూల్ ఆవరణలో స్మగ్లింగ్ చేస్తున్నారని అధికారులు పట్టుకొని కేసు బుక్‌చేసిన విషయం వాస్తవం కాదా? అసలు నరమామిడి చెక్క లేదంటున్నారు. చెక్క లేకపోతే గిరిజన కార్పొరేషన్ వారు రూపాయిన్నరకు కొనడం కోసం అక్కడ వారు ప్రకటన చేశారని చెప్పి తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

డాక్టర్ ఎన్. జనార్ధనరెడ్డి:- అటువంటి రిపోర్టు ప్రభుత్వం దగ్గర లేదు.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సింగిల్ సప్లిమెంటరీ...

(ఇంటరప్షన్స్)

నన్ను ఏమి చేయమంటారు?

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- వెరీ బేడ్ సార్ ఇది...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డోంట్ కామెంట్, సిట్ డౌన్...

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- ట్రెజరీబెంచెస్‌కు ఇవ్వరు, అపోజిషన్‌కి ఇస్తారు.

*2709- శ్రీ పి. జనార్ధనరెడ్డి:- పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హుడా వారు ఇప్పటి వరకు ఎంత విస్తీర్ణం గల భూమిని సేకరించారు;

(ఆ) 1995 సంవత్సరంలో అట్టి భూములను వేటినైనా సదరు సేకరణ నుంచి తొలగించారా;

(ఇ) అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి?

శ్రీ టి. సీతారాం:- (అ) 46 కేసుల విషయంలో మొత్తం 1233.12 ఎకరాల విస్తీర్ణం గల భూమిని సేకరించడం జరిగింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. మంత్రిగారు 46 కేసుల విషయములో మొత్తం 1233.12 ఎకరాల విస్తీర్ణం గల భూమిని సేకరించడం జరిగిందని అన్నారు. 1995 వరకు ఎక్కడెక్కడ ఈ స్థలాన్ని సేకరించారు. 95-96లో కొన్ని స్థలాలను తొలగించడం జరిగింది. ఆ తొలగించిన స్థలాలు ఏవో చెప్పగలుగుతారా? ఏవయితే సేకరించారో ఆ లిస్ట్ టేబుల్ మీదయినా పెట్టడండి లేక మాకు ఇవ్వండని కోరుతున్నాము.

శ్రీ టి. సీతారాం:- హుడాలో వివిధ పథకాలకు ప్రైవేటు భూములు సేకరించడం కొరకు ఒక ప్రత్యేక భూసేకరణ విధానాన్ని 1975వ సంవత్సరములో ఏర్పాటు చేయడం జరిగింది. 1980 నుంచి 1996 వరకు హైదరాబాదు, రంగారెడ్డి మరియు మెదక్ జిల్లాలలో 46 కేసులలో 1233.12 ఎకరాలను వివిధ పథకాలకు [illegible] కొరకు ప్రైవేటు వ్యక్తుల నుంచి భూసేకరణ చేపట్టడం జరిగింది. ఈ సేకరించిన భూములకు రూ. 5,95,74,145/- నష్టపరిహారం క్రింద చెల్లించడం జరిగింది. సంవత్సరం వారీగా సేకరించిన భూమి మరియు చెల్లించిన నష్టపరిహారం ఈ క్రింది విధముగా వుంది. చదవమంటే చదువుతాను. గౌరవ సభ్యులకు పాస్‌ఆన్ చేయమంటే చేస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పాస్ ఆన్ చేస్తారు లెండి...

(ఇంటరప్షన్)

శ్రీ టి. సీతారాం:- 1975 నుంచి 1979 వరకు ఎలాంటి భూసేకరణ జరగలేదు. 1991 నుంచి 1996 వరకు మళ్లీ ఎలాంటి భూసేకరణ జరగలేదు. అంటే కేసుల సంఖ్య 1980లో నాలుగు, సేకరించిన భూమి 38 ఎకరాల 26 సెంట్లు, చెల్లించిన నష్టపరిహారం రూ. 5,44,123/-. 1983లో 4 కేసులు, ఇవి ఎక్వయిర్ చేశాము. దీనిలో 79 ఎకరాల 10 సెంట్లు, చెల్లించిన నష్టపరిహారం రూ. 40,71,773/-. 1982లో 6 కేసులు, 104 ఎకరాల 22 సెంట్లు, రూ. 27,64,618/-. 1983లో 2 కేసులు, 14 ఎకరాల 20 సెంట్లు, రూ. 2,02,895/-. 1984లో 4 కేసులు, 28 ఎకరాల 19 సెంట్లు, రూ. 10,85,970/-...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- టేబుల్ మీద పెట్టండి. ఇంత పెద్ద ఆన్సర్ చెపితే ఎట్లాగ? లిస్టు పంపించండి.

శ్రీ టి. సీతారాం:- పంపిస్తాను. నష్టపరిహారం పెంపుదల కోసం 40 కేసులలో కోర్టుకి కొంతమంది వెళ్లారు. మన గవర్నమెంటు ఇచ్చినది కాకుండా కోర్టుల డైరెక్షన్ మూలంగా రూ. 4 కోట్లు పైచిలుకు వారికి ఇవ్వడం జరిగింది.

*3041- సర్వశ్రీ జి.వీరశివారెడ్డి, పి.కనకసుందరరావు (తాడేపల్లిగూడెం):- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) శ్రీశైలం ప్రాజెక్టు క్రింద ముంపునకు గురైన భూములకు ద్రవ్య పరిహారాన్ని 30 శాతం పెంచుతూ 14-5-1991 తేదీ గల జి.వో. నెం. 100ను ప్రభుత్వం జారీచేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) శ్రీశైలం ప్రాజెక్టుకు మైలవరం రిజర్వాయర్‌కు 20 సంవత్సరాల క్రితం ఏకకాలంలో భూములను సేకరించినందున, మైలవరం రిజర్వాయర్ కోసం సేకరించిన భూములకు కూడా ఆ ప్రయోజనాన్ని విస్తరింపచేస్తారు;

(ఇ) లేనిచో, అందుకు గల కారణములెవ్వి?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి ( డాక్టర్ కోడెల శివప్రసాదరావు):– (అ) అవునండి.

(ఆ) లేదండి.

(ఇ) మైలవరం రిజర్వాయరు క్రింద ముంపుకు గురైన భూమి స్వాధీనం కేసులను 1972 సంవత్సరంలో ప్రకటించడమయింది. 1975 సంవత్సరంలో అవార్డులకు నష్టపరిహారాన్ని చెల్లించడమయింది. భూములు, కట్టడాలకు నష్టపరిహారాన్ని పెంచవలసిందని కోరుతూ హైకోర్టు లేదా ఇతర కోర్టులలో కేసులేవీ పెండింగులో లేవు. అయితే, ఫలసాయ తోటలకు సంబంధించి హైకోర్టులో 3 ఒరిజినల్ పిటీషన్లు పెండింగులో వున్నాయి. ఈ కేసులను చట్టప్రకారం హైకోర్టులోనే పరిష్కరించుకోవచ్చును.

10.00 ఉ.

*శ్రీ పి. కనకసుందరరావు:–* అధ్యక్షా, శ్రీశైలం ప్రాజెక్ట్ క్రింద ముంపుకు గురయిన భూములకు ద్రవ్య పరిహారాన్ని 30 శాతం పెంచుతూ 14–5–1991 తేదీ గల జీ.వో. నెం.100ను వాస్తవం అన్నారు. ఈ అదనంగా చెల్లించవలసిన సొమ్ము ఎంత? దానిని పూర్తిగా చెల్లించారా? శ్రీశైలం ప్రాజెక్ట్ క్రింద తీసుకున్న భూములకు 30 శాతం పెంచారు. అదేవిధంగా మైలవరం ప్రాజెక్ట్ క్రింద వున్న రైతులకు ఎందుకు చెల్లించలేదు? మంత్రిగారు సమాధానం చెబుతూ ఫలసాయం తోటలకు సంబంధించి హైకోర్టులో 3 ఒరిజినల్ పిటిషన్స్ పెండింగ్‌లో వున్నాయని అన్నారు. అసలు రైతాంగం ద్వారా తీసుకున్న భూములకు సంబంధించి ఒకరు నష్టపోతే లాభం పొందేది మరొకరు. కాబట్టి నష్టపోయిన వారికి సహాయం చేకూర్చవలసిందిగా ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను.

(అంతరాయం)

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు:–* నావద్ద సమాచారం వుంది. చెబుతాను. గౌరవ సభ్యులు స్పెసిఫిక్ ప్రశ్న వేశారు. మైలవరం, శ్రీశైలం గురించి అన్నారు. దానికి సంబంధించిన సమాచారం నావద్ద వుంది. శ్రీశైలం గురించి అడిగారు, చెప్పాను...

(అంతరాయం)

*శ్రీ పి. జనార్థనరెడ్డి:–* మంత్రిగారు సమాధానం చెబుతారు. దీనిని పోస్ట్‌పోన్ చేయండి.

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు:–* వారిని ప్రశ్న అడగమనండి. నేను జవాబు చెబుతాను. I have got all the information with me. It is left to you.

**Mr. Deputy Speaker:-** What is your opinion?

**Sri P.Ashok Gajapathi Raju:-** Any Member who puts any question considers it important. Unfortunate thing is, it is a question of time. We have to stick to procedures.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* ముఖ్యమయిన ప్రశ్నలు ఆఖరులో వస్తున్నాయి. ఒక్క సప్లిమెంటరీతో క్లోజ్ చేయాలంటే కష్టం...

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు:-* శ్రీశైలం రిజర్వాయరు క్రింద నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించినప్పుడు వారు చాలదని కోర్టుకి వెళ్లడం జరిగింది. ఆ సమయంలో అవుట్ ఆఫ్ కోర్ట్ సెటిల్‌మెంట్ కోసం లోక్ అదాలత్‌కి వెళ్లడం జరిగింది. మైలవరం రిజర్వాయరు కేసు, శ్రీశైలం రిజర్వాయరు కేసుకన్నా ముందుదే. దాదాపు ఏడెనిమిది సంవత్సరాల క్రితంది. ఈ మైలవరం రిజర్వాయలు క్రింద 8,823 ఎకరాలకు రూ.7.56 కోట్లు నష్టపరిహారం చెల్లించడం జరిగింది. మైలవరం డ్యాంకి సంబంధించి 3 కేసులు హార్టికల్చర్‌వి కోర్ట్‌లో పెండింగ్‌లో వున్నాయి. తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**మంగాపురం సహకార సంఘంలో బినామీ రుణాలు**

159-

*1911- సర్వశ్రీ సిహెచ్.విఠల్‌రెడ్డి, డి.చినమల్లయ్య (ఇందుర్తి), జి.యాదగిరిరెడ్డి (రామన్నపేట), వంకా సత్యనారాయణ (పెనుగొండ), కె.భిక్షం (బూర్గంపహాడ్): సహకార శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మెదక్ జిల్లా, హతినూర్ మండలంలోని మంగాపురం (దౌలతాబాద్) సహకార సంఘంలో రామచంద్రారెడ్డి హయాములో లక్షలాది రూపాయలు బినామీ రుణాలను ఇవ్వడం జరిగినదా;

(ఆ) ఆ విషయమై ఏదైనా విచారణకు ఆదేశించడం జరిగినదా; అయినచో దాని ఫలితమేమి;

(ఇ) ఆ సంఘపు లెక్కలను ఆడిట్ చేయడం జరిగినదా; అయినచో నివేదికలో పేర్కొన్న అవకతవకలెవ్వి?

*సహకార శాఖ మంత్రి శ్రీ సుద్దాల దేవయ్య:-* (అ) లేదండి.

(ఆ) లేదండి.

(ఇ) అవునండి. 31-3-1995 తేదీ వరకు మంగాపూర్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అకౌంట్ల ఆడిటును నిర్వహించడమయింది. గత మూడు సంవత్సరాలలో అంటే: 1992-93, 1993-94, 1994-95 లలో నిర్వహించిన తుది ఆడిటు నివేదికలో ఎలాంటి అవకతవకలను గుర్తించడం జరుగలేదు.

*శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:-* నా ప్రశ్నను ఒకసారి సరిగ్గా చూడమనండి. సహకార సంఘాల్లో అనేక లక్షల రూపాయల మేరకు బినామి రుణాలు పంపిణీ చేసింది వాస్తవమా

అని అడిగాను. దానికి సమాధానంగా అకౌంట్, ఆడిట్ నిర్వహించడం జరిగిందని అన్నారు. అకౌంట్‌కి బినామి లోన్‌కి తేడా వుంది. ఇప్పటికయినా మంత్రిగారు ఉన్నతాధికారిని అక్కడికి పంపించి పూర్తిగా రికార్డ్ సేకరించి, తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన అధికారులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటారా? వారి మీద చర్యలు ఎప్పుడు తీసుకుంటారు? సమగ్రమయిన విచారణ జరుపుతారా అని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

*శ్రీ సుద్దాల దేవయ్య:-* గౌరవ సభ్యులు చెప్పినట్లు ఆడిట్ జరిగింది. ఉన్నతాధికారులను పంపించి రిపోర్ట్ తెప్పించి తగు చర్యలు గైకొంటామని తెలియజేస్తున్నాను.

*శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:-* ఎప్పటిలోగా చేస్తారు?

*శ్రీ సుద్దాల దేవయ్య:-* త్వరలోనే అధికారిని పంపించి పరిశీలన జరిపించి తగు చర్యలు తీసుకుంటాము.

## నల్లగొండలోని పట్టుగూళ్ళ పెంపక కేంద్రం

160-

*2913- సర్వశ్రీ ఎన్. నరసింహారెడ్డి, బి.వెంకటేశ్వరరావు, జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), ఎన్. రాఘవరెడ్డి, ఎం.ఏ. గఫూర్ (కర్నూల్), శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి): వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నల్లగొండ జిల్లాలోని పట్టుగూళ్ళ పెంపక కేంద్రం పనిచేయుట లేదన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అది పనిచేసేటట్లు దానిని క్రియాశీల మొనర్చుటకు తీసుకొనబోవు చర్యలెవ్వి?

(ఇ) రాష్ట్రంలో, సెరిఫెడ్ క్రింది నడుస్తున్న పట్టుగూళ్ళ పెంపక కేంద్రాలెన్ని;

(ఈ) 1993-94, 1994-95 సంవత్సరాలలో సెరిఫెడ్ లాభాలను ఆర్జించినదా; లేనిచో, అందుకు గల కారణములెవ్వి?

*వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి:-* (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) రాష్ట్రంలోని పట్టు పరిశ్రమల సమాఖ్య క్రింద పట్టు పురుగుల పెంపకం కేంద్రాలను నడపడంలేదు.

10.10 ఉ. (ఈ) లేదండి. 1993-94, 1994-95 సంవత్సరాలలో పట్టు పరిశ్రమల సమాఖ్య గ్రెనేజికి నష్టాలు వచ్చాయి. అందువలన 28-2-1995 నుంచి ఆ యూనిటును మూసివేయడం జరిగింది. 1991లో పట్టుగుడ్ల ఉత్పత్తి కేంద్రం సెరిఫెడ్ వారు నల్లగొండలో స్థాపించడం జరిగింది. ప్రతి సంవత్సరం

10 లక్షల గుడ్లకు తక్కువ కాకుండా ఉత్పత్తి జరిగితే తప్ప, సంస్థ లాభాలలో నడపడానికి వీలులేదు. కేవలం నల్లగొండలో 250 ఎకరాలలో మాత్రమే ఈ పట్టు పరిశ్రమ వుండడం వల్ల ఆ సంస్థ నష్టాలలో నడవడం వల్ల 28-2-1990న ఈ కేంద్రాన్ని మూసివేయడం జరిగింది.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- నల్లగొండలో సెరిఫెడ్ ఆధ్వర్యంలో 1991లో దీనిని స్థాపించారు. 1995లో మూసివేయడం జరిగింది. అక్కడ ఈ నాలుగు సంవత్సరాలు లాభాలు వచ్చాయి. నష్టాలు రాని విషయం వాస్తవం. ఇక్కడ నుంచి 30-6-1996న ఈ కేంద్రాన్ని ధర్మవరానికి తరలించారు. రెండు లక్షల రూపాయల మిషనరీ తగులబెట్టారని తెలిసినది. ఇది వాస్తవం. నల్లగొండ జిల్లాపరిషత్తు సమావేశంలో ఏకగ్రీవంగా జిల్లాపరిషత్తు వారంతా రివైవ్ చేయాలని కోరారు. ఆ సందర్భంలో ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖామాత్యులు విద్యాధరగారు నల్లగొండ జిల్లాకు వచ్చి రివైవల్ చేయడానికి ఒప్పుకున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్, సెరికల్చర్, సంబంధిత సిబ్బందిని నల్లగొండ జిల్లాకు అలాట్ చేయవలసిందిగా హైదరాబాద్‌లోని సెరికల్చర్ డైరెక్టరేట్‌కు ఆదేశించడం కూడా జరిగింది. లాభాలతో వున్న పట్టుగుడ్ల ఉత్పత్తి కేంద్రం ఇది ఒక్కటే. నల్లగొండ జిల్లాలో దాదాపు ఏడెనిమిది వందల ఎకరాలలో డి. ఆర్. డి. ఏ., ఎస్. సి. కార్పొరేషన్, బి. సి. కార్పొరేషన్ ద్వారా ఇది జరుగుతోంది. ముఖ్యంగా మన రాష్ట్రంలో మా జిల్లా నుంచి ఒక ఎస్. సి. మహిళకు పట్టుగుడ్ల ఉత్పత్తికిగాను ప్రథమ బహుమతి లభించింది. కర్ణాటక నుంచి విపరీతంగా ఈ గుడ్లు వచ్చే దశలో దీన్ని ఎత్తివేయడం ఏవిధంగా సమంజసం? ఇక్కడ మిషనరిని ధర్మవరం తీసుకువెళ్లి అక్కడ తగులబెట్టడం ఏవిధంగా సమంజసం? ధర్మవరంలోని సిల్క్ సెంటర్‌కి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతున్నా దానిని ఎత్తివేయలేదు. ఇక్కడ లాభాలు వచ్చేదానిని ఎత్తివేయడం ఏవిధంగా సమంజసం? ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు కాబట్టి దీనిని పునరుద్ధరించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి:- సెరిఫెడ్ పట్టుగుడ్ల ఉత్పత్తి కేంద్రం నల్లగొండలో తప్ప ఎక్కడా అటువంటిది లేదు. నల్లగొండలో నష్టాలు వస్తున్న విషయం గౌరవ సభ్యులకు తెలును. నాలుగు సంవత్సరాలు ఆ సంస్థ నష్టాలలో నడిచింది. కనీసం 1000 ఎకరాలు వుంటే తప్ప లాభాలలో నడిచే అవకాశం వుండదు. నష్టం వస్తోంది కాబట్టి మూసివేయడం జరిగింది. లాభాలలో వుంటే సెరిఫెడ్ గాని మరే ఇతర సంస్థ కాని ఆవిధంగా చేయదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- 946 పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్

## కొండ కింగువ గ్రామ సమీపాన ఆనకట్ట

40-

*946- శ్రీ రాజేంద్రప్రసాద్ భాంజ్‌దేవ్ (సాలూర్): ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రామచంద్రాపురం మండలంలోని కొండ కింగువ గ్రామ సమీపాన నీటిని నిల్వ చేయుటకు, గ్రామాలలోని 27 చెరువులను నింపుటకు ఒక ఆనకట్టను నిర్మించుటకై 20-7-1988 తేదీన శంఖుస్థాపన చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ ప్రాజెక్టు నిర్మాణమును ఇంతవరకు చేపట్టని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని 1995-96లో చేపట్టుటకు ప్రతిపాదన ఏదైనా కలదా?

*ముఖ్యమంత్రి తరపున (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు) :-* (అ) అవునండి.

(ఆ) అవునండి.

(ఇ) నిధుల లభ్యతను బట్టి సవరించిన అంచనా పరిశీలనలో వుంది. పరిపాలక పరమైన ఆమోదం పొందిన పిదప, పథకం పనులను చేపట్టడమవుతుంది.

*శ్రీ రాజేంద్రప్రతాప్ భాంజ్‌దేవ్:-* 1988లో శంఖుస్థాపన చేసిన ఈ ఆనకట్ట పథకం మీద ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోకపోవడం వల్ల అంచనాలు పెరిగిపోయాయి. ఇంతవరకూ పరిపాలనా పరంగా ఆమోదం పొందలేదు అనడం విచారకరం. కనీసం ఈ సంవత్సరమయినా పరిపాలనా పరంగా 1996-97 బడ్జెట్‌లో దీనికి సంబంధించి నిధులు కేటాయించారా? దీనిని ఎప్పుడు ప్రారంభిస్తారో స్పష్టంగా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:-* కన్‌స్ట్రక్షన్ సైట్ మార్పు కొరకు ఆ గ్రామస్థులు పట్టుపట్టడం వల్ల మొదటిసారి అనుకున్న స్థలంలోకన్నా ఈ గ్రామానికి వుపయోగపడే స్థలంలో ఎక్కువ ఎకరాలలో సేద్యం కావాలనే ఉద్దేశ్యంతో ఆ గ్రామస్థులు కోరికమేరకు వేరే చోట సైట్ సెలెక్ట్ చేయడం జరిగింది. దానికి ఈ సంవత్సరం పరిపాలనాపరమయిన ఆమోదం తీసుకొని పనులు ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు గైకొంటుంది.

*మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-* ఎస్.ఎన్.క్యూ పోస్ట్ పోన్డ్, రిక్వెస్ట్ ఆఫ్ ది మెంబర్స్, జీరో అవర్.

## జీరో అవర్

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* ఇది విద్యాశాఖామాత్యులకు సంబంధించింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతిలో డిగ్రీ సర్టిఫికేట్స్ ఓపెన్ మార్కెట్‌లో అమ్ముడుపోతున్నాయి...

(అంతరాయం)

కావాలా? దొరుకుతాయోమో? వీరి పరిపాలనలో ఎన్ని కావాలంటే అన్ని దొరుకుతాయి.

*శ్రీమతి కె. ప్రతిభా భారతి:-* మీరే నేర్పించారు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నేను ఆధారం లేకుండా మాట్లాడను. ప్రతిభాభారతిగారు ఏదో అంటున్నారు. నా దగ్గర ఒరిజినల్ సర్టిఫికెట్స్ వున్నాయి. మెమోరాండం ఆఫ్ మార్క్స్‌తో సహా వుంది.

شری ایم. کودنڈا ریڈی :- ہائر ایجوکیشن منسٹر صاحب آپ اس پر دھیان دیں کہ ایس وی کالج کے ڈگری کے سرٹیفکیٹ روپیوں میں فروخت ہو رہے ہیں۔ پروویژنل سرٹیفکیٹ بھی بازار میں فروخت ہو رہے ہیں۔ اسکے ساتھ بغیر لکھے ہوئے ہم سال کے مارکس میمورنڈم بھی فروخت ہو رہے ہیں۔ اسمیں جتنے مارکس چاہیئے لکھ لے سکتے ہیں اور جس کا نام چاہیئے لکھ لے سکتے ہیں۔ یہ سب بازار میں فروخت ہو رہے ہیں۔ میرے پاس ایک اوریجنل سرٹیفکیٹ ہے اسپر ڈپٹی کنٹرولر ایگزامینیشن کی دستخط بھی ہے۔ اس تعلق سے بعض طلباء ترپتی سے آئے ہوئے ہیں۔ اس تعلق سے ایجوکیشن کا محکمہ کیا کارروائی کر رہا ہے۔

విద్యార్థులు చాలా బాధపడుతున్నారు. బాగా కష్టపడి చదివి విద్యార్థులంతా సంవత్సరం పూర్తయిన తరువాత మంచి మార్క్స్ సంపాదించుకొని మంచి ఉద్యోగాలు సంపాదించుకోవాలనుకుంటారు. ఈవిధంగా కష్టపడి చదువుకునేటప్పుడు ఈ విధంగా జరిగితే ఎలా? ముఖ్యమంత్రి గారికి సంబంధించిన జిల్లాలో ఈ యూనివర్సిటీ వుంది. ఈమధ్య కాలంలో ఎంసెట్, లాసెట్ మొదలయిన విద్యకు సంబంధించినవన్నీ బజారులో అమ్ముడుపోతున్నాయి. ఇదివరలో ఈ విషయం శాసనసభలో ప్రస్తావనకు వచ్చింది. ఎంక్వయిరీ చేసామన్నారు. అటువంటివారి మీద ఎటువంటి చర్యలు గైకొనలేదు. ఈ విషయమై తిరుపతి నుంచి విద్యార్థులు ప్రత్యేకంగా మా పార్టీ కార్యాలయానికి అన్ని ఆధారాలతో వచ్చి అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్స్ మాకు అందచేశారు. అవన్నీ తమరికి పంపుతున్నాను (డిప్యూటీ స్పీకర్‌కు అందచేశారు) ఎవరయితే ఈ సర్టిఫికేట్స్ అమ్ముతున్నారో వారందరి మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. వారందరినీ సస్పెండ్ చేయాలి. ప్రభుత్వం ఏమి చేస్తోందో మాకు అర్థం కావడంలేదు. ప్రైమరీ ఎడ్యుకేషన్ నుంచి హైయ్యర్ ఎడ్యుకేషన్ వరకూ విద్యార్థులంతా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం నిమ్మకు నీరు పోసినట్లు వుంటే మంచి కాదు. వెంటనే దీని మీద మంత్రిగారు స్పందించి చర్యలు తీసుకోవాలి.

شری ایم. کودنڈا ریڈی :- ہائر ایجوکیشن منسٹر صاحب اسپر آپ دھیان دیں کہ ایس وی کالج کے ڈگری کے سرٹیفکیٹ روپیوں میں فروخت ہو رہے ہیں۔ پروویژنل سرٹیفکیٹ فروخت ہو رہے ہیں اس کا آپ جواب دیں۔

శ్రీ బషీరుద్దీన్ బాబూఖాన్:- అధ్యక్షా, గౌరవనీయులు కోదండరెడ్డిగారు ఈ విషయం సభ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఈ విషయమై నేను ఎంక్వయిరీ చేయిస్తాను. అసలు వీటివి ఏవిధంగా అమ్ముతున్నారు. ఎవరు దీనికి బాధ్యులు, ఇందులో ఎంత డబ్బు ఇన్‌వాల్వ్ అయ్యింది అనేది పరిశీలిన చేయించి తగు చర్యలు గైకొంటాము. **I will take the swiftest, the strictest and the most effective action in this matter.**

(అంతరాయం)

*శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ - వెస్ట్)*:- అధ్యక్షా, ఇది నీటిపారుదల శాఖకు సంబంధించింది. గౌరవనీయ మంత్రివర్యులు ఇక్కడ లేరు. విజయవాడలో ఎన్నో దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రకారం బ్యారేజి మరమ్మతుల కోసం గత శాసనసభలో అడగడం జరిగింది. ప్రభుత్వం ఎస్టిమేట్ చేయించి ఈ గేట్స్ మరమ్మతులకోసం చర్యలు చేపట్టారు. ఎంతో హర్షణీయం. మరమ్మతులకోసం టెండర్స్ కాల్‌ఫర్ చేయడం, వర్క్ నవంబర్ నుండి ప్రారంభించడం కోసం అగ్రిమెంట్ జరిగిందనే విషయం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. వచ్చే నవంబర్‌లో ప్రారంభించవలసిన
10.20 ఉ. వర్క్‌కోసం గత 15 రోజులుగా బ్రిడ్జ్ మూసివేయడం, రాకపోకలు నిషేధించడం జరిగింది. ప్రతి నిముషం కొన్నివందల వెహికిల్స్ వస్తూ వుంటాయి. బ్రిడ్జి మూసివేసిన కారణంగా అనేక ఆటంకాలు, యిబ్బందులు కలుగుతున్నాయి. ప్రకాశం బ్యారేజ్ మీద రాకపోకలు నిలిపివేయడం వల్ల ప్రక్కనే వున్న కనకదుర్గమ్మ వారధి టోల్‌గేట్ గుండా వాహనాలు పోవలసి వస్తోంది. అందువల్ల టోల్‌గేట్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కయినట్లుగా కనబడుతోంది. ఇంతవరకు గేట్స్ కొరకు ఆర్డర్ కూడా యివ్వలేదు. బ్రిడ్జ్ మూసిన కారణంగా టోల్‌గేట్ కాంట్రాక్టర్లు రు.45 వేల దాకా రోజుకు పొందుతున్నారు. దీని కారణంగా గుంటూరు, విజయవాడ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎంతో ఆందోళన చెందుతున్నారు. ధర్నాలు చేయడం, బందు నిర్వహించడం కూడా జరిగింది. బ్రిడ్జి మరమ్మతు అవసరమే. నవంబర్ నుండి ప్రారంభించబోయే పనికోసం యిప్పటినుంచే బ్రిడ్జిని మూసివేసి, ప్రజల మీద ప్రయాణీకుల మీద టోల్‌గేట్ పేరుతో పన్నులు వేసే విధానం నివారించవలసిన అవసరం వుంది. ప్రధానంగా విటిపిఎస్‌కు సంబంధించిన నీరు నిల్వ వుండడం వల్ల యిబ్బందులు ఏర్పడ్డాయి. విటిపిఎస్ నుండి రు.5 కోట్లో, రు.6 కోట్లో రావలసి వున్నది. బ్రిడ్జి మరమ్మతులకోసం రు.10 లక్షలు మాత్రమే కేటాయింపు జరిగింది. బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మతులు చేయడం కాకుండా, శాశ్వతంగా యిబ్బందులు లేకుండా వుండేవిధంగా మరమ్మతులు చేపట్టవలసిందిగా కోరుతున్నాను. తక్షణమే రాకపోకలను నిషేధించడం జరిగింది కనుక దాన్ని నివారించాలి. ప్రజానీకం యిబ్బంది పడకుండా చూడాలి. గౌరవ మంత్రివర్యులు, ప్రభుత్వం తగు చర్యలు వెంటనే తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

*శ్రీ పి. అశోక్‌గజపతిరాజు*:- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. I will bring it to the notice of the Ministry for action.

*శ్రీ వి. వెంకటేశ్వరరావు*:- అధ్యక్షా, గత రెండు వారాలుగా పాలిటెక్నిక్ కాలేజీలలోని అసోసియేటెడ్ లెక్చరర్స్ సమ్మె చేస్తున్నందువల్ల, రాష్ట్రంలోని 60 కాలేజీలు మూతపడ్డాయి. వేలాదిమంది విద్యార్థులు బజారుపడ్డారు. నిన్నటినుంచి అసోసియేటెడ్ లెక్చరర్స్ నిరవధిక దీక్ష ప్రారంభించారు. వారియొక్క కోర్కెలు సమంజసమైనవి. ఉన్నత విద్య విషయంలో జాతీయ విధానాన్ని రూపొందించడంకోసం యుజిసి ఏర్పడినట్లుగానే సాంకేతిక విద్య విషయంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అనే సంస్థ వుంది. దానియొక్క గైడ్‌లైన్స్ రూపొందించారు. ఆ

ప్రకారమే నడుస్తోంది. అసోసియేటెడ్ లెక్చరర్స్ పాలిటెక్నిక్ కాలేజీలో 90 శాతం వున్నారు. 1984కు పూర్వం వున్న లెక్చరర్స్‌కు ప్రమోషన్ యిచ్చారు. 90 శాతం వున్న వీరి విషయంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వాళ్ళ స్థితి దయనీయంగా వుంది. వీరు తమ ప్రమోషన్స్ విషయంలో చెప్పి, చెప్పి విసుగువుట్టి అందోళన ప్రారంభించారు. చివరకు పాలిటెక్నిక్ కాలేజెస్ మూతపడే దశ వచ్చింది. ఈనాడు వీరు నిరవధిక నిరాహార దీక్షకు పోయే పరిస్థితి వుంది. 1986లో ఒక జాతీయ విధానం రూపొందించబడింది. ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ గైడ్‌లైన్స్ ప్రకారం ఇతర రాష్ట్రాలలో పే స్కేల్స్ యింప్లిమెంట్ చేస్తున్నారు. కానీ మన రాష్ట్రంలో ఎందుకు యింప్లిమెంట్ చేయడం లేదో అర్థం కావడం లేదు. దయచేసి యిప్పటికైనా విద్యాశాఖ మంత్రిగారు స్పందించి వీరి న్యాయమైన కోర్కెలను నెరవేర్చడంకోసం అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. వీరు నిరవధిక నిరాహారదీక్షకు పూనుకుంటే, యిప్పటికే బజారున పడిన విద్యార్థులు నాశనమయ్యే ప్రమాదం వుంది. వీరి న్యాయమైన కోర్కెలను తీర్చడంకోసం తగు చర్యలు తీసుకొని సమ్మె విరమింపజేయాలని విద్యాశాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

**Sri Basheeruddin Babu Khan:-** Sir, the issue of enhancement of salaries of Associate Lecturers in the Polytechnic Colleges on par with the AICTE scales has been brought to the notice of the Government. It has been referred to the Ministry of Finance and it is resting there, and as soon as possible a decision will be taken. In the meanwhile, I would appeal to the Associate Lecturers and their bodies to give up their agitation and resume their duties. As soon as a decision is taken, the matter will be resolved.

*శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):-* అధ్యక్షా, వన్ క్లారిఫికేషన్.

*మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-* జీరో అవర్‌లో క్లారిఫికేషన్ వుండదు.

*శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:-* అధ్యక్షా, ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారి నార్మ్స్ ప్రకారం వీరికి యితర రాష్ట్రాలలో అమలువరుస్తున్న విధానంలో, స్కేల్ ఆఫ్ పే పొందడానికి సంపూర్ణమైన హక్కు వుంది. ఫైల్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో పెండింగ్‌లో వుంది. వేస్ అండ్ మీన్స్ పొజిషన్ యిప్పుడు లేదు. వారం పది రోజుల తరువాత వుంటుంది. అనేక ఫైల్స్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో పెండింగ్ వుండేది పాలసీ ప్రకారం కాదు. మనీ పాయింట్ ఆఫ్ వ్యూలో పెండింగ్ వుంటాయి. మీరు క్లియర్‌గా చెప్పండి. వేస్ అండ్ మీన్స్ పొజిషన్ ఎగ్జామిన్ చేసి వచ్చే వారంలోనో, పక్షం రోజుల్లోనో ఏదో చేయబోతున్నాము అనేది చెబితే మీరు పాలసీ విషయంలో స్పష్టంగా వుంటారు. వారికి కూడా సంతృప్తి కలిగి హంగర్ స్ట్రయిక్ విరమించుకుంటారు. వేస్ అండ్ మీన్స్ కొరకు పెండింగ్‌లో వుందని చెబితే సమస్య పరిష్కారం అవుతుంది. మీరు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ పేరు చెప్పి అడ్డుపడితే ఎలా? వారివి న్యాయసమ్మతమైన కోర్కెలేనని మీరు చెబితే, వేస్ అండ్ మీన్స్ విషయం ఫైనాన్స్

డిపార్ట్మెంట్ నిర్ణయం చేస్తుంది. As Government, You must positively say that their demands are genuine and in confirmity with the demands in other States; You are going to accept them subject to the clearance by the Finance. You say that. They will be satisfied.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారు ఏమైనా చెబుతారా?

(సమాధానం లేదు)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, సమాధానం చెప్పమనండి.

**Sri P.Ashok Gajapathi Raju:-** Sir, in Zero Hour, there is a mention and the Minister has answered. If we convert Zero Hour into a question Hour, is is not going to be of any help. You were kind enough to give them an opportunity to express and they have expressed.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, సమయం వృధా చేయడం మా ఉద్దేశం కాదు. టెక్నికాలిటీస్ను ఆధారం చేసుకుని ఫైనాన్స్ మినిస్టర్ గారు ఆ రకంగా సమాధానం చెప్పడం న్యాయం కాదు. Don't depend upon technicalities. Let us be human and true to the subject. You positively tell us or tell us that you are not prepared to accept. After all, we are here to serve them and help you.

**Sri P.Ashok Gajapathi Raju:-** I agree with Sri Rajeshwar Rao garu that we are here to serve our people. But, when we require information, there is a method under which we are working. That is waht I would like to bring to the notice of the Hon. Member.

**Sri Ch. Rajeswar Rao:-** This escapism will not help.

10.30 ఉ.

**Sri P.Ashok Gajapathi Raju:-** Sir, I am not evading. Let them come up with a notice and we are bound to give answer.

**Sri Ch.Rajeswar Rao:-** There is no need for me to cast any aspersion on the Goverment.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- చాలా దారుణంగా వున్నది. వేలాదిమంది విద్యార్థులు బజారునపడ్డారు. జాతీయ విధానానికి భిన్నంగా మాట్లాడడం బాగా లేదు. యిది చాలా అన్యాయం. వారిని పిలిచి మాట్లాడాలి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, మీరు అంతా యాంత్రికంగా, గౌరవ మంత్రులు ఏదో తప్పించుకునే పద్ధతిలో, ఎవేడ్ చేసే పద్ధతిలో...

*శ్రీ పి. అశోక్ గజపతిరాజు:-* ఐయాం నాట్ ప్లీడింగ్... గౌరవంగా మనవి చేసుకుంటే, ఇంకా నన్ను తిట్టుకుంటూ పోతుంటే ఎలా? This is not cross-examination. It is only Zero Hour mention. నేను మానవుడ్ని. తెలుసుకుని, దయచేసి అర్థం చేసుకోవాలి.

*శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:-* మానవత్వం గురించి ఆలోచించలేదు. సమస్యను వాయిదా వేయడానికి - స్పందించడానికి ఇష్టం లేకుంటే, బాధగా వుంటే - ఐ కాంట్ హెల్ప్...

*శ్రీ బి. వెంకటేశ్వరరావు:-* మేము మానవత్వం అనే మాటను ఉపయోగించలేదు, చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. జాతీయ విధానాన్ని అన్ని రాష్ట్రాలలో ఇంప్లిమెంట్ చేసినట్లుగా వున్నది. వారిని పిలిచి సంతోషపరచండి. అంటే, మానవత్వం లేదు, లేదని పద్ధతి చాలా అన్యాయం. ప్రభుత్వం దీనిపై పొలిటికల్ నిర్ణయం తీసుకోవాలి. లేకపోతే కాలేజెస్ మూసివేస్తామని అయినా చెప్పండి? మానవత్వం లేదని ఆపాదించడం బాగా లేదు.

**Sri Basheeruddin Babu Kahn:-** Sir, I am unable to answer the qeustion on the floor of the House at the moment obviously, because the matter pertains to the Technical Education Dept. which subject, the Chief Minister is handling at the moment. Unless I interact with the Chief Minister and find out what is the policy, I am unable to answer the question on the spot.

*శ్రీ బద్దం బాల్‌రెడ్డి:-* మన జంటనగరాలలో 500 మంది అంధులు వున్నారు. 10 సంవత్సరాల క్రితం ఒకాయన ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పటికీ నాలుగవ తరగతి ఉద్యోగిగా వారికి కాల్‌లెటర్ రావడం లేదు. జీ. ఓ. ప్రకారంగా ఉద్యోగాల్లో 3 పర్సెంటు అవకాశం కల్పించాలి. వారికి అవకాశం దొరకనందున నిజంగా అంధకారులుగా వుండిపోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. వీరు అంధులు కాబట్టి పై అధికారులు కూడా చాలా అన్యాయం చేస్తున్నారు. ఎవరికైనా 60 పర్సెంటు అంధత్వం వస్తే వారికి ప్రభుత్వం అంధుల సర్టిఫికెట్ యివ్వడం వల్ల పూర్తిగా అంధులుగా వున్నవారికి అన్యాయం జరుగుతా వున్నది. అంధులు ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తెస్తూ మెమోరాండం యిచ్చినా, నిరాహారదీక్షలు, ఉద్యమాలు జరిగినా ఉద్యోగాలు యివ్వలేకపోవడం చాలా అన్యాయం. జీ.వో. నెం.1292 ప్రకారం యిది రెండు జిల్లాలలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుని చెప్పారు. ఉద్యోగం దొరికిన తరువాత ఎక్స్ఛేంజ్ నుంచి వారి పేర్లు వాపసు తీసుకోవాలి. యీ జీవో ద్వారా అన్యాయం జరుగుతా వున్నది. ఒకేచోట రిజిస్ట్రేషన్ చేసుకుంటే చాలా బాగుంటుంది. అన్యాయం జరగకుండా వుంటుంది. యీ ప్రభుత్వం అంగవికలాంగులను ప్రోత్సహించి ఉద్యోగాలు యిస్తున్నారు. కాని అంధులకు ఎలాంటి ప్రోత్సాహం దొరకడం లేదు. అందుకు ఈ శాసనసభలో నేను ఎన్నోసార్లు రిప్రెజెంటేషన్స్‌ను, పిటిషన్స్‌ను యిచ్చినా కూడా ఏమాత్రం చర్య తీసుకోవడం లేదు.

వివక్షణ చూపిస్తున్నది. అంధుల పట్ల వ్యతిరేకత వున్నది. జంటనగరాలలో 500 మంది ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలలో నమోదు చేసుకుని వున్నారు. ఇక్కడ హైదరాబాదులోనే కాదు, రాష్ట్రం మొత్తంలో వున్న ఉద్యోగాలలో ఎక్కడైనా అపాయింట్ చేయండి? వారికి ఏజ్ బార్ అవుతున్నది. దీనిపై వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

*శ్రీ టి. శ్రీనివాస యాదవ్:- (లేబరు మినిస్టర్)* - గౌరవ సభ్యులు చెప్పిన దానిని పరిశీలిస్తాను.

**Sri Mohammad Amanulla Khan (Chadrayana Gutta):-** Sir, this is regarding Darut-Ul-Maroof which is the oldest institution in the State having established in 1888. More than 250 religious, social and cultural and philosophical books and translation are there. People come out only from the State but from all over India.

యీ ఇన్‌స్టిట్యూషన్ వల్ల మోర్ దాన్ 250 రిలీజియస్ బుక్సు తయారు చేస్తున్నారు. యునైటెడ్ స్టేట్స్ నుంచి వచ్చి, ఫిలాసఫర్సు వచ్చి బుక్స్ మాన్యుస్క్రిప్ట్సు తయారు చేస్తారు. అక్కడ వున్న ఎంప్లాయిస్‌కు ఫండ్స్ లేక, గ్రాంట్సు లేక, వారికి జీతాలు లేక మూడు నెలల నుంచు పాపం చాలా ఇబ్బందులలో వున్నారు. డిసైడెడ్ ఫాక్ట్సు. దానిలో సి.ఎం. గారు ఛైర్మన్‌గా వున్నారు. ఉస్మానియా వైస్‌ఛాన్సలర్ దానికి వైస్ ఛాన్సలర్‌గా వున్నారు. ఫైనాన్స్ సెక్రటరీ, జనరల్ ఎడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ మెంబర్స్‌గా వున్నారు. ఇది 1976లో పెట్టారు. 15 పర్సెంటు ఏడ్ ఇవ్వాలి. 50 పర్సెంటు స్టేట్ గవర్నమెంట్, 50 పర్సెంటు సెంట్రల్ గవర్నమెంట్ ఇవ్వాలి. కాని యిప్పుడు సెంట్రల్ గవర్నమెంట్ యివ్వడం లేదు. వారికి జీతాలు లేవు. పాపం, రిటైర్ అయిన వారికి కూడా పెన్షన్స్ లేవు, ఎంప్లాయిస్‌కు జీతాలు లేవు. చర్యలు తీసుకుని, ఫైనాన్స్ సెక్రటరీ గారు అడ్‌హాక్‌గానైనా యిచ్చి వారిని అసిస్టు చేస్తే మంచిదని కోరుతున్నాను.

**Sri P.Ashok Gajapathi Raju:-** Sir, we made a note of it for action.

**Sri Asaduddin Owaisi (Charminar):-** Sir, this is regarding the state of street lights in the Twin Cities. At important places like Abids, Charminar, Park Lane in Secunderabad, Lal Bazar etc., there are no street lights. Despite numerous representations made to the Municipal Corporation of Hyderabad no action has been taken. Previously, fixing of street lights has been done by the A.P. State Electricity Board and it has been taken over by the M.C.H. Through you, I would request the Government to direct the Electricity Board to fix the street lights.

Secondly, regarding Daurut-Ul-Maroof, previously, it was un-

der the control of the Education Department ad now it has been given to the Minorities Welfare Department. Due to lack of funds in Minorities Welfare Department, they are not able to take up the activities. I request the Government that it should be given back to the Education Department so that the research facility can become more viable. Sir, it is a well-known international organisation with people coming from all over the world to look into these books.

*శ్రీ టి. సీతారాం:-* అధ్యక్షా, కోఆర్డినేషన్ కమిటీని వేయడం
10.40 ఉ. జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎలక్ట్రిఫికేషన్‌ను మునిసిపల్ కార్పొరేషన్ టేకప్ చేయడం జరిగింది. సర్కిల్‌వైజ్ కోఆర్డినేషన్ కమిటీని వేశాము. మా సర్వే ప్రకారం తేలింది ఏమంటే సుమారు 10 వేలు పని చేయని లైట్స్ వున్నాయనేది. రీసెంట్ ఫ్లడ్స్ వల్ల దెబ్బతిన్న వాటిని కూడా కలిపి మొత్తం సర్వే చేసి యివ్వవలసిందిగా చెప్పాము. తక్షణమే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

*శ్రీ వై. కృష్ణారెడ్డి (కల్వకుర్తి):-* అధ్యక్షా, ఇది గనులు భూగర్భ శాఖకు సంబంధించిన సమస్య. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకునేట్లయితే రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో ఆదాయం వస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా యిసుక క్వారీల లోపభూయిష్టమైన వేలం వల్ల, అక్రమ రవాణా వల్ల కోట్లాది రూపాయలు ఆదాయం కోల్పోతున్న విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గత కొన్ని సంవత్సరాలుగా ఈ రకంగా అక్రమంగా యిసుక లారీల ద్వారా రవాణా కావడం వల్ల నష్టపోతున్న ఆదాయాన్ని, లోపభూయిష్టమైన వేలం విధానాలను సరిచేసి సరియగు ఆదాయం పొందవలసిందిగా కోరుతున్నాను. గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టర్లు, మైనింగ్ అధికారులు కలిసి రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక సంస్థలకు రావలసిన లక్షలాది రూపాయలను కాజేస్తున్న విషయం తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. టెంపరరీ పర్మిట్స్ పేరుతో 15 రోజుల కోసం పర్మిట్లు తీసుకుని అక్రమంగానెలల తరబడి యిసుక రవాణా చేస్తూ ప్రభుత్వానికి పెద్దమొత్తంలో నష్టం చేస్తున్నారు. అంతేకాకుండా వేలంలో పాటపాడి లీజుకు తీసుకున్న తరువాత కూడా, అధికారుల అండదండలతో కోర్టుకు పోయి, అక్కడ లిటిగేషన్ పెట్టి, ప్రభుత్వానికి సంవత్సరాల తరబడి నష్టం కలగజేస్తూ కోట్లాది రూపాయలను సంపాదిస్తున్నారు. ప్రభుత్వం యీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వున్నది. ఇసుక రవాణా నిషేధించబడిన మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా ఈనాటి వరకు కూడా యిసుక అక్రమ రవాణా జరుగుతూనే వున్నది. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, జిల్లా మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చినా, ఈ ... క్క అక్రమ రవాణాను అరికట్టడంలో ఏమాత్రం శ్రద్ధ తీసుకున్నట్టు కనబడడ ... లేదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, నల్గొండ జిల్లాలో జులై నెలలో, భూగర్భ గనుల శాఖ నుండి ఆగస్టు 20న వేలం వున్నట్లుగా ఒక ప్రకటన వచ్చింది. కానీ ప్రకటించిన రోజుకంటే ఒకరోజు ముందుగానే, కొంతమంది పాలకపక్షానికి సంబంధించిన నాయకుల ఆదేశాల మేరకు

ఒకరోజు ముందే రెండు వేలాలను రద్దు చేయడం జరిగింది. అది సమంజసం కాదు. రాష్ట్ర ప్రభుత్వం ఒక చక్కటి విధాన నిర్ణయం తీసుకుని రాష్ట్రానికి తగు ఆదాయం వచ్చే రీతిలో, రాజకీయ నాయకుల జోక్యం లేకుండా ఒక కార్యక్రమం రూపొందించవలసిందిగా కోరుతున్నాను. ఇసుక క్వారీల ద్వారా రాష్ట్రానికి సంవత్సరానికి కొన్ని కోట్ల రూపాయల ఆదాయం వచ్చే పరిస్థితి వుంది. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

*డాక్టర్ ఎన్. జనార్ధనరెడ్డి:-* అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. మహబూబ్‌నగర్ జిల్లా విషయంలో, ఆ జిల్లా శాశ్వతంగా కరవుకు గురి అవుతున్నందున, భూగర్భ జలాలు ఎండిపోతున్నందున, ఇసుక తీయడాన్ని నిషేధించారు. ఆరకంగా ఇసుక తీసిన వారి భరతం పడతాము. అధికారులకు సరియగు ఆదేశాలిచ్చి, యిసుక రవాణాను అరికట్టడానికి చర్యలు తీసుకుంటాము.

*శ్రీ కె. హనుమంతరావు (నూజివీడు):-* అధ్యక్షా, నూజివీడు, మైలవరం మొదలైన ప్రాంతాలలో ఈనాడు వున్న ఉద్రిక్త పరిస్థితిని తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా నా నియోజకవర్గంలో 20 వేల ఎకరాల పైన అటవీ భూమిలో వుండగా, అందులో కొంత ఎంక్రోచ్‌మెంట్స్ జరిగాయి. ఎంక్రోచ్‌మెంట్స్ జరిగినట్లుగా నిర్ధారణ జరిగినా యిప్పటివరకు ఎంక్రోచర్స్‌ను తొలగించడానికి ప్రయత్నాలేవీ జరగలేదు. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన వన రక్షణ సమితి ద్వారా, గైడ్‌లైన్స్ ప్రకారం గ్రామాల్లో టాంటాం వేసి అక్కడి ప్రజానీకానికి వివరించవలసి వుండగా అవిధంగా జరగడంలేదు. ఫారెస్టు డిపార్ట్‌మెంట్ వారు వనరక్షణ సమితి ఏర్పాటులో పిటిషన్స్ తీసుకొని, గ్రామాలకు వెళ్లకుండా, గ్రామీణులందరికీ తెలియబర్చకుండా వన రక్షణ సమితులను ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వం యిచ్చే సొమ్ము దుర్వినియోగం అయ్యే ప్రమాదం వుంది. వన రక్షణ సమితులు సక్సెస్ కావాలంటే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, రెవిన్యూ డిపార్ట్‌మెంట్ రెండూ కోఆర్డినేషన్‌తో పనిచేయాలి. ఈ రెండు డిపార్ట్‌మెంట్స్‌ను కోఆర్డినేట్ చేసి వన రక్షణ సమితి ద్వారా ప్రభుత్వం ఆశించిన ఫలితాలు పొందాలని కోరుతున్నాను. అక్కడ వున్న ఆఫీసర్లు యింకా పాతపోకడలతోనే వున్నారు. వారికి క్రొత్త పోకడలను అలవాటు చేయవలసిన అవసరం వుంది. వారి సహకారం కూడా పూర్తిగా వుంటేనే ఈ పథకం సక్సెస్ అవుతుంది.

*డాక్టర్ ఎన్. జనార్ధనరెడ్డి:-* అధ్యక్షా, గౌరవ సభ్యులు హనుమంతరావు గారు చెప్పింది నోట్ చేసుకున్నాము. నూజివీడు, మైలవరం మొదలగు చోట్ల జి.ఎం.ఎఫ్. ఏర్పాటు చేయడం జరిగింది. చెట్లు నాటడానికి ఫండ్స్ వున్నాయని చెబుతున్నారు. సమగ్ర విచారణ జరిపించవలసిందిగా కోరతాము. వనరక్షణ సమితులను పిటిషన్స్ తీసుకొని ఏర్పాటు చేశారని చెబుతున్నారు. విచారణ చేసి సరియగు విధానంలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. తప్పు చేసిన ఆఫీసర్స్ మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

# అర్జీల సమర్పణ

శ్రీ జి. దేముడు (చింతపల్లి):- అధ్యక్షా, విశాఖపట్నం జిల్లా కొయ్యూరు మొదలైన ప్రాంతాలలోని గిరిజనులు త్రాగునీరు లేక బాధపడుతున్నారు. ఈ విషయంలో ఆరోగ్య శాఖ మంత్రిగారు తగు చర్యలు తీసుకోవాలి. తక్షణమే మంచినీటి బోర్‌వెల్స్ వేసి గిరిజనులను కాపాడాలని కోరుతున్నాను.

**(పిటిషన్‌ను గౌరవ ఉపసభాపతికి అందజేసిరి)**

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, విజయవాడ నగరంలో వున్న పాయకరావు పేటలో ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వారికి కేటాయించిన ప్లాట్స్ విషయంలో విజయవాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వారు ఎగ్రిమెంట్‌కు విరుద్ధంగా రూ. 6,500/- కట్టాలనే నిబంధన పెట్టారు. ఆ కారణంగా ఈ యిష్యూ పెండింగ్‌లో వుంది. అక్కడ యిబ్బందికరమైన పరిస్థితి వుంది. ఎగ్రిమెంట్ ప్రకారం జర్నలిస్ట్స్‌కు ఎల్.ఐ.జి. హౌసింగ్ స్కీము క్రింద కేటాయింపులు జరపవలసిందిగా కోరుతూ పిటిషన్‌ను పంపుతున్నాము.

**(పిటిషన్‌ను గౌరవ ఉపసభాపతికి అందజేసిరి)**

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- అధ్యక్షా, నల్లగొండలోని డి.ఎం.హెచ్.ఎస్. లోని మెడికల్ ఆఫీసర్స్, టెక్నీషియన్స్ తన స్కేల్సు విషయంలో పెట్టుకున్న పిటిషన్‌ను తమకు పంపుతున్నాము.

**(పిటిషన్‌ను గౌరవ ఉపసభాపతికి పంపడం జరిగింది)**

# సభా కార్యక్రమం

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నేను తమకు శాసనసభ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన పిటిషన్‌ను యివ్వడం జరిగింది. నీటి తీరువా అనేది ప్రభుత్వ బడ్జెటులో వుందా, లేదా? నీటి తీరువా ఛార్జెస్ ఈనాడు రైతుల మీద విధించిన సందర్భం వుందా లేదా అనేది ఈనాడు స్పష్టం కావలసిన అవసరం వుంది. నిన్న ముఖ్యమంత్రి గారు శాసనసభలో ప్రకటన చేశారు. నీటితీరువా తగ్గించినట్లు ప్రకటన చేయడం జరిగింది. నేను ముఖ్యమంత్రిగారి మీద, అశోక గజపతిరాజు గారి పైన సభా హక్కుల ఉల్లంఘన నోటీసు యివ్వడం జరిగింది. రాష్ట్ర శాసనసభలో బడ్జెటును ప్రవేశపెట్టి, ఆ బడ్జెటులో వనరుల సమీకరణకు సంబంధించిన అంశంలో నీటితీరువా వున్నట్లు చెప్పారు. ఇదే శాసనసభలో నీటితీరువా లేనే లేదని, చట్టం వచ్చిన తరువాత నీటితీరువా వసూలు వుంటుందని అంటూ, లేని నీటితీరువాను తగ్గించినట్లు ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్ యివ్వడం అనేది శాసనసభను అపహాస్యం పాలు చేయడమే కాకుండా శాసనసభా హక్కులను కూడా ఉల్లంఘించినట్లు అవుతుంది. దాన్ని ప్రివిలేజెస్ కమిటీకి రిఫర్ చేయవలసిందిగా కోరుతున్నాను. వారు ఎన్నికల నియమావళిని కూడా అతిక్రమించారు. శాసనసభ బైట అతిక్రమించడం వేరు. శాసనసభలో కూడా ఎన్నికల నియమావళిని అతిక్రమించడం జరుగుతోంది. ప్రజలను

ప్రలోభపెట్టే విధంగా రాష్ట్ర శాసనసభలో స్టేట్‌మెంట్ యిస్తే ఎలా? గౌరవ సభాపతి గారి సమక్షంలోనే ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారు. దీనికి కూడా అతీ గతీ లేకపోతే కష్టం. నీటి తీరువాకు సంబంధించి, విద్యుత్ ఛార్జెస్ గురించి, నేత కార్మికులకు సంబంధించి, యింకా అనేక అంశాలకు సంబంధించి రాష్ట్ర శాసనసభలో ప్రకటనలు చేశారు, వారిని ప్లీజ్ చేసే ప్రయత్నం చేశారు. నీటితీరువాకు సంబంధించి బడ్జెటులో చూపించారు. బడ్జెటు తారుమారు అయింది.

10.50 ఉ. అధ్యక్షా, ఒకసారి శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత, మళ్లీ దానిని మార్చి, తగ్గిస్తూ చెప్పడం దానికి అతీగతి లేదు. మళ్లీ ఇంకొక బడ్జెట్ ప్రవేశపెట్టవలసిన పరిస్థితి వచ్చింది. కాబట్టి నేను మనవి చేసేదేమిటంటే, సభా హక్కులకు సంబంధించి నేను ముఖ్యమంత్రిగారి మీద, అశోక్ గజపతిరాజు గారి మీద ఇచ్చిన సభా హక్కుల ఉల్లంఘన నోటీసు మీద మీరు స్పష్టమైన రూలింగ్ ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

*శ్రీ పి. అశోక్ గజపతిరాజు:-* అధ్యక్షా, సభా హక్కులను ఉల్లంఘించారా లేదా అనే విషయం మీకు సంబంధించినది. ప్రభుత్వానికి సంబంధం లేదు. అయితే విషయం ఏమిటంటో, నేను బడ్జెట్ స్పీచ్‌లో నీటితీరువా గురించ చెప్పడం జరిగింది, దానికి రెవెన్యూ కూడా చెప్పడం జరిగింది. బిల్ వచ్చే వరకు ప్రభుత్వం చట్టరీత్యానే వసూలు చేయగల్గుతాం. ఈ ప్రభుత్వం ఏ చట్టాన్ని ఉల్లంఘించలేదు. If there is still time. Once that thing comes into effect then only we will be able to levy this as per the law. అందుకోసం టైమ్ వుంది, మనమందరం కలిసికట్టుగా ఆలోచించుకోవచ్చు అని మీ అందరికి నేను మనవి చేస్తున్నాను. రెండవ విషయం ఏమిటంటే...

*శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:-* మేము కన్విన్స్ అయ్యాం గాని...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

*శ్రీ పి. అశోక్ గజపతిరాజు:-* రెండవ విషయం ఏమిటంటే, గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా అదే మాట సభలో చెప్పడం జరిగింది. తరువాత ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ కూడా ఇవ్వడం జరిగింది. అయితే ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటంటే, ఒక రీజనబుల్ రేటు ఫిక్స్ చేసి, దానిని రైతుల నుంచి వసూలు చేస్తే, ఆ డబ్బుని కెనాల్స్ మెయింటెనెన్స్ కొరకు రైతులకే ఇవ్వాలని.

తరువాత ప్రివిలేజ్ విషయానికి వస్తే, Sir, it is for you to examine, and regarding the election aspect it is for the Election Commission to examine. I am just setting the records straight. This Government had violated nothing. అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(శ్రీ జి. అప్పల సూర్యనారాయణ అధ్యక్ష స్థానంలో వున్నారు)

*శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:-* ఒక నిమిషం సార్... నేను ఎక్కువ సమయం తీసుకోను. నీటి తీరువాకు సంబంధించి బడ్జెట్‌లో మెన్షన్ వున్నప్పటికీ, అది చట్టంగా

రూపొందించిన తరువాతనే నీటితీరువాను వసూలు చేస్తామని చెప్పారు. అధ్యక్షా, నీటితీరువా గురించి ముఖ్యమంత్రిగారు ఎందుకు ప్రకటన చేయవలసి వచ్చింది? లేని నీటితీరువాను తగ్గించడం ఏమిటి? లేని చట్టాన్ని గురించి ఎలా చెపుతారు? ఏదైనా ఒకటి సరిగా వుండాలి. మీ ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వాన్ని వుపయోగిస్తాను అంటే ఎట్లా?

ఛైర్మన్:- మీరు మెన్షన్ చేశారు. If you will already referred that one. The Chair will examine the issue.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, దుగ్గివల్లి గ్రామంలో ఒక రెవిన్యూ విలేజ్ వుండగా, ఇంకొక రెవిన్యూ డివిజన్‌ను సృష్టించి, సంవత్సరం మధ్యలోనే ఒక కల్లు దుకాణం అలాట్ చేయడం జరిగింది. చట్టానికి వ్యతిరేకంగా, ఉద్దేశ్యపూర్వకంగా మంత్రి చేశారని హైకోర్టు జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. అప్పుడు వున్న మంత్రిగారి మీద హైకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

స్పెషల్ మెన్షన్ పర్మిషన్ తీసుకొని చెపుతున్నాను. స్పీకర్ పర్మిషన్ తీసుకొనే చెపుతున్నాను.

(శ్రీ డివి శివరాం నుంచి అంతరాయం)

సార్ సి.ఎం. గారే హౌస్‌లో చెప్పారు. జడ్జిమెంట్ రాగానే స్టేట్‌మెంట్ ఇస్తానని చెప్పారు. మేము మా పార్టీ తరపున మంత్రి రాజీనామా చేయాలని, లేదా అయన్ని మంత్రి పదవి నుంచి తొలగించాలని ఆనాడు చెప్పడం జరిగింది.

(అంతరాయం)

ఇప్పుడు జడ్జిమెంట్ వచ్చింది. వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు ఏమి తీసుకొన్నారో చెప్పమనండి. సార్ ఇది ఇంపార్టెంట్...

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కూర్చుంటే చెపుతాను. తమరి అనుమతితో స్పెషల్ మెన్షన్ క్రింద వారు చెపుతున్నారు. గతంలో రెయిజ్ చేసిన అంశాన్ని మళ్లీ రిపీట్ చేయడం జరిగింది. అయన అప్పుడు ఏమి డిమాండ్ చేశారో చెప్పడం జరిగింది. ఆనాడు గౌరవ ముఖ్యమంత్రిగారు ఇక్కడ గౌరవ సభ్యులకు చెప్పిందేమిటంటే, జడ్జిమెంట్ వచ్చిన తరువాత దానిని పరిశీలిస్తాము, జడ్జిమెంట్‌లోని అంశాలను బట్టి ఒక నిర్ణయం తీసుకొంటామని చెప్పారు. దాంట్లో ఏమాత్రం మార్పు లేదు అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సార్... ముఖ్యమంత్రిగారు...

Dr. D.Sivaram (Kandukur):- Sir, they are obstructing the Business. They are misleading the House. ఇలా వారిని మాట్లాడిస్తే ఎట్లా?

ఛైర్మన్:- స్పెషల్ మెన్షన్ [illegible]

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సార్ లీడర్ ఆఫ్ ది హౌస్ మంత్రిపైన హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ కాపీ వచ్చిన తరువాత స్టేట్‌మెంట్ చేస్తానన్నారు. అట్లాగే సంబంధిత మంత్రిగారు ప్రకటన చేశారు. ముఖ్యమంత్రిగారు స్పందిస్తూ, హౌస్‌కు సమ్మతం కల్గించే విధంగా అన్నారు. సార్ ఇది రాష్ట్రానికి సంబంధించినది. రాష్ట్ర ప్రజలకు సంబంధించినది. కాబట్టి ప్రభుత్వంపైన బాధ్యత వుంది.

(శ్రీ పి. కృష్ణయాదవ్ నుంచి అంతరాయం)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- సార్... జడ్జిమెంట్ కాపీ వచ్చిందో లేదో చెప్పమనండి. ప్రభుత్వం తలచుకొంటే, ఒక నిమిషంలో తెప్పించుకోవచ్చు. అసలు కాపీ వచ్చిందా, లేదా?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- ఆరోజే గౌరవ ముఖ్యమంత్రిగారు తమరి ద్వారా గౌరవ సభ్యులకు స్పష్టం చెప్పారు. ఏమి చెప్పారంటే మాకు జడ్జిమెంట్ కాపీ రాగానే నేను స్టేట్‌మెంట్ చేస్తాను మరియు ఫ్లోర్ లీడర్స్‌ను కూడా పిలిచి మాట్లాడుతామన్నారు. ఇప్పుడు వారు (కాంగ్రెస్) ఆవిధంగా డిమాండ్ చేస్తే, అది వారి ఇష్టం. తమరు చెప్పినట్లు కాపీ రాగానే ఇంకొకసారి సభలో చెపుతాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- జడ్జిమెంట్‌ను రివ్యూ చేసినట్లు పేపర్లో వచ్చింది. దాని మీద మీరు ఏమి చర్య తీసుకొంటున్నారు?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- నేను మనవి చేసేదేమిటంటే, జడ్జిమెంట్ కాపీ రాగానే స్టేట్‌మెంట్ చేసి, మీతో ఇంటర్-యాక్ట్ అయి ఒక నిర్ణయం తీసుకొంటామని ముఖ్యమంత్రిగారు అన్నారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఇప్పుడు వచ్చిందా, రాలేదా? రాలేదంటే చెప్పండి, సార్ మేము కూర్చొంటాం.

11.00 ఉ. శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఈ జడ్జిమెంటు పూర్తిగా చూసేక తప్పకుండా యాక్షను తీసుకుంటామని అన్నారు. జడ్జిమెంటు మాకు వచ్చింది. ముఖ్యమంత్రిగారి వద్ద సంబంధిత అధికారులున్నారు, వారు ఈ జడ్జిమెంటు కాపీ తెప్పించుకునే అవకాశం వారికుంది. జడ్జిమెంటు వచ్చింది కనుక ముఖ్యమంత్రిగారు వెంటనే ఒక ప్రకటన చేయాల్సిన అవసరం వుంది. జడ్జిగారు చాలా వివరంగా అభిశంసిస్తూ అనేక సందర్భాలలో చెప్పడం జరిగింది. అభిశంసించడం జరిగింది. ఫ్లోరు లీడర్సుతో దీనికి మీటింగు అవసరం లేదు. ముఖ్యమంత్రి గారు ఒక స్పష్టమైన ప్రకటన చేయాలి.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- జడ్జిమెంటు కాపీ రాగానే మిమ్ములను పిలిచి మాట్లాడి ఒక నిర్ణయం తీసుకుంటామని హౌస్‌లో ప్రకటించడం జరిగింది. Sir, we are awaiting the copy of the Judgement. The moment we receive the copy we will come before the House and inform about our action. Sir, you know, we can not hush up these things. You know the difficulties involved in that. In the meanwhile, if they got a certified copy with

them, I request them to make the same available to the Government, instead of wasting the time of the House.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* అల్మట్టి డ్యాం విషయంలో కూడా మేమే జడ్జిమెంటు కాపీ యిచ్చాం. దీనికి కూడా కాపీ యివ్వమంటే యిస్తాం. మీటింగు పెట్టండి. యాక్షను తీసుకోండి.

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* మీ దగ్గర నిజాయితీ వుంటే దీనిలో ఏమి లేదో చెప్పండి. మూడు రోజులైనా కూడా ప్రభుత్వానికి అధికారులుండి కూడా కాపీ రాలేదా?

*ఛైర్మన్:-* స్పెషల్ మెన్షన్ అన్నారు. అవకాశం యిచ్చాను.

*శ్రీ పి. అశోక్ గజపతిరాజు:-* దయచేసి నన్ను మాట్లాడనివ్వండి.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* అవాస్తవాలు మాట్లాడుతున్నారు, జడ్జిగారు మంత్రిగారిపైన తప్పు పట్టారు. లంచాలు తీసుకుని ట్రాన్స్ఫర్సు చేస్తున్నారని లోకాయుక్తలో కూడా ఆరోపణలున్నాయి.

*ఛైర్మన్:-* స్పెషల్ మెన్షన్‌కి అవకాశం యిచ్చాను. మీరు చేశారు.

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* వాస్తవలు దాస్తున్నారు.

*శ్రీ పి. అశోక్ గజపతిరాజు:-* వాస్తవాలు దాచడం లేదు అధ్యక్షా. ఆ అవసరమూ లేదు. ఇన్‌క్లినేషను అంతకన్నా లేదు. హైకోర్టు జడ్జిమెంటు యిచ్చినపుడు ఒక పద్ధతి వుంది. జడ్జిమెంటు వచ్చాక ఒక సర్టిఫైడు కాపీ గవర్నమెంటుకు యిస్తారు. అది రాగానే యాక్షను తీసుకుంటామని అన్నాం. గౌరవ సభ్యుల వద్ద సర్టిఫైడ్ కాపీ వుంటే పంపించండి. గౌరవ సభ్యులందరికీ మనవి చేసేది, ఈ ప్రభుత్వానికి ఎవరినీ ప్రొటెక్టు చేయాల్సిన అవసరం, అవశ్యకత లేదు, కరప్షనును రక్షించాల్సిన అవసరం లేదు. We will act on that. We will not encourage the corruption as you did when you were in Government. That much assurance we can give to this august House. But straightaway your demand is not acceptable on the face of it. అది ముఖ్యమంత్రి గారు స్పష్టంగా ఆరోజు చెప్పారు. We are here to solve the problems of the people.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* కాపీ యిస్తాం సార్. ముందు మైకివ్వండి.

*ఛైర్మన్:-* అవకాశం యిచ్చాను. ప్లీజ్ కోఆపరేట్.

*శ్రీ కె. విద్యాధరరావు:-* సర్టిఫైడ్ కాపీ పంపించమనండి. దానికి మైకు ఎందుకు?

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* మా ఆర్గ్యుమెంటు చెప్పనివ్వండి.

**Chairman:-** Please take your seat. Sufficient discussion is over.

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* ఒక సమస్య లేవనెత్తాం. మా అభిప్రాయం చెప్పనివ్వకపోతే అది మంచిది కాదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మైకు యివ్వండి.

(అంతరాయం)

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, తమరు దయతో స్పెషల్ మెన్షన్‌కి గౌరవ సభ్యులకు అవకాశం కల్పించారు. వారు స్పెషల్ మెన్షన్ చేశారు. తర్వాత ప్రభుత్వం తరపున మేము మీ ద్వారా స్పందించాము. ఇంకా ఆ స్పెషల్ మెన్షన్‌నే లాగుతూ, మిగతా బిజినెస్ చేయకపోతే యిది చాలా అన్యాయం. దయచేసి దీనిని యింక ముగించి వేరే బిజినెస్‌కు పోదాం. ప్రజల సమస్యలు పరిష్కరించవలసినవి వున్నాయి. We are here to solve the problems of the people.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్. పాయింటాఫ్ ఆర్డర్ లేవనెత్తడానికి యింతకంటే మంచి సందర్భం మరొకటి వుండదు. అజెండాకు భిన్నంగా ఈరోజు చర్చలు వచ్చాయి. నాకు అభ్యంతరం లేదు. సానుకూలంగా వున్నాం. ముఖ్యమంత్రిగారు, తదితర సంబంధిత ఉన్నతాధికారులు కలిసి తగు చర్యలు తీసుకోవాలని జడ్జిమెంటులోనే వుంది. ముఖ్యమంత్రి గారు అంగీకరించారు. ఈ విషయమై అశోకగజపతిరాజు గారు కాపీ రాలేదని అంటున్నారు. వీరికి (ప్రతిపక్షాల
11.10 ఉ. సభ్యులనుద్దేశించి) వచ్చిన కాపీ కార్బను కాపీ. దీనిని ముఖ్యమంత్రి గారు చదువుకోవచ్చు కాని ఒక నిర్ణయం తీసుకునే ముందు సర్టిఫైడు కాపీని ప్రభుత్వం సంపాదించుకోవాలి. ఈవేళ కాకపోతే రేపో ఎల్లుండో వారికి వస్తుంది. అప్పుడు ముఖ్యమంత్రిగారు చర్చించారా లేదా అని అడగవచ్చు. దీనిపై వారు సమయాన్ని వృథాచేయడం న్యాయం కాదు. దీనిని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత తమరి మీద వుంది. అధ్యక్షులవారు ఖచ్చితంగా సమయాన్ని పాటించే ఏర్పాటు చేయాలి. అది తమరు తప్ప వేరెవరూ చేయలేరని చెబుతున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- తమరు ఆ స్థానంలో కూర్చున్నారు. మా అభిప్రాయం అవసరం లేదని అనుకొంటే మీ ఇష్టం. ఈ శాసనసభలో అవినీతి ప్రస్తావన వస్తే అది మొత్తం ఈ హౌస్‌కు సంబంధించింది. మా ఒక్కరికే సంబంధించింది కాదు. ఒక ప్రభుత్వాన్ని తప్పు పట్టింది. ఒక మంత్రిని తప్పు పట్టింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- చెప్పి కూర్చుంటాము. మైక్ ఇవ్వండి. అధ్యక్షా, ఈ కల్లు దుకాణాలపైన ఇంతకు ముందే హైకోర్టు మంత్రిగారిని తప్పు పట్టడం జరిగింది. మంత్రిగారు...

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తామని అన్నారు. ఎప్పుడు ఇస్తున్నారో చెప్పమనండి. జడ్జిమెంటు ఎప్పుడు తెప్పించుకొంటారు?

(అంతరాయం)

మాట్లాడుతుంటే మైక్ కట్ చేస్తే ఎట్లా సార్ మరి?

(అంతరాయం)

ఛైర్మన్:- నా పర్మిషన్ లేకుండా ఎవరు మాట్లాడినా అది రికార్డులోకి పోదు. దయచేసి కోఆపరేట్ చేయండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

(అంతరాయం)

క్లారిఫికేషన్ అడుగుతాము. ఏమీ లేదు సార్.

శ్రీ ఎం. ఆంజనేయులు (పెందుర్తి):- అధ్యక్షా, తమ ద్వారా...

శ్రీ ఎం. కోదండరెడ్డి:- హౌస్ సమయం వ్యర్థం చేయడం మా ఉద్దేశ్యం కాదు సార్. సహకరించడానికే సూచన చేస్తున్నాము.

ఛైర్మన్:- డిస్కషన్ లేదండీ. స్పెషల్ మెనషన్ చేశారు. ఐపోయింది.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సూచన మాత్రమే. మేము సూచన చేస్తున్నాము సార్.

(అంతరాయం)

ఛైర్మన్:- ప్లీజ్ కోఆపరేట్ చేయండి. మీకు అవకాశం ఇచ్చాను. మీరు మెన్షన్ చేశారు. ఇప్పుడు వేరే బిజినెస్‌కు వెళ్లవలసి వుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మేము సూచన చేస్తుంటే కూడా మీరు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా సార్.

శ్రీ ఎం. ఆంజనేయులు:- అధ్యక్షా, వాళ్లను ముందు సీట్లలో కూర్చోబెట్టండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు: మా నిర్ణయం చెబుతాను సార్.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, తమ ద్వారా గౌరవ శాసనసభ్యులకు నా మనవి ఏమిటంటే చాలా సమయం వేస్ట్ అయింది. చాలా ఇంపార్టెంట్ బిజినెస్ వుంది. దయచేసి ఆ బిజినెస్‌కు వెళ్లేందుకు సహకరించవలసిందిగా తమ ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాము. సమయం వృధా చేయడం మంచిది కాదనీ, దయచేసి సహకరించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాము.

(అంతరాయం)

ఛైర్మన్:- కూర్చోండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- కూర్చుంటాము కానీ చెప్పనివ్వండి.

ఛైర్మన్:- స్పెషల్ మెన్షన్ చేశారు. ఇక కూర్చోండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, దయచేసి...

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సూచన చేస్తామని అంటే మాకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా? శాసనసభ వ్యవహారాలు జరగాలి, అందుకు మేము సూచన చేస్తాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా... అధ్యక్షా...

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మేము కూడా మీతో సహకరించడానికి సూచన చేయుదలచుకొన్నాము. శాసనసభ వ్యవహారలు జరగాలి. మీకు సూచన చేయదలచుకొన్నాము. మీరు అవకాశం ఇవ్వండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- నాకు అవకాశం ఇవ్వండి సార్. ఇది...

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అదివరకు గౌరవ సభ్యులతో మాట్లాడాము. సభా నాయకుడు కూడా చెప్పారు. చాలా సీరియస్ విషయం. హైకోర్టు జడ్జిమెంటు రావడం వలన అందులో భాగంగానే ముఖ్యమంత్రిగారు సంబంధిత వాళ్లను, అవసరం అనుకొంటే ప్రతిపక్షాల సలహా తీసుకోవచ్చు. తగిన నిర్ణయం ముఖ్యమంత్రిగారు తీసుకొంటారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఎన్నిరోజులు పడుతుంది జడ్జిమెంట్ రావడానికి. అధికారంలో మీరే వున్నారు. ఏమి మాట్లాడుతున్నారు?

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మీరు ఛైర్‌లో కూర్చున్నారు. మేము సూచన చేస్తామంటే వినకపోతే ఎట్లా? మా సూచన వినకుంటే ఎట్లా? మీకు సహకరించడానికే చెబుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇంకొకరు మాట్లాడకుండా సహకరిస్తున్నారా సార్.

(అంతరాయం)

40 ఏండ్లు రాజ్యం ఏలారు. ఏమి చేశారు మీరు?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, పూర్తికానివ్వండి.

(అంతరాయం)

11.20 ఉ. అధ్యక్షా, పూర్తికానివ్వండి... గౌరవ ప్రతిపక్ష నాయకులకు నా మనవి...

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

తమరిద్వారా గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకులకు నా వినయపూర్వకమైన మనవి ఏమిటంటే – ప్రతిపక్ష పాత్ర, ప్రధాన ప్రతిపక్షం, ప్రతిపక్షం మొత్తంగా మేము కూడా బాధ్యతలు నిర్వహించి ఈనాటికి అనేక దశాబ్దాల అనుభవంతో వున్నాం. ప్రతిపక్ష పార్టీ సోదర ప్రతిపక్ష పార్టీల యొక్క సహాయం తీసుకుని, వారి అభిప్రాయాలను కూడా గౌరవించి సూచుకుమ్మడిగా, ఐక్యంగా వ్యవహరించే పద్ధతి కూడా వుంది. మేము అనేక సందర్భాలలో అనేక ప్రజా సంబంధిత విషయాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం, అశ్రద్ధచేస్తూ వుంటే, అందరూ ఐక్యంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాము, పోరాడుతాము. అందులో సందేహం లేదు. అటువంటప్పుడు

నా మనవి ప్రతిపక్ష నాయకులకు – ఇవి అసాధారణమే కాని – మంత్రిగారికి మనవి చేసినట్లు, ముఖ్యమంత్రి గారికి మనవి చేసినట్లు, ప్రతిపక్ష నాయకులకు కూడా మనవి చేస్తున్నాను. దయచేసి మమ్మల్ని అర్థం చేసుకోండి. ఈ సభా సమయం ఒక్కొక్క క్షణమూ, బడ్జెట్‌పైన కాని, ఇతర సబ్జెక్టులపైన కాని, అత్యంత విలువైనది. ఇప్పటికిప్పుడు ఆకాశం ఊడిపడలేదు ఇంత అల్లరి చేయడానికి. దయచేసి ఈ సబ్జెక్టు దాచుకుందాం. ముఖ్యమంత్రిగారు రేపో, ఎల్లుండో సమాధానం ఇవ్వకపోతే మళ్లీ లేవదీద్దాం. మీ ప్రక్కన మేము కూడా వుంటాం. ఈ అంశంపైన చర్చ ఇంతటితో సమాప్తం చేయండి. మీరు కంట్రోల్ చేయలేకపోతే విరామం ఇవ్వండి. ఎడ్జర్న్ చేయండి. మీకు చాతకాకపోతే అని అంటే... మమ్మల్ని క్షమించండి. మిమ్మల్ని అనడం లేదు. అధ్యక్ష స్థానం కంట్రోల్ చేయలేని దుస్థితి వస్తే సభను ఎడ్జర్న్ చేయండి కాని చర్చ అక్కరలేదని మనవి చేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

*ఛైర్మన్:–* దీని మీద చర్చ అక్కరలేదు.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:–* రాజేశ్వరరావుగారు చెప్పినదానిమీద ఒకమాట చెబుతాను.

(తిరిగి అంతరాయం)

*ఛైర్మన్:–* మీకు తప్పకుండా అవకాశం ఇస్తాను. ఆ సబ్జెక్టు ఎండ్ అయిపోయింది.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

*శ్రీ బి. వెంకటేశ్వరరావు:–* అధ్యక్షా

(అంతరాయం)

ఏమండీ కోదండరెడ్డిగారూ, మీరు మాట్లాడరు, మమ్మల్ని మాట్లాడనివ్వరు...

(అంతరాయం)

గౌరవ ప్రతిపక్ష సభ్యులు, సీనియర్ మెంబర్ రాజేశ్వరరావుగారు చాలా వివరంగా చెప్పారు. ప్రధాన ప్రతిపక్షంతో పాటు ఎడ్జర్న్‌మెంటం మోషన్ ఇచ్చిన వారిలో నేను కూడా ఒకడిని. నిన్న చర్చ జరిగిన సందర్భంలో చాలా స్పష్టంగా ముఖ్యమంత్రిగారు "నేను పరిశీలించి, సభ్యులు చేసిన సూచన ప్రకారం, ఆ జడ్జిమెంట్ కాపీని పరిశీలించిన తరువాత నేను యాక్షన్ తీసుకుంటానని" చెప్పారు. జడ్జిమెంటు కాపీ మీ దగ్గర వున్నా అది వేలిడ్ కాదు. సర్టిఫైడ్ కాపీ మీరు ఇవ్వలేరు. అది రాకుండా ఏ ప్రభుత్వం ఆ పని చేయలేదు. వారు కూడా చేయలేరు. అందుకని, మీకు ఎంత ఆందోళన వుందో, మాకు కూడా అంతే ఆందోళన వుంది. మీరు మమ్మల్ని శాసిస్తున్నారా? ఇది చాలా అమూల్యమైన సమయం. దాదాపు డిమాండ్ల మీద మనం వెనుకబడి వున్నాం. డిమాండ్ల మీద మాట్లాడవచ్చు. ఏరోజుకారోజు 304లు వాయిదా వేయబడుతున్నాయి. ఇతర సభ్యుల యొక్క కాలాన్ని హరించడం మంచిది కాదు. మీరు ఎల్లా ప్రతిపక్షమో, మేము కూడా ప్రతిపక్షమే. మీ హక్కులు హరిస్తున్నామంటారే, మా హక్కులు హరించడంలేదా? నిన్న వాయిదా వేయబడింది. మేము జడ్జిమెంట్

కాపీ రాగానే యాక్షన్ తీసుకుంటామని చెప్పారు. అందుకని, దయచేసి చర్చ జరగడానికి వీలు లేదు. మీరు సభను కంట్రోలు చేయలేని పరిస్థితుల్లో వాయిదా అయినా వేయండి కాని ఈరకమైన చర్చ మంచిది కాదు. ఈ రకంగా ఇతరుల యొక్క హక్కులు హరించడం భావ్యం కాదని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

*శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-* మీరు ఎన్నో సందర్భాలలో నన్ను లేవమంటే లేచాను, ఆ తరువాత కూర్చున్నాను. మీరు నోటితో ఫలానా వ్యక్తి అని చెబితే బాగుంటుంది. మీరు వారి వైపు చెయ్యి చూపిస్తున్నారు. మా వైపు చెయ్యి చూపిస్తున్నారు. వారితో మేము తగవులాడే పరిస్థితి వస్తోంది. గౌరవ జనార్దనరెడ్డిగారి మీద వ్యక్తిగతమైన కోపమేమీ లేదు. జడ్జిమెంట్ కాపీ గురించి మొన్న మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు జడ్జిమెంట్ కాపీ వచ్చింది. ఆ కాపీ సర్టిఫైడ్ కాపీ కాదు. సర్టిఫైడ్ కాపీ కాదు కాబట్టి దానికి మనం 'క్రెడెన్స్' ఇవ్వవలసిన అవసరం లేదని చెబుతున్నారు. ఇది ఓపెన్ కోర్టులో చెప్పబడిన తీర్పు. నిండు న్యాయస్థానంలో చెప్పబడిన తీర్పు పేపర్లన్నిటిలోనూ వచ్చింది. అందులో చాలా స్పష్టంగా మంత్రిగారిని, కార్యదర్శి గారిని అభిశంసించడం జరిగింది. దాని సాంద్రత ఎంతో చూసుకోవాలంటే, జడ్జిమెంట్‌లో చూసుకోవచ్చు. నేరం జరిగిందా లేదా అనే విషయం...

(అంతరాయం)

*ఛైర్మన్:-* మీరు ఒక అడ్వొకేట్‌గా వుంటూ, ఎప్పుడైనా జడ్జిమెంట్ చూడకుండా నిర్ణయం తీసుకుంటారా?

*శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-* నిండు న్యాయస్థానంలో ఇచ్చిన తీర్పుకు ప్రాధాన్యత వుంటుంది. అందులో నేరం అనేది చెప్పబడింది. నేరం ఏమేరకు జరిగింది, దాని సాంద్రత ఎంతో తెలుసుకోవాలంటే జడ్జిమెంట్ కాపీ చూడవచ్చు. సర్టిఫైడ్ కాపీ తెప్పించుకోవాలంటే ప్రభుత్వానికి ఒక సంవత్సరం కూడా పట్టవచ్చు. ఏదిఏమైనా ఒక కేసులో ఒకరు నేరస్థుడని రుజువైతే వెంటనే సంకెళ్ళు తగిలిస్తారు కాని, జడ్జిమెంట్ అంతా చూసిన తరువాత సంకెళ్ళు తగిలిస్తామని పోస్ట్‌పోన్ చెయ్యరు.

**Chairman:-** Without receiving the certified copy how the Government say something on that?

(అంతరాయం)

*శ్రీ వి. వెంకటేశ్వరరావు:-* నిన్న గౌరవ సభ్యులు అంగీకరించారు.

*ఛైర్మన్:* టైమ్ వృథా చేయవద్దు.

*శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-* నేను ముగిస్తున్నాను...

(అంతరాయం)

నేను ముఖ్యమంత్రి గారికే ఒదిలిపెడుతున్నాను. కాబట్టి మీరు ఎంత త్వరగా తీసుకుంటారు? జడ్జిమెంట్ రాగానే మీరు చర్య తీసుకుంటామని అన్నారు. దాని గురించి ఒక స్టేట్‌మెంట్ రావాలి. ప్రతిపక్షాల గురించి...

(తీవ్ర అంతరాయం)

చైర్మన్:- ఈ సబ్జక్టు ఇంతటితో అయిపోయింది. ఆ తరువాత కూడా గవర్నమెంటు స్పష్టంగా చెప్పింది. జడ్జిమెంట్ కాపీ వచ్చిన తరువాత ప్రొసీడ్ అవుతామని లెజిస్లేటరీ అఫెయిర్స్ మినిస్టర్ గారు కూడా చెప్పారు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- ప్రతిపక్షాలన్నీ సమైక్యంగా వుండాలని, కొన్నిటిలో కాంప్రమైజ్ అయి ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టడంలో కాని - ఇటువంటి అంశాలలో చాలా కలసి వుండాలనే విషయం ఇంతకు ముందు పెద్దలు చెప్పారు. ప్రతిపక్షాలు అంటే ఏమిటి అంటే ప్రశాంతకాలు.

(తీవ్ర అంతరాయం)

పక్షపాత దృష్టితో వుంటూ, చర్చలు రానీయకపోతే, పక్షపాత వైఖరి అవలంభిస్తూ ఈ రాష్ట్ర ప్రజలు క్షమించరు. ప్రతిపక్షాలకు వున్న పవిత్రత కాని, గౌరవం కాని పోయే అవకాశం వుంది. ఈ అంశం మీద ప్రభుత్వం స్పందించకపోయినందుకు మా పార్టీ వాకౌట్ చేస్తోంది.

(బి.జె.పి. కి చెందిన సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా...

(అంతరాయం)

11.30 ఉ. **Chairman:-** Discussion on this has been over. The Minister is stating... జడ్జిమెంట్ కాపీ వచ్చిన తరువాత ప్రభుత్వం యాక్షన్ తీసుకుంటుందని అన్నారు. సభ టైమ్ చాలా విలువైనది. ఎంతో సొమ్ము ఖర్చుపెట్టి ఈ సభను నిర్వహిస్తున్నాం. ప్రభుత్వం చెప్పింది కదా?

(తిరిగి అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మేము మీరు సహకరించడానికి సూచన చేస్తాము.

(అంతరాయం)

చైర్మన్:- మీరు కోఆపరేట్ చేయకపోతే హౌస్‌ని రన్ చేయలేము. అందరూ కూర్చోండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- చైర్‌కి సహకరించడానికి, శాసనసభా వ్యవహారాలు సక్రమంగా జరగడానికే మేము సూచనలు చేస్తున్నాము. ఇప్పటికయినా అవకాశం ఇస్తారా?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- సహకరించినందుకు సంతోషం. ధన్యవాదాలు. ఇప్పుడు నిజంగానే సహకరించడం చూస్తున్నాము. సహకారం పేరుతో ఇతర సభ్యులకు బిజినెస్ రాకుండా చేయడం అంతకన్నా దారుణమైన అన్యాయం వుండదు. దయచేసి సహకరించండి. మనం ముందుకు వెళదాం. ప్రజల సమస్యలపైన స్పందిస్తూ సక్రమమైన

మార్గంలో నడుద్దాము. ఇప్పుడు మిత్రులు విద్యాసాగరరావు గారు అన్నారు. Judgment was dictated in the Open Court. ఇక్కడ శాసనసభ వ్యవహారాలు జరుగుతున్నప్పుడు పత్రికా ప్రతినిధులు దానిని రిపోర్టు చేస్తుంటారు. కనుక మనం అసలు ఏమి జరిగింది గతంలో అన్నది తెలుసుకోవాలంటే మనం జ్ఞాపకం చేసుకోవాలి. రికార్డులు పరిశీలిస్తాము. రికార్డులు ఆథంటిక్ డాక్యుమెంట్ అవుతుంది కనుక రికార్డులు పరిశీలిస్తాము. ఆథంటిక్ డాక్యుమెంట్ చాలా అవసరం. అనాథరైజ్డ్ డాక్యుమెంట్‌పైన ఏదయినా చర్య తీసుకుంటే ఎవరికి శ్రేయస్కరం కాదు. అందుకోసం నేను మనవి చేస్తున్నాను. మీవద్ద సర్టిఫైడ్ కాపీ వుంటే మాకు పంపించండి. మేము కూడా సర్టిఫైడ్ కాపీ కోసం ప్రయత్నం చేస్తున్నాము. అది దొరికిన వెంటనే చర్య తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ శాసనసభ్యులకు మనవి చేస్తున్నాను. నిన్న కూడా ఒక 304 పోస్ట్‌పోన్ చేశాము. ఒంగోలు జిల్లాలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు కాని మనం మాట్లాడలేకపోయాము. ఆ వైపు సహకారం దయచేసి మాకు అందించకండి. స్పందించే విధంగా సహకారాన్ని అందించమని తమరి ద్వారా నేను వారిని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాము.

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* మా సమయాన్ని కూడా వారే తీసుకున్నారు.

(అంతరాయం)

మా పార్టీ తరపున మేము చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాము. చైర్ ఆదేశాన్ని మేము గౌరవిస్తాము. శాసనసభ వ్యవహారాలు సక్రమంగా జరగడానికి మేము సహకారం చేయడానికి తయారుగా వున్నాము.

(అంతరాయం)

కాని ఆల్‌రెడీ ఇంతకు ముందే ఈ ప్రస్తావన శాసనసభలో వచ్చింది. శాసనసభలో ప్రస్తావన వచ్చినప్పుడు సంబంధిత మంత్రిగారు ఒక ప్రకటన చేశారు. రికార్డులోకి వచ్చింది. దానిపై స్పెసిఫిక్‌గా ముఖ్యమంత్రిగారు వివరణ ఇచ్చారు. కోర్టు తీర్పు నాకు అందగానే చేస్తాము అన్నారు.

*ఛైర్మన్:-* చేస్తామన్నారు కదా.

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* మమ్ములను చెప్పనివ్వండి. అది మూడు రోజులయింది. అయితే మేము ఈరోజు మా లీడర్ ఏమన్నారంటే అయ్యా మాకు ముఖ్యమంత్రి గారు వాగ్దానం చేశారు. ఈ శాసనసభలో ఆ తీర్పు వివరాలు మాకు చెబుతామన్నారు కాబట్టి, ప్రకటన చేస్తామన్నారు కాబట్టి చెప్పాలి. మంత్రిగారు రాజీనామా చేయాలా, లేకపోతే...

(అంతరాయం)

ఏవిధమైన చర్య తీసుకోవాలన్నది నేను నిర్ణయం చేస్తానన్నార-

(అంతరాయం)

నేను ఏమన్నానంటే ఈరోజు...

(అంతరాయం)

Chairman: Please co-operate with the Chair.

శ్రీ ఎం. ఆంజనేయులు:- కోదండరెడ్డిగారు వారు పెద్దవారు కూర్చోవడం చేయడం. నా పేరు పిలిచిన తరువాత కూడా నాకు అవకాశం ఇవ్వడంలేదు. ఇదేమి పద్ధతి?

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నేను పూర్తి చేస్తాను.

శ్రీ ఎం. ఆంజనేయులు:- దీనికి ఎక్కడో ఒక అంతం వుండాలి. నేను ఇప్పటికి 16 సార్లు లేచాను. కూర్చున్నాను. నన్ను మాట్లాడమని ఆదేశించిన తరువాత కూడా...

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నన్ను చెప్పనివ్వండి.

శ్రీ ఎం. ఆంజనేయులు:- కోదండరెడ్డిగారు ఇట్లా అడ్డువడుతుంటే ఎలా? సభా మర్యాద తెలుసా? వారు సీనియర్ సభ్యులు. సీనియర్ సభ్యుల నుంచి మేము ఏమి నేర్చుకోవాలో తెలియడంలేదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- గౌరవ శాసనసభా వ్యవహారాల మంత్రిగారు ప్రకటన చేశారు. మాకు సర్టిఫైడ్ కాపీ రాలేదు. రాగానే మేము ప్రకటన చేస్తామన్నారు. అయితే మేము ఏమి అన్నాము - సర్ మా దగ్గర వున్నది దానిని ఏమయినా పరిశీలన చేస్తారా, దానిని లెక్కలోకి తీసుకుంటారా అన్నాము. కాదన్నారు.

(అంతరాయం)

అన్నారు సర్. నన్ను పూర్తిగా చెప్పనివ్వండి.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- సర్టిఫైడ్ కాపీ వుంటే మాకు పంపించండి. సర్టిఫైడ్ కాపీ పంపించితే ఖచ్చితంగా పరిశీలిస్తాము. ఎందుకు తీసుకురాలేదని మా వారిని తిడతాము. మాకు సర్టిఫైడ్ కాపీ పంపిస్తే మేము తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. We will take action on the officers responsible on the basis of certified copy.

అధ్యక్షా, ఇక్కడ లిమిటెడ్ టైం వుంది.

(అంతరాయం)

గౌరవ శాసనసభ్యులు ఈ టైం వేస్ట్ చేయడం న్యాయం కాదు. కాబట్టి సర్టిఫైడ్ కాపీ వుంటే వెంటనే పంపించండి. ప్రభుత్వం తప్పకుండా యాక్షన్ తీసుకుంటుంది. ఒంగోలులో లక్షలాది మంది ప్రజలు నష్టపోతున్నారని సభ్యులు ఆందోళనగా వున్నారు. అవన్ని డిస్కస్ చేయాలి. ఈ సభా సమయం వృధా చేయడం మర్యాద కాదు. సర్టిఫైడ్ కాపీ వుంటే తమరి ద్వారా పంపించండి, సభా సమయాన్ని రక్షించి మిగతా వాటి మీద మాట్లాడే అవకాశం కలిగించండి. నేను వేడుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- కాపీ పంపించమన్నారు కదా, నేను మాట్లాడతాను.

(అంతరాయం)

ఛైర్మన్:- మీరు కోఆపరేట్ చేయకపోతే ఎలా? ప్లీజ్ కూర్చోండి.

శ్రీ ఎం. ఆంజనేయులు:- అధ్యక్షా,

శ్రీ జె. వెంకటరెడ్డి (మార్కాపురం):- మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మాకు చెప్పడానికి అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్:- టీ విరామం కొరకు 15 నిమిషాల పాటు సభను వాయిదా వేస్తున్నాను.

(టీ విరామం కొరకు సభను 11.40 గంటలకు 15 నిమిషాల సేపు వాయిదా వేయడమైనది)

(టీ విరామం తరువాత సభ ఉదయం 11.59 నిమిషాలకు తిరిగి సమావేశమైనది. శ్రీ జి. అప్పల సూర్యనారాయణ అధ్యక్ష స్థానంలో వున్నారు)

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- కూకట్‌పల్లిలో కల్లు దుకాణం మంజూరు విషయమై హైకోర్టు మంత్రిగార్ని తప్పుపట్టడం జరిగింది. ఈ విషయమై జడ్జిమెంట్ కాపీ తెప్పించుకొని చర్య తీసుకుంటామని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ఆ జడ్జిమెంట్ కాపీ వచ్చిందా? లేదా? మా దగ్గర సర్టిఫైడ్ కాపీ వుంది మీరు పరిశీలిస్తారా?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, జడ్జిమెంట్ కాపీ గురించి ప్రయత్నం చేస్తున్నాము. హైకోర్టు ఇచ్చిన వెంటనే ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వాగ్దానం ప్రకారం చెపుతారని మనవి చేస్తున్నాను. దయచేసి ఇతర కార్యక్రమాలను చేపట్టుకు వీలుగా అందరూ సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- సర్టిఫైడ్ కాపీ ఇతరులు మీకు తెచ్చి ఇస్తే యాక్షన్ తీసుకొంటారా?

**Sri P.Ashok Gajapathi Raju:-** The Government will take action as soon as the certified copy is available.

## విశాఖపట్టణంలోని కె. జి. హెచ్. హాస్పిటల్‌లో కన్యత్వపు పరీక్షలు చేసారనే విషయంలో కమిటీని ఏర్పాటుచేయుట గురించి.

12.00 మ.

శ్రీ ఎం. ఆంజనేయులు:- అధ్యక్షా, ఈ అంశం అత్యంత ప్రాముఖ్యతను కలిగి వున్నది. అందువలన ఈ విషయంలో నేను మరికొంతమంది అడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చాము. చనిపోయిన వారి కుటుంబాల తరపున, అనేక కష్టనష్టాలకు గురౌతున్న వేలాది మంది రోగుల తరపున, వారి ఆక్రందనను ఈ సభా దృష్టికి తీసుకురావాలన్న వుద్దేశ్యంతో ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్

యివ్వడం జరిగింది. అయితే తమరు దీనిని జీరో అవర్ తరువాత ప్రస్తావించమని చెప్పారు.

గత రెండు, మూడు రోజులలో కె. జి. హెచ్. హాస్పిటల్‌లోను, అక్కడవున్న ఇతర ప్రభుత్వ హాస్పటల్‌లోనూ డాక్టర్స్ సమ్మె చేస్తున్నారు. ఇప్పుడు వార్తాపత్రికలలో వస్తున్న వార్తల ప్రకారం, అధికారుల అంచనాల ప్రకారం అక్కడ వైద్య సదుపాయాలు లేకపోవడంతో నలుగురు వ్యక్తులు చనిపోయారు. పత్రికా వార్తల ప్రకారం ఏడుగురు చనిపోయారు. అది ఒక్క విశాఖపట్నం నగరంలో మాత్రమే. I feel that it would be better to recapitulate the developments chronologically in this regardto put ıh● recors straight.

ఎందుకంటే ఈ సమ్మె కారణంగా ఏర్పడుతున్న పరిస్థితులను గూర్చి ప్రభుత్వం యిదే శాసనసభలో చర్చించడం జరిగింది. ఆగస్టు నెలాఖరులో నర్సింగ్ కోర్సులో విద్యార్థులు చేరేప్పుడు వారికి జరిపే పరీక్షల గూర్చి పత్రికలలో వార్తలు వచ్చాయి. మహిళా సంఘాలు కూడా సమస్య వల్ల స్పందించడంతో సమస్య పోలీసుల దాకా వెళ్లింది. ప్రాథమిక దర్యాప్తు చేసిన తరువాత ప్రభుత్వం తరఫున అక్కడి జాయింట్ కలెక్టరు హైదరాబాద్ నుంచి ఇద్దరు డాక్టర్లను పంపి దర్యాప్తుచేయవలసిందిగా కోరడం జరిగింది. హైదరాబాదు నుంచి ఈ విషయంలో దర్యాప్తు నిమిత్తం ఇద్దరు డాక్టర్లు మొన్న 7వ తేదీన అక్కడికి వెళ్లి దర్యాప్తు చేశారు. రిపోర్టు 10వ తేదీకి వారు యివ్వడం జరిగింది. ఈ విషయం యిక్కడ 304 క్రింద చర్చకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. ఆ విద్యార్థులకు కన్యాత్వ పరీక్షలు చేసినట్లుగా నిర్ధారించబడడంతో ఆ డాక్టర్లను సస్పెండు చేయవలసిందిగా ప్రకటన చేశారు. అలాగే వైద్యశాఖా మంత్రిగారు ప్రకటన చేశారు. ప్రస్తుతం వున్న సమస్య ఏమిటంటే ప్రభుత్వం సకాలంలో స్పందించి చర్యలు తీసుకున్నా, ఆ దర్యాప్తు గూర్చి డాక్టర్స్ అసోసియేషన్ వారిలో అపోహలు, అపార్థాలు వచ్చాయి. మేము కూడా ఈ విషయంలో వేరే సీనియర్ ఆఫీసర్లను దర్యాప్తుకు పంపవలసిందిగా కోరాము. రిపోర్టులో ఏముందో తెలియదు. డాక్టర్స్ అసోసియేషన్ యిదంతా పబ్లిక్ ఇంట్రస్ట్ కోసమో, మరి దేనికోసమో చేయబడినట్లు, అందువల్ల దీనిని ఉపసంహరించుకోవాలనీ లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెను ఉధృతం చేస్తామనీ తెలిపారు. నేను ప్రభుత్వాన్ని తప్పుపట్టడంలేదు. ఈ విషయంపై ప్రిన్సిపల్ స్టాండ్ తీసుకోవాలి. డాక్టర్స్‌లో వచ్చిన అపోహలను, అపార్థాలను తొలగించేందుకు గాను, ఆ అసోసియేషన్ వారికి నచ్చచెప్పేందుకూ ప్రభుత్వం ప్రయత్నించాలి. ప్రజలను నష్టం జరిగే విధంగా ఇబ్బందులు కలిగించే పరిణామాలు జరుగుతున్నాయి. కనుక ఈ శాసనసభలో డాక్టర్స్‌కు విజ్ఞప్తిచేస్తూ, వారు సమ్మెను ఉపసంహరించుకునేల తీర్మానం చేయవలసిందిగా కోరుతున్నాను. అంతే గాకుండా ఉన్నతాధికారుల ద్వారా మరల దర్యాప్తు చేయించి, దోషులయితే శిక్షించడమో, లేకపోతే సస్పెన్షన్ తీసివేయడమో చేసి దోషులను తప్పనిసరిగా శిక్షించవలసిందిగా కోరుతున్నాను. లేకపోతే డాక్టర్స్ 16వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్త సమ్మె చేయదలచుకున్నారు. ప్రజలు యిబ్బందుల పాలవుతారు. ఇప్పటికే వార్తా పత్రికలలో ప్రజల యిబ్బందుల గూర్చి, రోగుల ప్రాణాపాయాలను గూర్చి

చదువుతున్నాము. కనుక డాక్టర్స్ చేత సమ్మె విరమింపజేసే తీర్మానం యిక్కడ చేపట్టవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. సస్పెన్షన్ పెండింగ్ ఎంక్వయిరీ అన్నది పనిష్మెంట్ కాదు. కనుక వెంటనే తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ అబ్దుల్ రెహమాన్.ఎస్ (విశాఖపట్టణం-I):- అధ్యక్షా, చాలా దురదృష్టకరమైన విషయం యిది. ఈ స్ట్రయిక్ వలన నా నియోజకవర్గంలో కె.జి.హెచ్. హాస్పటల్‌లో పని మొత్తం స్తంభించింది. ప్రస్తుతం ఒక ఎనస్తీషియా, కార్డియాలజీ సెక్షన్స్ మాత్రమే పనిచేస్తున్నాయి. అంజనేయులుగారు చెప్పినట్లు ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు తప్పకుండా చొరవ తీసుకుని వెంటనే సమస్యల పరిష్కారం చేయాలని కోరుతున్నాను. అక్కడ యిప్పటికే 5గురు రోగులు చనిపోయారు. డాక్టర్స్ విషయంలో సరైన దర్యాప్తు చేయండి. డాక్టర్స్ సమ్మెను ఉపసంహరింపచేస్తారో ఏమి చేస్తారో ముఖ్యమంత్రి గారికి వదలి వేస్తున్నాను.

కాబట్టి మీద్వారా ముఖ్యమంత్రిగారిని మరొకసారి కోరేది వెంటనే ఈ సమ్మెకు సంబంధించి పరిష్కారం చేయాలనే, లక్షలాది రోగులను బాధల నుంచి తప్పించాలనే, మెరుగయిన అన్వేషణతో సామరస్య ధోరణిలో కన్వెన్షన్ కాకుండా మానవతా దృష్టితో దీనిని పరిశీలించి అన్ని పక్షాల వారితో ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకొని రేపే ఈ స్ట్రైక్‌ను కాలాఫ్ చేయాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఇంతకుముందే ఉస్మానియా హాస్పిటల్‌కు వెళ్లివచ్చాను. వైజాగ్‌లో సమ్మె జరుగుతోంది. ఇబ్బంది పడుతున్నారు. ఉస్మానియాలో కూడా 11.00 గంటల వరకు ప్రొఫెసర్లు సమ్మె చేస్తున్నారని చెప్పారు. నేను కూడా ఇద్దరు రోగులను తీసుకొని వెళ్లాను. దీనివలన ప్రజలకు చాలా కష్టంగా వుంది. రూల్స్ ప్రకారం చేశామని వారు అంటున్నారు. కాబట్టి రూల్స్‌ను పరిశీలించండి. ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని పరిష్కరిస్తే మంచిది. ఈ రూల్స్ అన్నీ కూడా బ్రిటిష్‌వాళ్లు చేసిన రూల్స్ అవి, ఆడవారికి ఆవిధంగా రూల్ పెట్టడం బాగాలేదు. పెళ్లి కానివాళ్లు వుండాలని అన్నారు. పెళ్లి అయిన తరువాత గర్భిణీగా వుంటే సెలవులో వెళతారు. అంతేకానీ పెండ్లి చేసుకోవద్దు అని కండిషన్ బాగాలేదు, ఆ రూల్స్‌ను పునరాలోచించండి. ముందు సమ్మె పరిష్కరించి రోగులను అవసరమయిన చర్యలు జరిగేట్లు చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, మహిళలకు సంబంధించినది. రోగులకు సంబంధించింది. సున్నితమయిన విషయం. వెంటనే స్ట్రైక్ కాలాఫ్ చేయాలి. జరిగిన అన్యాయం తీర్చవలసిన అవసరం వుంది కాబట్టి ముఖ్యమంత్రిగారు త్వరగా 1, 2 రోజులలోనే ఒక నిర్ణయం తీసుకొని - ఇంతకు ముందు ఎంక్వయిరీ వేయడం జరిగింది. దానికి ఆలస్యం అవుతుంది కాబట్టి ఈరోజు రేపులోనో నిర్ణయం తీసుకొని స్ట్రైక్ కాలాఫ్ చేయించాలని కోరుతున్నాము,

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- విశాఖపట్టణంలో డాక్టర్ల సస్పెన్షన్‌కు సంబంధించినా ఇంతకు ముందే వాటిని సస్పెండ్ చేయడం జరిగింది. ఏదిఏమయినా

స్టడీచేసి దానిపై ఒక రిపోర్టు మనకు ఇస్తే ఇమీడియెట్‌గా యాక్షన్ తీసుకొని దానిపై చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను. ఈ కమిటీని పంపుదాము. కమిటి రిపోర్టు వచ్చేవరకు విక్టిమైజ్ చేయాలి, సస్పెండ్ చేయాలి, యాక్షన్ తీసుకోవాలనే ఉద్దేశ్యం కాదు. మా ఉద్దేశ్యం అర్థం చేసుకోవాలి. మేము స్ట్రైక్ కాలాఫ్ చేయాలనే విధంగా న్యాయం చేస్తామని తెలియజేస్తున్నాను. అందరికీ ఆమోదయోగ్యమైన విధంగా ఇంప్లిమెంట్ చేస్తానని సభ్యులకు తెలియజేస్తున్నాను.

*శ్రీ ఎం. శేషగిరిరావు (బాపట్ల):-* ఇప్పటికే చాలా లేట్ అయింది. చాలా స్పష్టంగా రూల్స్‌కు అనుగుణంగా చేశామని, దీన్లో మనం కూడా ఒప్పుకొంటాము. ఇది అన్ని హాస్పిటల్స్‌కు స్ప్రెడ్ అయే ప్రమాదం వుంది. ప్రతిసారి రూల్స్ ఫ్రేమ్‌చేసి దానిప్రకారం వెళ్లిన పరిస్థితిలో సస్పెండ్ చేయడం వలన డాక్టర్లు బాధపడుతున్నారు. ఇలాగే కొన్ని ఇన్సిడెంట్స్ జరుగుతాయి. ఇమీడియట్‌గా సస్పెండ్ – చాలా ఆలోచించి చేయాలి. సస్పెన్షన్ పనిష్మెంట్ కాదు. ఇక్కడ డాక్టర్లు వున్నారు. వాళ్లకు అసలు విషయం తెలుసు. ఈరోజు ఇమీడియట్‌గా డెసిషన్ తీసుకొంటే మంచిది కాదు కనుక సస్పెన్షన్‌ను వెంటనే విత్‌డ్రా చేసి నిజంగా తప్పువుంటే – ఎంక్వయిరీలో తేలితే ఇమీడియట్‌గా సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరుతున్నాను.

*శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:-* శేషగిరిరావుగారు చెప్పినదానిక నాకు అభ్యంతరం లేదు. ఫ్లోర్ లీడర్లు ఒప్పుకొని సస్పెన్షన్ రివోక్ చేద్దాము అంటే చేస్తాను. రిపోర్టు రెండు రోజుల్లో వస్తుంది కాబట్టి ప్రమాదం లేదు. ప్రజలలో సెంటిమెంట్ వస్తుంది. ఇదే ఇష్యూ ఢిల్లీ పార్లమెంట్‌లో రెయిజ్ చేశారు. కేరళలో రెయిజ్ చేశారు. రూల్స్ ఎమెండ్‌మెంట్ చేయకపోవడం ప్రభుత్వ తప్పే. రిపోర్టు రెండు రోజుల్లో వస్తుంది కాబట్టి దానిమీద చర్య తీసుకొందాము.

## రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము.

### జాతీయ రహదారిపై టంగుటూరు - సింగరాయకొండల మధ్య గల వంతెన కూలిపోవుట గురించి.

*శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి):-* అధ్యక్షా 10-9-1996 ఉదయం 10.30 గంటలకు 5వ నెంబరు రహదారి మద్రాసు నుంచి కలకత్తా వెళ్లే రహదారి, సింగరాయకొండ టంగుటూరు మధ్యలో 1934లో పాలేరు బ్రిడ్జి కొంతభాగం కూలినందున చాలా అసాధారణమయిన పరిస్థితి ఆ ప్రాంతంలో నెలకొని వుంది. ఇది 1934లో కట్టిన బ్రిడ్జి.

12.20 మ. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో రవాణా కానివ్వండి, బస్ మార్గం కానివ్వండి ఇవన్నీ కూడా పూర్తిగా స్తంభించిపోయాయి. మీకు తెలుసు. మొన్న సింగరాయకొండ దగ్గర బ్రిడ్జి కూలిపోయింది రోడ్డు డైవర్షన్

చేసినందువల్ల బుచ్చిరెడ్డిపాలెం దగ్గర స్ట్రీములో బస్ పడిపోయి ముగ్గురు చనిపోయారు. 48 మంది గాయపడిన సంఘటనే కాకుండా ప్రకాశం జిల్లాలో వున్నటువంటి ముఖ్యమైన రహదారులు మొత్తం కూడా దారుణంగా దెబ్బతినిపోయి కోట్ల రూపాయల నష్టం సంభవించింది. ట్రాఫిక్‌ను డైవర్ట్ చేసినందువల్ల 24 గంటలలో గమ్యస్థానం చేరవలసిన పెరిషబుల్ గూడ్స్ డైవర్ట్ చేసిన విషయములో సింగరాయకొండ నుంచి కందుకూరు, కనిగిరి మీదుగా కొన్ని వెహికిల్స్, అల్లాగే నెల్లూరు, సంగం, దుత్తలూరు, నరవాడ, పామూరు, కనిగిరి, చివారికట్ల మీదుగా కొన్ని వెహికల్స్, అదేవిధంగా కందుకూరు నుంచి పామూరు మీదుగా కొన్ని వెహికల్స్ ఇవన్నీ కూడా లోడ్ వెహికల్స్‌ను డైవర్ట్ చేసినందువల్ల ఈ వెహికల్స్ దాదాపు 30 టన్నులు, 40 టన్నులు లోడ్‌తో వుండేటటువంటి లారీలు సింగిల్ రోడ్లమీద ప్రయాణించినందువల్ల రోడ్లు సక్రమంగా సైడ్‌బర్మ్స్ లేనందువల్ల సింక్ అయిపోయి దుత్తలూరు, పామూరు, కనిగిరి, చివారికట్ల మధ్యలోనే 70, 75 లారీలు పల్టీలు కొట్టి రోడ్డు మార్గంలో మధ్యగా వున్నటువంటి వెహికల్స్ జామ్ అయిపోయి ఆర్‌టిసి బస్సులలో ప్రయాణిస్తున్నటువంటి ప్రయాణీకులు 48 గంటలకు పైగా బస్సులలో గడిపారు. కేవలం ఛార్జీలకు మాత్రమే జేబులలో వేసుకున్న ప్రయాణీకులు ఏవిధంగా ఇక్కట్లకు గురయ్యారో మీరు ఆలోచించవచ్చు. గంటల తరబడి, రోజుల తరబడి సహాయం లేకుండా గడిపినటువంటి పరిస్థితులు వున్నాయి. ఏవయితే పెరిషబుల్ గూడ్స్ వున్నాయో అవన్నీ కుళ్లిపోయి రోడ్డు ప్రక్కన పడివుండడం వల్ల దుర్గంధం, కన్‌టామినేషన్ ఆఫ్ వాటర్ కొంత పరిసర ప్రాంతాలలో క్లిష్టమైన పరిస్థితులు వచ్చాయి. తక్షణమే ప్రకాశం జిల్లాకు మినిమమ్ రూ. 10 కోట్లు గ్రాంటు మంజూరు చేసినట్లయితేనే రోడ్లు అన్నీ బాగుపడతాయి. మొత్తం రహదారుల వ్యవస్థ ఛిన్నాభిన్నమైపోయింది. ఈ రవాణా సౌకర్యాలు లేనందువల్ల ఈ నాలుగు రోజుల నుంచి ఎటువంటి కమ్యూనికేషన్ లేకపోయినందువల్ల అత్యవసర సరుకులు అన్నిటి ధరలు కూడా పెరిగిపోయి ఇన్‌ఫ్లేషన్ వచ్చిన పరిస్థితి కూడా వుంది. ఈ కలకత్తా – మద్రాసు రహదారిపై ప్రయాణిస్తున్నటువంటి వాహనాలు అన్నీ కూడా ప్రకాశం జిల్లా, నెల్లూరు జిల్లాలో పేరలల్‌గా ప్రయాణించడం వల్ల ఇటువంటి ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చి లక్షలాది ప్రజలకు జీవనం స్తంభించినటువంటి పరిస్థితి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 1979లో బ్రహ్మాండమైన సైక్లోన్ వచ్చింది మే 12వ. అప్పుడు కూడా చాలా భయంకరంగా ఈ రోడ్లు ఛిన్నాభిన్నం కావడమే కాకుండా రైలు మార్గాలు కూడా ఛిన్నాభిన్నం అయిపోయాయి. ఏ సైక్లోన్ వచ్చినప్పటికి కూడా ముఖ్యంగా ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు, ఈ నాలుగు మాసాలలో కోస్తా తీరములో వున్నటువంటి ఈ ఎన్. హెచ్. ఛిన్నాభిన్నం అయిపోయి అక్కడ రవాణా సౌకర్యాలు వుండే పరిస్థితి లేదు. ఈ నెల్లూరు నుంచి ముఖ్యంగా మన్నేరు, పాలేరు, మూసి ఈ నదుల మీద కట్టినటువంటివి చాలా పురాతనమైన బ్రిడ్జీలు, బ్రిటిష్ కాలంలో కట్టినటువంటి బ్రిడ్జీలు. సింగరాయకొండ, టంగుటూరు, ఒంగోలు మధ్య అదేవిధంగా ఒంగోలు తరువాత త్రోవగుండా ప్రక్కన వున్న బ్రిడ్జీలు దగ్గర మామూలుగానే గంటల తరబడి, రోజుల తరబడి కూడా వెహికల్స్ జామ్ అయిపోయి ఇటు 5 కిలోమీటర్లు, అటు 5

కిలో [illegible] బ్రిడ్జి 1.25 [illegible]
బ్రిడ్జి 1934లో [illegible] బ్రిడ్జి, [illegible]
[illegible] కలిగిన [illegible] 1.5 టన్నులకు [illegible] ప్రయాణించడానికి
వీలు [illegible]. అటువంటి దాని మీద 30, 40 టన్నుల కెపాసిటీ వున్నటువంటి
లారీ ట్రాక్కులు ఈరోజు [illegible]. ఈరోజు రవాణా బ్రహ్మాండమైనగా
పెరిగిపోయింది. 1934కి ఇప్పటికి కాని ఆ రోజు బ్రిడ్జిని నిర్మించేటప్పుడు ఇవి
పరిగణనలోకి తీసుకోలేదు. ఈరోజు జాతీయ రహదారి మీద 30, 40 టన్నుల
కెపాసిటీ కలిగిన బళ్లు వస్తూ వున్నాయి. ఇవన్నీ కూడా గత ప్రభుత్వాలకు రిప్రజెంట్
చేయడం జరిగింది. ఈ బ్రిడ్జినే కాకుండా టంగుటూరు దగ్గర కన్‌స్ట్రక్ట్ చేయవలసిన
బ్రిడ్జి దాదాపు 13 సంవత్సరాలు, 1980లోనే శంకుస్థాపన చేసినది ఇంతవరకు కూడా
అక్కడ చేయకుండా పెర్మనెంట్‌గా డైవర్షన్ రోడ్డు పెట్టారు. చిన్న వర్షం కురిసినా ఈ
మొత్తం పేరలైజ్ ఐపోయి ట్రాఫిక్‌కి ప్రమాదం అవుతోంది. 10వ తేదీన ఈ బ్రిడ్జి
కూలిపోయినందువల్ల మొత్తం ట్రాఫిక్ డైవర్ట్ అయింది కాని ఇది అత్యవసరంగా
నిర్మించవలసిన బ్రిడ్జి. బెయిలీ బ్రిడ్జి కేవలం మిలటరీ సహాయం తీసుకుంటేనే
నిర్మించడానికి అవకాశం వుంటుంది. ఇంతవరకు మిలటరీ సహాయం కోరలేదు.
బెయిలీ బ్రిడ్జి నిర్మిస్తేనే, నిర్మించినప్పటికి కూడా మిగతా బ్రిడ్జి పార్ట్ కూడా మరి మిగతా
పాత బ్రిడ్జీలు వున్నాయి. ఏడెనిమిది పెద్ద బ్రిడ్జీలు ఇంకా చిన్న పెద్దవి కలుపుకుంటే
11 వాగుల మీద, వంకల మీద వున్నాయి. ఎన్.హెచ్. మీద. ఇవి చాలా ప్రమాదకరమైన
పరిస్థితిలో వున్నాయి. వీటికి కూడా తొందరగా కూలిపోయిన భాగానికి బెయిలీ బ్రిడ్జిని
యుద్ధ ప్రాతిపదికమీద అక్కడ నిర్మించి వెయి పెట్టేటటువంటిదిగా కీసరలో ఏవిధంగా
వెయి బ్రిడ్జి 1.5 టన్నుల కెపాసిటీ మించకుండా వాహనాలను అనుమతిస్తేనే ఈ రవాణా
సౌకర్యంగా కొనసాగుతుంది. అస్తవ్యస్థమైన ప్రజా జీవనాన్ని పునరుద్ధరించడానికి
అవకాశం వుంటుందని మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. మనము
ఆలస్యం చేసినందువల్ల సరుకుల స్కేర్‌సిటీ వలన ప్రజలు ఇబ్బందిపడేటటువంటి
ప్రమాదం వుంది. నేను గతంలో కూడా ప్రభుత్వాని రిక్వెస్ట్ చేశాను. ఈ ప్రాంతానికి
అంతటికి కోస్తా తీరములో వున్నటువంటి ఎన్.హెచ్. వలన ప్రతి సంవత్సరం మూడు
నాలుగు మాసాలు ఈ ట్రాఫిక్ ప్రమాదం వుంది. అందుకనే మెట్ట ప్రాంతాలు అప్‌లాండ్
ఏరియాస్‌లో లూజ్ సాయిల్స్ కాకుండా వున్నటువంటి ప్రాంతాలు నెల్లూరు నుంచి
వాడపల్లి బ్రిడ్జి ముఖ్యంగా మిర్యాలగూడ, నల్లగొండ వరకు లింక్ కావడానికి నెల్లూరు
నుంచి దుత్తలూరు, పామూరు, కనిగిరి, పొదిలి, దర్శి, కురిచేడు, వినుకొండ,
పిడుగురాళ్ల మీదుగా ఇది ఎన్.హెచ్. చేసినప్పుడే మనము తుపాను సమయాలలో
కానివ్వండి, ఎక్కువగా వర్షాలు కురిసినప్పుడు కానివ్వండి మన రవాణా వ్యవస్థ
విచ్ఛిన్నం కాకుండా మనకు రహదారులు పటిష్ఠంగా వుండడానికి అవకాశం వుంటుంది.
ఇది తక్షణమే ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వముతో సంప్రదించి ఇది అత్యంత
ప్రాముఖ్యత కలిగినటువంటి విషయం కాబట్టి దీనిపై చర్య తీసుకోవలసిందిగా నేను
కోరుతున్నాను. ఈరోజు ప్రకాశం జిల్లాలో వున్నటువంటి రోడ్లు మొత్తం కూడా

కిలోమీటర్లు వుండే పరిస్థితి వుంది. పాలేరు బ్రిడ్జి 1934లో అదేవిధంగా మూసేరుపై బ్రిడ్జి 1934లో నిర్మించారు. అట్లాగే మూసి బ్రిడ్జి, ఇవన్నీ కూడా చాలా తక్కువ సామర్థ్యం కలిగిన లోడ్ వెహికల్స్. 15 టన్నులకు మించి ప్రయాణించడానికి వీలులేనటువంటివి. అటువంటి వాటి మీద 30, 40 టన్నుల కెపాసిటీ వుండేటటువంటి లోడ్ వెహికిల్స్ ఈరోజు పోతున్నాయి. ఈరోజు రవాణా బ్రహ్మాండముగా పెరిగిపోయింది. 1934కి ఇప్పటికి కాని ఆ రోడ్లు బ్రిడ్జీలు నిర్మించేటప్పుడు ఇవి పరిగణనలోకి తీసుకోలేదు. ఈరోజు జాతీయ రహదారి మీద 30, 40 టన్నుల కెపాసిటీ కలిగిన బళ్లు వస్తూ వున్నాయి. ఇవన్నీ కూడా గత ప్రభుత్వాలకు రిప్రజెంట్ చేయడం జరిగింది. ఈ బ్రిడ్జినే కాకుండా టంగుటూరు దగ్గర కన్‌స్ట్రక్ట్ చేయవలసిన బ్రిడ్జి దాదాపు 13 సంవత్సరాలు, 1980లోనే శంకుస్థాపన చేసినది ఇంతవరకు కూడా అక్కడ చేయకుండా పెర్మనెంట్‌గా డైవర్షన్ రోడ్లు పెట్టారు. చిన్న వర్షం కురిసినా ఈ మొత్తం పేరలైజ్ ఐపోయి ట్రాఫిక్‌కి ప్రమాదం అవుతోంది. 10వ తేదీన ఈ బ్రిడ్జి కూలిపోయినందువల్ల మొత్తం ట్రాఫిక్ డైవర్ట్ అయింది కాని ఇది అత్యవసరంగా నిర్మించవలసిన బ్రిడ్జి. బెయిలీ బ్రిడ్జి కేవలం మిలటరీ సహాయం తీసుకుంటేనే నిర్మించడానికి అవకాశం వుంటుంది. ఇంతవరకు మిలటరీ సహాయం కోరలేదు. బెయిలీ బ్రిడ్జి నిర్మిస్తేనే, నిర్మించినప్పటికి కూడా మిగతా బ్రిడ్జి పార్ట్ కూడా మరి మిగతా పాత బ్రిడ్జీలు వున్నాయి. ఏడెనిమిది పెద్ద బ్రిడ్జీలు ఇంకా చిన్న పెద్దవి కలుపుకుంటే 11 వాగుల మీద, వంకల మీద వున్నాయి. ఎన్.హెచ్. మీద. ఇవి చాలా ప్రమాదకరమైన పరిస్థితిలో వున్నాయి. వీటికి కూడా తొందరగా కూలిపోయిన భాగానికి బెయిలీ బ్రిడ్జిని యుద్ధ ప్రాతిపదికమీద అక్కడ నిర్మించి వెయి పెట్టేటటువంటిదిగా కీసరలో ఏవిధంగా వెయి బ్రిడ్జి 15 టన్నుల కెపాసిటీ మించకుండా వాహనాలను అనుమతిస్తేనే ఈ రవాణా సౌకర్యంగా కొనసాగుతుంది. అస్తవ్యస్తమైన ప్రజా జీవనాన్ని పునరుద్ధరించడానికి అవకాశం వుంటుందని మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. మనము ఆలస్యం చేసినందువల్ల సరుకుల స్కేర్‌సిటీ వలన ప్రజలు ఇబ్బందిపడేటటువంటి ప్రమాదం వుంది. నేను గతంలో కూడా ప్రభుత్వాని రిక్వెస్ట్ చేశాను. ఈ ప్రాంతానికి అంతటికి కోస్తా తీరములో వున్నటువంటి ఎన్.హెచ్. వలన ప్రతి సంవత్సరం మూడు నాలుగు మాసాలు ఈ ట్రాఫిక్ ప్రమాదం వుంది. అందుకనే మెట్ట ప్రాంతాలు అప్‌లాండ్ ఏరియాస్‌లో లూజ్ సాయిల్స్ కాకుండా వున్నటువంటి ప్రాంతాలు నెల్లూరు నుంచి వాడపల్లి బ్రిడ్జి ముఖ్యంగా మిర్యాలగూడ, నల్లగొండ వరకు లింక్ కావడానికి నెల్లూరు నుంచి దుత్తలూరు, పామూరు, కనిగిరి, పొదిలి, దర్శి, కురిచేడు, వినుకొండ, పిడుగురాళ్ల మీదుగా ఇది ఎన్.హెచ్. చేసినప్పుడే మనము తుపాను సమయాలలో కాన్నివండి, ఎక్కువగా వర్షాలు కురిసినప్పుడు కానివ్వండి మన రవాణా వ్యవస్థ విచ్ఛిన్నం కాకుండా మనకు రహదారులు పటిష్టంగా వుండడానికి అవకాశం వుంటుంది. ఇది [illegible] ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వముతో సంప్రదించి ఇది అత్యంత ప్రాముఖ్యత కలిగినటువంటి విషయం కాబట్టి దీనిపై చర్య తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను. ఈరోజు ప్రకాశం జిల్లాలో వున్నటువంటి రోడ్లు మొత్తం కూడా

స్థంభించి పోయాయి. ఈ హెవీ వెహికిల్స్ వచ్చినందువల్ల ఎక్కడికక్కడ లారీలు దిగబడిపోవడం, ప్రయాణంచేస్తున్న ప్రయాణీకులు ఆర్‌టిసి బస్సులలో వస్తున్నప్పుడు ఈ బస్సులు ఇవన్నీ కూడా జామ్ అయిపోయాయి. ఇంపార్టెంట్ అయినటువంటి కీలకమైన ప్రాంతాలు నేరోగా వున్నటువంటి రోడ్లు మీద రాకపోకలు సాగడానికి పోలీసులను పెట్టి ఈ బ్రిడ్జిని పునరుద్ధరించి పోలీసులను అప్రమత్తం చేయాలని, ప్రయాణీకులు ఎక్కడయితే చిక్కుకుపోయారో అక్కడ వారందరికి ఆహార పేకేట్స్, భోజన సదుపాయాలు కలుగచేయాలని నేను ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

12.30 మ. అధ్యక్షా, దాదాపు తొమ్మిది బ్రిడ్జెస్ వున్నాయి. ఇవి చాలా యింపార్టెంట్ బ్రిడ్జెస్. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఈ బ్రిడ్జిల నిర్మాణాన్ని సత్వరమే చేపట్టవలసిందిగా కోరుతున్నాను. స్థంభించిపోయిన రాకపోకలను తిరిగి పునరుద్ధరించడం కోసం ముఖ్యమంత్రిగారు వెంటనే ప్రధానమంత్రితో మాట్లాడి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా తుపాను వచ్చినందువల్ల రైలు మార్గాలు కూడా స్థంభించిపోయాయి. 1978లో కేంద్రంలో జనతా ప్రభుత్వం వున్నప్పుడు నడికుడి నుంచి వెంకటగిరి వరకు అవ్‌ల్యాండ్ ఏరియాలో రైల్వే లైన్ వేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాన్ని సత్వరమే టేకప్ చేయవలసిందిగా కోరుతున్నాను.

ఛైర్మన్:- బ్రీఫ్‌గా చెప్పండి.

*శ్రీ ఎం. కాశిరెడ్డి:-* అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కేంద్రంతో సంప్రదించాలి. ఇది అత్యంత ప్రాముఖ్యత గల విషయం. లక్షలాది కుటుంబాలకు సంబంధించిన విషయం. ప్రాముఖ్యతలేని విషయాలను గంటల తరబడి చర్చించి విలువైన సమయాన్ని ఎన్నో సందర్భాలలో వృధా చేస్తున్నాము. ఎన్నో యిబ్బందుల్లో వున్న ప్రజా జీవనాన్ని పునరుద్ధరించడానికి, యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు చేపట్టవలసిందిగాను, బెయిలీ బ్రిడ్జిని అతి త్వరగా మిలటరీ సహాయంతో పునరుద్ధరించాలని కోరుతూ వున్నాను. అంతే కాకుండా ఊగిసలాడుతున్న మిగతా బ్రిడ్జెస్ విషయంలో చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అదృష్టవశాత్తు ఆ హెవీ వెహికిల్‌లో మనుషులు లేరు. గూడ్స్ వెహికిల్ పడిపోయింది. అందులో ప్రయాణీకులు వుండి చనిపోయినట్లయితే, కాంగ్రెస్‌వారు అల్లరిచేసి గందరగోళం చేసేవారు. ట్రాఫిక్ డైవర్ట్ చేసిన కారణంగా బుచ్చిరెడ్డిపాలెం బస్ సంఘటన జరిగిందనే విషయం తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఒకవైపు డాక్టర్లు సమ్మె చేయడం వల్ల, 5, 6 మంది చనిపోతే దాని గురించి డిస్కషన్‌కు ఎలౌ చేయలేదు. అంత్యత ప్రజా ప్రాముఖ్యత గల విషయాలలో సమయం యివ్వాలి. అందరం కూర్చొని బి.ఎ.సి.లో తీసుకున్న నిర్ణయానికి విరుద్ధంగా నిన్నటి నుంచి మేము సభ దృష్టికి తెచ్చినా ఈ విషయానికి ప్రాముఖ్యత యివ్వనందున మాకు బాధాకరంగా వుంది. నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రజల జీవనం అస్తవ్యస్తమైంది. కలకత్తా వరకు వున్న నేషనల్ హైవే మీద గూడ్స్ సప్లయ్

కాకపోతే దీని ప్రభావం దేశం అంతటా వుంటుంది. నేషనల్ హైవే నెం.5 దేశం మొత్తంమీద అత్యంత ప్రధానమైన రహదారి. ఈ విషయంలో పార్లమెంట్ సభ్యులను కూడా ఎంకరేజ్ చేయాలిని, పార్లమెంట్ దృష్టికి కూడా తీసుకురావాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

*శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్)*:- అధ్యక్షా, గతంలో నేను మంత్రిగా వున్నప్పుడు ఒక ప్రపోజల్ వచ్చింది. ఎక్స్‌ప్రెస్ హైవేస్ కోస్టల్ ఏరియాలో వేయాలనేది ఆ ప్రపోజల్. ఎక్స్‌ప్రెస్ హైవేస్ విషయంలో గ్లోబల్ టెండర్స్ పిలిచారు. అది పెండింగ్‌లో వుంది. ట్రాన్స్‌పోర్టును సి.ఎం. గారు చూస్తున్నారు కనుక తమ ద్వారా వారిని కోరుతున్నాను. ఎక్స్‌ప్రెస్ హైవేస్‌ను కోస్టల్ ఏరియాలో వేసినట్లయితే స్టేట్ మొత్తం మీద ఎక్కడా బ్రిడ్జెస్ కూలడం గానీ, ట్రాఫిక్ జ ం అవడం కానీ జరగదు. ఇందులో స్టేట్ గవర్నమెంట్ ఒక్క రూపాయి కూడా ఖర్చుచేసే అవసరం లేదు. (బూట్ బిల్డ్ ఓన్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌వర్) వారు 30 సంవత్సరాలో, 40 సంవత్సరాలో లీజ్‌కు తీసుకోవడానికి కూడా ఆస్కారం వుంది. రూ. 1000 కోట్ల ప్రపోజల్ యిది. మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని, ఈ విషయంలో పరిశీలన చేయవలసిందిగా కోరుతున్నాను. కోస్తా ఏరియాలో ఎక్స్‌ప్రెస్ హైవేస్ వేస్తే రాష్ట్రం మొత్తంమీద రవాణా సౌకర్యాలు సులభంగా వుంటాయి.

**శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు)*:- అధ్యక్షా, ఒక సలహా.

*ఛైర్మన్*:- మెంబర్స్ చెప్పని క్రొత్త అంశాలేవన్నా వుంటే చెప్పండి.

*శ్రీ గాదె వెంకటరెడ్డి*:- నాకు తెలుసు ఏమి చెప్పాలో. దాని గురించి తాము బాధపడవలసిన అవసరం లేదు. మా పార్టీ తరపున నా సలహా యివ్వదలుచుకున్నాను. వద్దంటే కూర్చుంటాను, అభ్యంతరం లేదు. అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన రహదారి. మద్రాసు నుంచి కలకత్తా వరకు వున్న రహదారి యిది. పాలేరు బ్రిడ్జిని 1934లో కట్టారనే విషయం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎప్పుడూ ఈ రహదారిలో గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతూ వుంటుంది. ఈ బ్రిడ్జెస్ సక్రమ పద్ధతిలో లేకపోవడమే ట్రాఫిక్ జామ్‌కు ప్రధాన కారణం. టంగుటూరు, సింగరాయకొండ బ్రిడ్జ్ 271/8 కిలోమీటరు వద్ద పడిపోయింది. వెంటనే తగు చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. గౌరవ సభ్యులు కాశిరెడ్డిగారు చెప్పినట్లుగా మద్రాసు మొదలుకొని సింగరాయకొండ దగ్గర, ఒంగోలు దగ్గర, గుండ్లకమ్మ దగ్గర ట్రాఫిక్ జామ్ ఎక్కువగా అవుతూ వుంది. ట్రాఫిక్ జాం కారణంగా రెండు, మూడు రోజులు వరుసగా లారీలు, బస్సులు, కార్లు పడివుండే పరిస్థితి వుంది. ఈ బ్రిడ్జి మాత్రమే కాకుండా కాంప్రెహెన్సివ్‌గా ఆలోచించి మిగతా బ్రిడ్జిల దగ్గర కూడా ట్రాఫిక్ జాం కాకుండా సౌకర్యాలు చేయవలసిన అవసరం వుంది. ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. రూ. 5 లక్షలతోనో, రూ. 10 లక్షలతోనో అయ్యేది

* An asterisk before the name indicates confirmation by the member.

కాదు. నేషనల్ హైవే బ్రిడ్జెస్ బాగు చేయడానికి కోట్ల రూపాయలు అవసరం. సర్ఫేస్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ద్వారా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను కన్సల్ట్ చేసి డబ్బు తెచ్చి బాగు చేయవలసి వుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి డబ్బు వస్తే విజయవాడ, మద్రాసులకు మధ్య, విజయవాడ మొదలుకొని చిలకలూరిపేట వరకు ఫోర్‌వే బ్రిడ్జ్ వేయవలసిన అవసరం వుంది. ఈ బ్రిడ్జ్‌కి జపనీస్ ఎయిడ్ కూడా శాంక్షన్ అయింది. అంతే కాకుండా పాలేరు బ్రిడ్జిని వెంటనే రిపెయిర్ చేయవలసిందిగా కోరుతున్నాను. కనిగిరి టు పొదిలి, పొదిలి టు ఒంగోలు రోడ్డులో యిది వస్తుంది. ఇక్కడ రోడ్లు కూడా సరిగా లేవు. పెద్ద వాన కురుస్తేనే అక్కడ ట్రాఫిక్ జాం అయ్యే పరిస్థితి వుంది. ఇమీడియెట్‌గా అక్కడి రోడ్లను రిపెయిర్ చేయవలసిందిగా కోరుతున్నాను. లేనట్లయితే పొరబాటున వర్షాకాలంలో ఏ బ్రిడ్జి అయినా కొలాప్స్ అయితే ప్రజా జీవనం స్థంభించే పరిస్థితి వస్తుంది. ఇది 1100 కిలోమీటర్ల పొడవుగల అత్యంత ముఖ్యమైన నేషనల్ హైవే. అందువల్ల దీని విషయంలో శ్రద్ధ తీసుకొని ప్రభుత్వం వెంటనే స్పందించవలసిందిగా కోరుతున్నాను. ఈ సబ్జక్టులో మాకు కూడా శ్రద్ధ వుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

12.40 మ. *డాక్టర్ డి. శివరాం:-* అధ్యక్షా, ఈ దుర్ఘటనకు సంబంధించి ప్రకృతికి మా మీద దయలేకపోయింది. కాంగ్రెస్ మిత్రులకు కూడా మా మీద దయంలేకుండా రెండు రోజుల నుంచి బ్రతిమలాడుతున్నాము. ఇప్పటికయినా సంతోషం. వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ చెప్పారు.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:-* మేము కామెంట్ చేయలేక కాదు. చేస్తాము. మీరేమి చెప్పదలచుకున్నారో చెప్పండి. అంతేకాని ఇదేం పద్ధతి? ఇలా కాదు మాట్లాడేది.

*డాక్టర్ డి. శివరాం:-* ఇప్పటికయినా మాకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. జరిగిన దుర్ఘటన గురించి మళ్లీ వివరంగా చెప్పవలసిన అవసరం లేదు. కాశిరెడ్డిగారు, వెంకటరెడ్డిగారు చెప్పారు. ఈ దుర్ఘటన వల్ల ప్రక్కన వున్న మెయిన్ డిస్ట్రిక్ట్ రోడ్స్ అన్ని స్పాయిల్ అయ్యాయి. గత ఒకటిన్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మాకు ఎంతో ఎక్కువ డబ్బు ఇచ్చారు. ఆర్.ఆర్.ఎమ్. అని అదని ఇచ్చి వేసుకున్న రోడ్లన్ని పాడయిపోయాయి. కందుకూరు నుంచి ఒంగోలు రావాలంటే 120 కిలోమీటర్ల చుట్టూ తిరిగి రావాలి. ఈ బెయిలీ బ్రిడ్జి 3, 4 రోజులలో ఫిక్స్ చేస్తామన్నారు. అయితే ఈనాడు అది కాకుండా సిమెంట్ కాంక్రీట్ బ్రిడ్జి వేస్తారని న్యూస్ వచ్చింది. అది ఎన్ని రోజులు పడుతుందో తెలియదు. నేను మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. వీలయినంత త్వరలో అది 15 రోజులు పడుతోంది, 20 రోజులు పడుతుందో టెక్నికల్‌గా తెలియదు కాబట్టి వీలయినంత త్వరలో చేయించాలని కోరుకుంటున్నాను. ఇప్పుడు ఆ బ్రిడ్జి కట్టిన తరువాత ఆ పార్ట్ వరకే రిపేర్ చేస్తారా? రెస్ట్ ఆఫ్ ది బ్రిడ్జ్ ఊగుతోంది అంటున్నారు. మిగతా బ్రిడ్జ్ చెక్ చేయడం మంచిది. తరువాత వేయింగ్ బ్రిడ్జ్ కట్టి కంట్రోల్ చేసి వెహికల్స్ 13, 14 టన్స్ వరకు రిస్ట్రిక్ట్ చేస్తూ అంతకు మించి బరువుంటే వెనుకకు పంపాలి. ఒంగోలు

జిల్లాలో నేషనల్ హైవే-5 130 కిలోమీటర్లు వుంది. దగ్గర దగ్గర 5 మేజర్ బ్రిడ్జెస్, 4 కల్వర్ట్స్ చాలా బ్యాడ్ షేప్‌లో వున్నాయి. 7 సంవత్సరాల క్రితం రూ. 30 కోట్లతో సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్ స్టార్ట్ చేసింది. ఇంతవరకూ ఏమీ కాలేదు. గ్లోబల్ టెండర్స్ అన్నారు. అదని, ఇదని చెబుతున్నారు. టెక్నికల్‌గా అయితే అక్కడ పని కావడం లేదు. దిన దిన గండం నూరేళ్ళ ఆయుష్షు అన్నట్లుగా వుంది. బ్రిడ్జి మీద కారు పోయేటప్పుడు కూలిపోతుందేమోనని భయంగా వుంది. ఎలా ఇస్తారో, ఏం చేస్తారో తెలియడం లేదు. ప్రైవేట్ పార్టీకి ఇస్తారా? సెంట్రల్ గవర్నమెంట్‌కి పోవాలా, తెలియదు. కాని త్వరలో టేకప్ చేయాలని కోరుతున్నాను. మెయిన్ డిస్ట్రిక్ట్ రోడ్స్ త్వరితంగా రిపేర్ చేయకపోతే వచ్చే రెయినీ సీజన్‌లో ఇంకా దెబ్బతింటాయి. ఒకటిన్నర సంవత్సరాల నుంచి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత పడిన శ్రమ అంతా వ్యర్థం అవుతోంది. కావలి నుంచి మార్టూరు వరకు, చిల్లకలువ మన్నేరు బ్రిడ్జి మీద ఒక బ్రిడ్జి, చిల్లకలువ మీద రెండు కల్వర్ట్స్ ఒక రోడ్, తరువాత ఇప్పుడు పడిపోయిన బ్రిడ్జ్ పాలేరు బిట్వీన్ టంగుటూరు - సింగరాయకొండ, మూసీ ఇంకా గుండ్లకమ్మ, కల్వర్ట్ నియర్ ఒంగోలు ఇవన్నీ ఒక్కటెసారిగా తీసుకోకపోతే ఇలాంటి దుర్ఘటనలే జరిగే అవకాశం వుంది. అప్పుడే ఒక బస్ పోయింది అన్నారు. అది కనుక పడిపోయి వుంటే 100 మంది చనిపోయేవారు. ఏ పార్టీ అయినా సరే అందరమూ బాధపడేవారం. ఆర్ అండ్ బి వారు వీటిని వెంటనే రిపేర్ చేయాలి. బ్రిడ్జిని ఎక్కువ కేర్ తీసుకుని కట్టాలి. లారీలను రిస్ట్రిక్ట్ చేయాలని ముఖ్యమంత్రి గారు త్వరలో ఈ విషయమై చర్య తీసుకోవాలని కోరుతున్నాను. మా రిక్వైర్‌మెంట్స్ మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. కందుకూరు టు మార్టూరు నేషనల్ హేవే-5.1. బ్రిడ్జ్ ఓవర్ చిల్లకాలువ నియర్ ఉలవపాడు. 2. బ్రిడ్జ్ ఓవర్ మన్నేరు రివర్. 3. 2 కల్వర్ట్స్ ఆన్ లవరివలట్స్ బిట్వీన్ ఉవలపాడు అండ్ సింగరాయకొండ. 4. బ్రిడ్జ్ ఓవర్ పాలేరు రివర్. 5. 2 కల్వర్ట్స్ ఆన్ 2 రివలట్స్ బిట్వీన్ సింగరాయకొండ అండ్ ఒంగోలు. 6. బ్రిడ్జ్ ఓవర్ మూసీ రివర్. 7. బ్రిడ్జ్ ఓవర్ గుండ్లకమ్మ రివర్ 8. 2 స్మాల్ బ్రిడ్జెస్ నియర్ ఆస్టర్ ఒంగోలు టు మద్దిపాడు అండ్ త్రూ ఊగుంట. త్వరలో చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

*శ్రీ టి. చెంచయ్య (సంతనూతలపాడు)*:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కాశిరెడ్డిగారు అన్ని వివరాలు మాట్లాడారు. ప్రధానంగా జాతీయ రహదారిలో మా జిల్లాలో ఎక్కువ భాగం 4, 5 బ్రిడ్జిలున్నాయి. ఒకటి ప్రధానమైన బ్రిడ్జి పాలేరు. ఇక్కడ చెప్పినట్లు 30 టన్నుల బరువు వెళ్ళినట్లు సి.ఇ. గారు చెప్పారు. 30 టన్నుల ట్రక్ పోయిన తరువాత ఒక లారీ పోయింది, దాని తరువాత బస్ కూడా పోయింది ఇది ప్రధానమైన కారణం అనిచెప్పిన దానితో నేను అంగీకరించడం లేదు. దాదాపు 10వ తేదీ 10 గంటలకు సంఘటన జరిగింది. సి.ఇ. గారు ఆంధ్రలో వున్నారా, ఢిల్లీలో వున్నారా, అమెరికాలో వున్నారా? రెండు రోజులు గడిచిపోయిన తరువాత 12న వచ్చారు. పరిస్థితి ఏమిటి? ఈ సంఘటన తెల్లవారే సరికి మొత్తం ఆంధ్రదేశం, భారతదేశం అన్నిచోట్ల పత్రికల ద్వారా ప్రధానమైన భాగంగా అందరూ తెలుసుకున్నారు. జాతీయ రహదారి సి.ఇ. గా వుండి ఖచ్చితంగా ఇన్‌టైంలో రాకుండా దానికి ప్రధానమైన కారణం వారు

చెప్పేది 30 టన్నుల లోడ్ పోయింది అన్నారు. ఆ తరువాత లారీ పోయిందన్నారు. తరువాత బస్ కూడా పోయిందనే కారణం చెప్పడం సరయినది కాదు. అంతకు పూర్వమే ఇది బలహీనంగా వుంది. ఇంజనీరింగ్ ఖచ్చితంగా పరిశీలన చేయవలసిన అవసరం వుంది.

ఇంకా నయం. ఒకరకంగా సంతోషించాల్సిన విషయం. ఆ బస్ కనుక ఆ సంఘటనకు గురయి వుంటే పరిస్థితి చెప్పలేని విధంగా వుండేది. దాని ప్రక్కన పాలేరు ప్రారంభించి 10 సంవత్సరాలయింది. దాని ప్రక్కనే మెయిన్ రహదారి. ఆ రహదారిలో కూడా ఇంతవరకూ డైవర్షన్ లేక ట్రాఫిక్ ఆగిపోవడం జరుగుతోంది. ప్రయాణీకులు ఎంతో అవస్థ పడుతున్నారు. అంతే కాదు అధ్యక్షా, ఇక్కడ త్రోవ ముదిగొండె హైవేలో ఇది ఒక బ్రిడ్జి. ఆ బ్రిడ్జి కూడా 1936లో నిర్మాణం చేసిన బ్రిడ్జి. అక్కడ కూడా కొన్ని గంటల సేపు వెహికల్స్ ఆగిపోతున్నాయి. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. రాజమండ్రి నుంచి పెళ్లి బృందం వస్తున్నది. 12 గంటల సేపు అక్కడ ఆగిపోయింది. ముహూర్తం టైం అయిపోతున్నదని ప్రక్కనే గ్రామంలో వున్న గుళ్లోకి వెళ్లి పెళ్లి చేసుకున్నారు. ఆ రకంగా గంటల తరబడి అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. దాని ప్రక్కన గుండ్లకమ్మ ఒక బ్రిడ్జి వుంది. ఎప్పుడో ఇంగ్లీషు వారు కట్టారు. 1934లో ప్రారంభించిన బ్రిడ్జీలు. 62 సంవత్సరాల నుంచి అందరూ అనుకోవడమే తప్ప మాట్లాడడమే తప్ప ఏమీ చేయడం లేదు. దాదాపు 49 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వుంది. అధికారులు పట్టించుకోలేదు. మంత్రులు పట్టించుకోలేదు. ఇక్కడ కూడా ఊరికే చెప్పడం తప్ప ఈ పనికి ఏరకమైన ప్రాముఖ్యత లేదు. ఇది ఎంత స్పీడ్‌గా జరిపించవలసిన ఆవశ్యకత వుంది. దీనిని పాలక వర్గాలు గమనంలోకి తీసుకుని ఆలోచించడం లేదు. ఆ రకమైన పరిస్థితి ఈ నేషనల్ హైవేకు వచ్చింది. ఎల్లంపల్లి గుండ్లకమ్మ మీద త్రూ వూగుంట దాని ప్రక్క చిన్న బ్రిడ్జి వుంది. దాదాపు 15, 20 లక్షల రూపాయలయితే బాగా వెడల్పు వస్తుంది. విస్తారం అవుతుంది. ఎలాంటి నష్టం లేకుండా పోతుంది. కనీసం 5, 10 లక్షలయినా ఇచ్చి పని ప్రారంభించండి. అక్కడ చాలా మంది దెబ్బతినిపోయారు. చచ్చిపోయారు. వెహికల్స్ తిరగబడిపోతున్నాయి. చిన్న బ్రిడ్జి కూడా కట్టలేని పరిస్థితి వుంది. త్రోవగుంట, పాత పాలేరు వుంది. అసలు ఈ పాలేరు మీద ఇమీడియట్‌గా చర్య తీసుకోవాలి. దాని పక్క డైవర్షన్ చప్టా రోడ్ వేసి దానికి కావలసిన పనులు యుద్ధ ప్రాతిపదిక మీద కార్యక్రమం తీసుకోవాలని నేను మనవి చేస్తున్నాను. ఇందాక గౌరవ సభ్యులు కాశిరెడ్డిగారు చెప్పారు. ట్రాన్స్‌పోర్ట్ అంతా కూడా మా జిల్లాలో వుంది. నిర్మాణంలో వున్న రోడ్లు హైవే కాని, ఆర్ అండ్ బి కాని జడ్.పి. కాని కనిగిరి అనేక ప్రాంతాలలో డైవర్ట్ కావడం లేదు. మొత్తం జిల్లాలో వున్న రోడ్లు అధ్వాన పరిస్థితిలో వున్నాయి. పాడైపోతున్నాయి. ప్రయాణీకులు కూడా ఎక్కువ టైం వేస్ట్ చేసుకోవలసి వస్తున్నది. తాగడానికి నీళ్లు, తిండీ తిప్పలు దొరకని పరిస్థితి వుంది. ఇవన్నీ ఆలోచించి

12.50 మ. ప్రకాశం జిల్లాకు 3, 4 బ్రిడ్జిలు పాలేరు తరువాత పాత పాలేరు, త్రోవగుంట బ్రిడ్జి, దాని తరువాత ఎల్లంపల్లి దగ్గర బ్రిడ్జి, గుండ్లకమ్మ దగ్గర పెద్ద బ్రిడ్జి

బాగా దెబ్బతినిపోయి వున్నాయి. ఈ బ్రిడ్జెస్ అన్నీ ఈనాడు శిథిలావస్థలో వున్నాయి. ఈరోజు ఈ బ్రిడ్జి పడిపతే, రేపో మరొకటి పడిపోవచ్చు. ఆరకంగా ఆలోచించి అన్ని బ్రిడ్జిల విషయంలో చర్య తీసుకోకపోతే సమస్య అవుతుంది. గతంలోనే వీటి కోసం రూ. 30 కోట్లతో ఎస్టిమేషన్ వేయడం జరిగింది. కనీసం రూ. 100 కోట్లు వుంటే నాలుగు బ్రిడ్జిలు పూర్తి అవుతాయి. ఆరకంగా యిచ్చి ఆదుకొని, ప్రకాశం జిల్లాలో నేడు నెలకొని వున్న పరిస్థితిని సరిచేయాలని మనవి చేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ డి. ఆంజనేయులు (కొండపి)*:- అధ్యక్షా, పాలేరు బ్రిడ్జి కొండపి కాన్‌స్టిట్యుయెన్సీలో వుంది. ఇది బాగుందనే అనుకున్నాము. కానీ యిక్కడే దుర్ఘటన జరిగింది. ముఖ్యంగా మేదరమెట్ల దాటిన తరువాత ఎల్లంపల్లి బ్రిడ్జి వుంది. ఆ తరువాత చిన్న బ్రిడ్జి, ముదిగొండ బ్రిడ్జి ఈరోజో రేపో కూలుతుంది అన్నట్లుగా, మనిషి నడిస్తేనే పడిపోతుందేమో అనే పరిస్థితిలో వుంది. పాలేరు బ్రిడ్జి ఆల్‌రెడీ పడిపోయింది. మూసీనది మీద వున్న బ్రిడ్జి, మన్నేరు బ్రిడ్జి, పాత పాలేరు బ్రిడ్జి శిథిలావస్థలో వున్నా పట్టించుకోకుండా, గత 14, 15 సంవత్సరాలుగా కల్వర్టు ద్వారా డైవర్ట్ చేసి నడిపిస్తున్నారు. అందువల్ల యావరేజీన నెలకు 20 రోజులు 10, 15 గంటలపాటు ట్రాఫిక్ జాం అవుతోంది. చిన్న బ్రిడ్జిల మీద ట్రాఫిక్ జాం కావడం వల్ల ప్రజలు యిబ్బందులు పడుతున్నారు. ఇమీడియేట్‌గా సెంట్రల్ గవర్నమెంట్‌తో మాట్లాడి, యాక్షన్ తీసుకొని ఈ బ్రిడ్జెస్‌ను యుద్ధ ప్రాతిపదిక మీద చేపట్టవలసిందిగా కోరుతున్నాను. ట్రాఫిక్ డైవర్షన్ కారణంగా నా నియోజకవర్గంలోని రోడ్లు పాడైనాయి. ఆ విషయంలో కమిటీని వేసి రోడ్ల మరమ్మతుల కోసం గ్రాంట్స్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు స్పెషల్ కేసుగా తీసుకొన ప్రకాశం జిల్లాలోని బ్రిడ్జెస్ అన్నింటినీ పునరుద్ధరించాలని కోరుతున్నాను. బ్రిడ్జిల విషయంలో స్పెషల్ రిపోర్టు తెప్పుకొని, కేంద్రంతో పర్స్యూ చేసి వెంటనే చేపట్టాలి. అంతే కాకుండా ఈ బ్రిడ్జెస్ వెడల్పు తక్కువగా వున్నాయి. నిమిషానికి 15, 20 వెహికిల్స్ వెళ్లే నేషనల్ హైవే అది. వెడల్పు బ్రిడ్జిలను వెంటనే కట్టించవలసిందిగా తమ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. కేంద్రంతో సంప్రదించి అర్జెంటుగా చేయాలని మరీ మరీ కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ బద్దం బాల్‌రెడ్డి*:- అధ్యక్షా, ఇది నేషనల్ హైవే నం.5 గురించిన అంశం. మద్రాసు నుంచి విజయవాడకు వచ్చే దోవలో పాలేరు వంతెన వుంది. స్టీల్ గర్డర్స్ వంతెన యిది. చాలా పాత వంతెన. బ్రిటిష్ ప్రభుత్వంలో 1934లో నిర్మాణం చేయడం జరిగింది. ఇప్పటికి నిర్మించి 62 సంవత్సరాలు పూర్తి అవుతుంది. స్టీల్ గర్డర్స్ వున్న బ్రిడ్జెస్ విషయంలో చాలావరకు అవి తుప్పుపట్టి వాటి లైఫ్ తగ్గిపోతున్నది. దీనిపైన కేవలం 16.5 టన్స్ బరువుగల లారీలు మాత్రమే పోవాలి అనే హెచ్చరిక వుండవలసింది. ఆ బ్రిడ్జిపై 30 టన్నుల బరువుగల లారీ పోవడం వల్ల పడిపోవడం జరిగింది. ఎన్ని సంవత్సరాలుగా ఇట్లా కెపాసిటీని మించిన బరువుతో లారీలు పోతున్నాయో ఆర్

అండ్ బి వారికి తెలియదా అని అడుగుతున్నాను. భారీ వర్షాల కారణంగా ప్రతి రోజూ ఏదో ఒక జిల్లాలో వంతెనలు కూలడం, లారీలు బస్సులు నీటిలో కొట్టుకుపోవడం, మనుషులు చనిపోవడం మనం చూస్తున్నాము. ఈ సంఘటనలో ఒక్కరికి కూడా ప్రాణహాని జరగలేదు. భగవంతుని దయవల్ల ప్రాణహాని జరగనందుకు సంతోషిస్తున్నాను. ఆర్ అండ్ బి నేషనల్ హైవే ఇంజనీర్లు బ్రిడ్జ్ లైఫ్ విషయం తెలిసినప్పటికి, పది సంవత్సరాలు క్రితమే క్రొత్త బ్రిడ్జి కట్టాలనే ప్రపోజల్ వున్నప్పటికి ఎందుకు ఆ విషయంలో శ్రద్ధ తీసుకోలేదని అడుగుతున్నాను. నేషనల్ హైవే క్రింద కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో వున్న బ్రిడ్జెస్ విషయంలో, కాజ్‌వేలు, బ్రిడ్జిలు ఏవయితే వున్నాయో, వాటి విషయంలో ఎక్కువ చొరవ తీసుకొని యుద్ధ ప్రాతిపదిక మీద ఎందుకు నిర్మాణం చేపట్టలేదని అడుగుతున్నాను. ఈ బ్రిడ్జి వెడల్పు కూడా తక్కువ వుంది. మద్రాసు, విజయవాడలను కలువుతున్న యింత పెద్ద నేషనల్ హైవే మీద వున్న వంతెనలను వెడల్పు చేయడం ఎంతయినా అవసరం. ట్రాన్స్‌పోర్ట్ రోజూ రోజుకూ పెరుగుతున్నట్లు జిల్లా శాసనసభ్యులందరూ చెబుతున్నారు. 24 గంటలు రద్దీతో నడిచే బ్రిడ్జి యిది. ఒక్క క్షణం కూడా విరామం వుండదని చెబుతున్నారు. పదవ తేదీ ఉదయం పది గంటలకు బ్రిడ్జి పడిపోయింది. 12వ తేదీ నాడు నేషనల్ హైవే ఇంజనీర్ దాన్ని సందర్శించడం ఎంతవరకు సమంజసం? రెండు రోజుల తరువాత పోవడం భావ్యమా? ఆరోజు పోవచ్చు కదా. వారు ఆరోజే ఎందుకు పోలేదని అడుగుతున్నాను. ఈరకంగా నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు ఏరకంగా యిబ్బంది పడుతున్నారనేది కూడా ఆలోచించాలి. నేషనల్ హైవే మీద ట్రాఫిక్ ఒక గంట ఆగుతే, కిలోమీటర్ల దూరం వరకు ట్రాఫిక్ జామ్ అయి ప్రజలు యిబ్బందులు పడతారు. ట్రాపిక్ డైవర్ట్ చేస్తున్నారన చెబుతున్నారు. ప్రస్తుతం సింగరాయకొండ, కందుకూరు, కనిగిరి, పొదిలి, చీమకుర్తి మీదగా ట్రాఫిక్‌ను మళ్లించడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. రెండు, మూడు రోజులు గడిచినా ఈ విషయంలో ప్రభుత్వం ముందుకు రాకపోవడం జరిగింది. పూర్తిగా కూలిపోతే, లేదా వంతెన పడిపోతే లేదా ప్రాణ నష్టం జరిగితే తప్ప ప్రభుత్వం పట్టించుకోదా అని అడుగుతున్నాను. 4 సంవత్సరాల క్రితం ఘటకేసర్ దగ్గర యిదే విధంగా జరిగింది. పాత బ్రిడ్జి పడిపోతే క్రొత్త బ్రిడ్జి కట్టారు. బ్రిడ్జి మొత్తం నిర్మాణం చేస్తారా లేదా అనేది స్పష్టంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను. తెలంగాణా, రాయలసీమ, కోస్తా ప్రాంతాలలోని హైవేస్ మీగ స్టీల్ గర్డర్స్‌తో నిర్మించిన వంతెనలు ఏవేతే వున్నాయో, వాటిని మార్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రపోజల్ వంపాలని తమ ద్వారా కోరుతున్నాను. ఇవన్నీ కూడా స్వాతంత్ర్యానికి పూర్వం కట్టిన బ్రిడ్జిలు. వీటికి తుప్పు పట్టి లైఫ్ తగ్గిపోతున్నది. ఈ బ్రిడ్జిలను సిమెంట్, కాంక్రీట్‌తో నిర్మించడంతో బాటు వీటిని వెడల్పు చేయడం కూడా ఎంతో అవసరం. ఏదైనా అవసరం వుంటే ముందుగా మనం కాజ్‌వేస్ నిర్మాణం చేసుకుందాము. నేషనల్ హైవేస్ మీద గతంలో కర్వ్స్ ఎక్కువగా వుండేవి. అందువల్ల ఎక్కువగా యాక్సిడెంట్స్ జరిగేవి. కర్వ్స్ తగ్గే విధంగా, రోడ్లు స్ట్రెయిట్‌గా వుండే విధంగా ప్రపోజల్స్ పెట్టడం అవసరం. నేషనల్ హైవేస్ మీద ట్రాఫిక్ స్పీడుగా

నడుస్తుంది. లారీలు, బస్సులు స్పీడుగా పోవడానికి అనుకూలంగా వుండే విధంగా కర్వ్స్ తగ్గించాలి. మన రాష్ట్రంలో నేషనల్ హైవే రోడ్స్ ఎన్నో కలుస్తూ వుంటాయి. అందువల్ల తప్పకుండా కర్వ్స్‌ను తగ్గించడానికి, తద్వారా యాక్సిడెంట్స్ తగ్గించడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. బ్రిడ్జెస్‌ను కర్వ్స్ లేకుండా స్ట్రెయిట్‌గా కట్టడం కోసం మన ప్రభుత్వం ప్రపోజల్స్ పంపవలసిన అవసరం వుంది. ప్రకాశం జిల్లాలోని మిగతా రోడ్లను గురించి కూడా గౌరవ సభ్యులు చెప్పారు. మనకున్న నేషనల్ హైవే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఆర్ అండ్ బి రోడ్స్ విషయంలో కన్వెక్టెడ్ రోడ్స్ మరియు బ్రిడ్జెస్ ద్వారా స్ట్రెయిట్‌గా వచ్చి నేషనల్ హైవేలో కలవకుండా పార్లల్ రోడ్స్ వేయడం వల్ల నేషనల్ హైవే మీద రద్దీ కొంతవరకు తగ్గుతుంది.

చివరగా యీ బ్రిడ్జిని కొత్తగా నిర్మాణం చేయాలని కోరుచున్నాను.

1.00 మ.

గత మూడు, నాలుగు నెలల నుండి రిపేర్ చేయాలని కాదు; కొత్త బ్రిడ్జిని కట్టాలని డిమాండ్ వున్నది. డైవర్షన్ త్వరగా ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా యుద్ధ ప్రాతిపదిక మీద యీ కార్యక్రమాన్ని చేయాలని కోరుచున్నాను.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:-* ది. 10-9-96న 10.30 నిమిషాలకు నేషనల్ హైవే నెం.5 మద్రాసు - కలకత్తా రోడ్డులో, ప్రకాశం జిల్లాలో టంగుటూరు - సింగరాయకొండల మధ్య వున్న పాలేరు బ్రిడ్జి కూలిపోవడం జరిగింది. దానివల్ల ఆ జాతీయ రహదారిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగి ప్రయాణీకులు యిబ్బందులపాలు అయి చాలా బాధ పడుతున్నారు. అంతే కాకుండా బ్రిడ్జిని దాదాపు రూ. 3.90 లక్షల ఖర్చుతో 1931లో ప్రారంభించి, 1934 ఆగస్టు 1న రూ. 386 లక్షలతో నిర్మాణం చేశారు. ఇరిగేషన్ ఇంజనీరింగ్ విభాగం, సర్ ఆర్థర్ కాటన్ ఆధ్వర్యంలో జరిగింది. ఎప్పుడో బ్రిడ్జి నిర్మాణం జరిగినా స్వతంత్రం వచ్చి 50 సంవత్సరాలు అయినా మన గవర్నమెంటు వారు ఒక్క వంతెన కూడా నిర్మించకపోవడం వల్ల నేషనల్ హైవేలో ఎంత ఇబ్బందికరంగా వుంటుందో కూడా మీ అందరికి తెలుసు. ఇప్పటికైనా కూడా ప్రభుత్వం వారు యుద్ధ ప్రాతిపదిక మీద తీసుకుని అక్కడ వున్న గుండ్లకమ్మ మీద వెంటనే నిర్మించాలని కోరుచున్నాను. కేంద్ర ప్రభుత్వానికి సంబంధంగా వారు నిధులు వెచ్చించినా యీ నేషనల్ హైవే 5 గాని, 9 గాని ఎన్నో హైవేస్ వున్నాయి. ఈ వంతెన కూలిపోవడం వల్ల ఆర్ అండ్ బి వారు కందుకూరు, కనిగిరి, పొదిలి, వినుకొండ మీదుగా హైదరాబాదు వెళ్లాలని అన్నారు. మా నియోజకవర్గం నుంచి హైదరాబాదుకు చీమకుర్తి, ఒంగోలు డైవర్షన్ రోడ్డు కేటాయించడం వల్ల వర్షాలతో కృంగిపోయి, రోడ్ల మీద ట్రాఫిక్ అంతరాయం జరిగింది. కాబట్టి, వెంటనే ప్రభుత్వం వారు శ్రద్ధ తీసుకుని త్వరలో నిర్మాణం యుద్ధ ప్రాతిపదిక మీద చేయాలని కోరుచున్నాము. అలాగే, యీ వంతెన కూలడం వల్ల ప్రాణ నష్టం జరగనందుకు సంతోషం. అలాగే, యీనాడు ప్రక్కనే వుండే వంతెన కూడా దాదాపు కూలిపోయే పరిస్థితి వున్నదని చెప్పారు. అధికారుల నిర్లక్ష్యం లేకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను.

*రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని వచ్చిన విషయములు: జాతీయ రహదారిపై టంగుటూరు - సింగరాయకొండల మధ్య గల వంతెన కూలిపోవుట గురించి.*

*శ్రీ ఎన్. శ్రీరాములు (దర్శి)*:- అధ్యక్షా, ఈనాడు మొన్న కురిసిన వర్షపాతం వల్ల జాతీయరహదారిపై వున్న బ్రిడ్జి కూలిపోయింది. దాని వల్ల అక్కడ రాకపోకలకు చాలా అంతరాయం ఏర్పడింది. డైవర్షన్ రోడ్లలో పోవడం వల్ల అక్కడ వున్నటువంటి రోడ్లు చాలా చెడిపోయాయి. అంతకు ముందు నామమాత్రంగా వున్న యీ రోడ్లు అన్ని కూడా డైవర్షన్ వల్ల చాలా దెబ్బతిన్నాయి. 1934లో యీ బ్రిడ్జిని బ్రిటిష్ ప్రభుత్వం వారు కట్టారు. ఇప్పటికి కూడా చాలా బ్రిడ్జిలు శిథిలావస్థలో వున్నాయి. ఇవాళ కన్‌స్ట్రక్షన్ చేయకుండా కొన్ని డైవర్షన్ రోడ్లు యిచ్చి చేశారు. అవన్ని ఇంతవరకు పూర్తికాలేదు. మద్దిపాడు దగ్గర బ్రిడ్జి చాలా నారోగా వున్నది. ట్రాఫిక్ పోవడానికి అవకాశం లేదు. అలాంటి రోడ్డులో రెండు వాహనాలు పోవు. అలాంటి రోడ్లను వైడెన్ చేస్తే రెండు బండ్లు పోవడానికి - ట్రాఫిక్ త్వరగా పోవడానికి అవకాశం వుంటుంది. అధ్యక్షా, పారెలల్‌గా ఒక జాతీయ రహదారిని ఏర్పాటుచేస్తే బాగుంటుంది. దత్తలూరు మీదుగా కనిగిరి, పాలేరు, పొదిలి, దర్శి యీ ప్రాంతం గుండా పోయినట్లయితే చాలా చక్కగా హైదరాబాద్‌కు రూటు ఏర్పడుతుంది. దగ్గర కూడా అవుతుంది. యీ రూటును సర్వే చేయించి, మన ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంటు వారిని ఒప్పించి దాని అనుమతి తీసుకుని ఆ రోడ్డు నిర్మించినట్లయితే, కొంత ట్రాఫిక్ తగ్గడానికి అవకాశం వున్నది. కావున, డైవర్షన్ రోడ్లన్నిటికి యుద్ధ ప్రాతిపదికపై బ్రిడ్జిలన్నిటికి కూడా తొందరగా రిపేర్ చేయించాలి. లేకపోతే ట్రాఫిక్ ఆగిపోయే అవకాశం వున్నది. వీటన్నిటికి కూడా ప్రభుత్వం ఒక సీనియర్ ఇంజనీరింగు ఆఫీసర్‌ను వేసి దర్యాప్తు చేయించి రూ. 10 కోట్లు కేటాయించి చేయాలి. యీ బ్రిడ్జిని అతి త్వరగా యుద్ధ ప్రాతిపదిక మీద రిపేర్ చేయవలసిందిగా కోరుచున్నాను,

*శ్రీ పి. రాంభూపాల్‌రెడ్డి (గిద్దలూరు)*:- అధ్యక్షా, టంగుటూరు, సింగరాయకొండ మధ్య పడిపోయిన బ్రిడ్జి గురించి శాసనసభ్యులంతా చాలా వివరంగా తెలియచేశారు. ఆనాడు వున్న లారీలు, ట్రాన్స్‌పోర్టు, ప్రజలు తిరిగే పరిస్థితి చూస్తే నాటికీ, ఆనాటికీ కొన్ని వందల రెట్లు పెరిగింది. ఆనాడు బ్రిటిష్‌వారు కట్టిన బ్రిడ్జిని గత 50 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ దాని గురించి ఎప్పుడూ పట్టించుకోలేదు. ఏది అయినా సరే, దానికి కూడా నిర్దుష్టమైన టైమ్‌ను ఏర్పాటు చేస్తారు ఇంజనీరింగు వారు. ఆ బ్రిడ్జి యొక్క పరిస్థితిని పరిశీలించి చర్య తీసుకుంటే బాగుంటుంది. ఆనాడు విజయవాడలో 301 వాహనాలు వున్నాయి. దానికి అనుగుణంగా సరిపోను బ్రిడ్జిలు కట్టారు. యీనాడు కావలసిన మేరకు నిర్మాణం చేసుకోవలసి వున్నది. ఈనాడు కలకత్తా నుంచి మద్రాసు వరకు యీ రహదారి వున్నది. నేను కూడా అనేక పర్యాయాలు యీ రహదారిపై వెళ్తూ వుంటాను. కొన్ని పర్యాయాలు రాత్రిపూట ట్రాఫిక్ ఆగిపోవడం వల్ల అక్కడే వుండిపోవాల్సి వస్తుంది. ఇట్లాగే, చిలకలూరిపేట దగ్గర పాత బ్రిడ్జిలు వున్నాయి. పాతవే కాకుండా, ఇరుకైన బ్రిడ్జిలు వున్నాయి. వీటిని కూడా మనం వెంటనే చర్య తీసుకుని కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా కొన్ని నిధులు సేకరించి అన్ని బ్రిడ్జిలను చేపట్టాల్సిన అవసరం వున్నది. గతంలో యీ బ్రిడ్జిలన్ని కూడా గడ్డర్స్ ద్వారా నిర్మాణం జరిగిందని వారికి తెలిసిన విషయమే. ఈనాడు ఆ

1.10 మ. గర్డర్స్ తుప్పుపట్టి విరిగిపోయే ప్రమాదం వుంది. అందువల్ల ఆర్.సి.సి బ్రిడ్జెస్ ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. అంతే కాకుండా ఈనాడు ట్రాన్స్‌పోర్టు ఎంతో పెరిగిపోయింది.

ఛైర్మన్:- బ్రీఫ్‌గా చెప్పండి.

శ్రీ పి. రాంభూపాల్‌రెడ్డి:- నేను బ్రీఫ్‌గానే మాట్లాడతాను. మద్రాసు నుంచి కలకత్తా వరకు నేషనల్ హైవే వుంది. బెంగుళూరు టు హైదరాబాదు నేషనల్ హైవే వుంది. కర్నూలు నుంచి నంద్యాల మీదుగా నేషనల్ హైవే, ఒంగోలు నుంచి నంద్యాల వరకు నేషనల్ హైవేగా మార్చితే కొన్ని వెహికల్స్‌ను డైవర్ట్ చేయడానికి వీలవుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఏదిఏమైనప్పటికీ ఈ బ్రిడ్జిని 10 రోజుల్లో పూర్తిచేస్తామని ముఖ్యమంత్రిగారు అన్నందుకు అభినందిస్తున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, భారతదేశంలోనే 5వ నెంబరు జాతీయ రహదారికి ప్రాధాన్యత వుంది. విజయవాడ – మద్రాసుల మధ్య దాదాపు ఐదు బ్రిడ్జిలు చాలా దీర్ఘకాలంగా వుంటూ వున్నాయి. ఇక్కడ గంటల తరబడి ట్రాఫిక్ స్తంభిస్తున్న విషయం ప్రతినిత్యం చూస్తున్నాము, ఈ బ్రిడ్జికి 62 సంవత్సరాల చరిత్ర వుంది. నేషనల్ హైవేస్ మీద యిటువంటి కాలం చెల్లిన బ్రిడ్జిలను కొనసాగించడం చాలా అనర్థదాయకం. నేషనల్ హైవేస్ మీద వున్న 50 సంవత్సరాలు దాటిన బ్రిడ్జిలకు మరమ్మతులు లేదా కావలసిన చర్యలు తీసుకోవడం కోసం ఆలోచించవలసిన అవసరం వుంది. 5 రోజులుగా ట్రాఫిక్ డైవర్ట్ చేసినట్లుగా చెబుతున్నారు. మాకున్న సమాచారం ప్రకారం డైవర్ట్ చేయబడిన రూట్‌లో కూడా కనీస సౌకర్యాలు, రహదార్లు సరిగా లేక ప్రయాణీకులు యిబ్బంది పడుతున్నట్లుగా తెలుస్తోంది. అందువల్ల 4, 5 రోజుల్లో బాగుపడే విధంగా చర్యలు తీసుకోవడం అవసరం వుందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా యిటువంటి బ్రిడ్జిల మీద 30 టన్నుల వెహికల్స్ వెళ్లడం చాలా ప్రమాదకరమైన విషయం. జనరల్‌గా లారీలు 9, 10 టన్నుల బరువుగలవి వెళతాయి. ఆ బ్రిడ్జిలకు 16 టన్నుల వరకు కెపాసిటీ వుంది. 30 టన్నుల బరువుగల వెహికల్స్ వస్తే వాటిని నివారించవలసిన అవసరం, చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. అనధికారికంగా ఎక్కువ టన్నుల లోడుతో వచ్చే లారీల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని, అటువంటి వాటిని నివారించవలసిన అవసరం వుంది.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి:- అధ్యక్షా, ఇది జాతీయ రహదారి. జాతీయ రహదార్లకు కేంద్ర ప్రభుత్వం డబ్బు యిస్తుంది. ఎందుకు యింత పాతవి అట్లాగే వుంచారు? ఆనాడు 2, 3 టన్నుల బరువు మోయగల బ్రిడ్జిలను కట్టారు. కానీ నేడు 30 టన్నుల నుంచి 50 టన్నుల దాకా గల లారీలు పోవడం వల్ల ఆ బ్రిడ్జిలు ఆగడంలేదు. ముందుగానే యింజనీర్లు ఎందుకు ఆలోచన చేయడంలేదు? కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు వ్రాయడంలేదు? బ్రిడ్జిలు కూలేదాకా ఎందుకు చర్యలు తీసుకోవడంలేదనేది అర్థం కాని సమస్య. మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం వున్నది. యిటువంటివి ముందుగా ఎందుకు పసిగట్టలేకపోతున్నాము? ఎక్కువ లోడుతో వెహికల్స్ వస్తే బ్రిడ్జిలు

కూలిపోతాయి. వాటిని కెపాసిటీకి తగినట్లుగా బలోపేతం చేయవలసిన అవసరం వుంది. జాతీయ రహదారి కనుక కేంద్రమే డబ్బు భరిస్తుంది. బ్రిడ్జి కూలి యిన్ని రోజులయింది. ట్రాఫిక్‌ను డైవర్ట్ చేశారు. ఆ గ్రామీణ రోడ్లకుయింత బరువు మోసే శక్తి లేదు. గ్రామీణ, జిల్లా రహదార్ల వైపు ట్రాఫిక్‌ను మరలించారు. ఆ రోడ్లు క్రుంగుతున్నాయి. బ్రిడ్జిల వెడల్పు కూడా తక్కువ వుంది. ఇందువల్ల క్రొత్త సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. వీలైనంత త్వరగా ఈ బ్రిడ్జిని పునరుద్ధరించవలసిందిగా కోరుతున్నాను. ఇప్పటివరకు ఏమి చేశారు? ఏమి చేస్తారు? చెప్పవలసిందిగా కోరుతున్నాను.

*ముఖ్యమంత్రి తరపున అటవీ శాఖ మంత్రి (డాక్టర్ ఎన్. జనార్ధనరెడ్డి):-* అధ్యక్షా, అయిదవ జాతీయ రహదారిలోని మద్రాసు - విజయవాడ సెక్షనుపై సింగరాయకొండ - టంగుటూరు మధ్య 271/8 కిలోమీటరు నుంచి 272/4 కిలోమీటరు వరకు పాలేరు వంతెన యున్నది. ఈ వంతెన స్లాబులోని కొంతభాగం 10-9-1996 తేదీన ఉదయం సుమారు 10.30 గంటలపుడు కూలిపోయింది.

2. ఈ వంతెనను 1934 సంవత్సరంలో నిర్మించడం జరిగింది. ఇది F9 స్పాన్‌లతో స్టీల్ గిర్డరు వంతెన. ఒక్కొక్క స్పాన్ 20 మీటర్లు. కార్బ్‌కు కార్బ్‌కు మధ్య వంతెన వెడల్పు 5.5 మీటరు (18 అడుగులు) ప్రతి స్పాన్ 2.15 మీటర్ల పొడవుతో 9 ప్యానల్స్‌ను కలిగి వుంది. 10 క్రాస్ గిడ్డర్లు వున్నాయి. ఇవి రెండు ప్రధాన స్టీల్ ట్రస్సెస్‌పైన వున్నాయి.

3. ఈ వంతెనపై 19.5 టన్నుల వరకు లోడు గల వాహనాలు మాత్రమే వెళ్లాలని నిర్బంధం వుంది.

4. సుమారు 30 టన్నుల లోడుతో భారీ ట్రక్కు ఈ వంతెనపై వెళ్లిన కారణంగా వంతెనలో కొంత భాగం కూలిపోయింది. 2వ పైర్‌కు ఆనుకొని, మద్రాసు వైపు నుంచి 2వ స్పాన్‌లో సుమారు 2.3 మీటర్ల పొడవున స్లాబు వంతెన మొత్తం వెడల్పున అంటే 5.5 మీటర్ల వెడల్పున పోయిపోయింది. చివరి ప్యానల్ డెక్ స్లాబ్ మాత్రమే కూలిపోయింది. అయితే, స్లాబు కట్టడం పదిలంగా వుంది. మెయిన్ స్టీల్ ట్రస్సెస్‌కు గాని, క్రాస్ గిర్డర్స్‌కు గాని ఎటువంటి నష్టం వాటిల్లలేదు.

5. జాతీయ రహదారుల చీఫ్ ఇంజనీరు 12-9-1996 తేదీన వంతెనను తనిఖీ చేశారు. నదిలో వరదనీటి ప్రవాహం ఉధృతంగా వుంది. అయినప్పటికీ, నష్టం జరిగిన వంతెనకు మరమ్మతులు చేయించడం కోసం రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్లు ఏర్పాట్లు చేస్తున్నారు. బహుశా, సుమారు 10 రోజుల్లో ట్రాఫిక్‌ను పునరుద్ధరించడం జరుగుతుంది.

6. ప్రస్తుతం సింగరాయకొండ నుంచి కందుకూరు, కనిగిరి, పొదిలి, చీమకుర్తి మీదుగా ఒంగోలుకు రాష్ట్ర రోడ్డుపై ట్రాఫిక్‌ను మళ్లించడమయింది. అధ్యక్షా, ఈ యొక్క రోడ్డు మీద (5వ నేషనల్ హైవే మీద) దాదాపు ఏడు యిటువంటి బ్రిడ్జెస్ వున్నాయి. ఈ బ్రిడ్జెస్ 1934లో బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో కట్టినవి. వీటిని కొంత

మార్చాలని, ఈ ప్రణాళికలో క్రొత్తగా వంతెనలు నిర్మించాలని మనం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు, మినిస్ట్రీ ఆఫ్ సర్వే అండ్ ట్రాన్స్‌పోర్టుకు వ్రాసి పంపడం జరిగింది. హాదాపు మన్నేరు, పాలేరు, టంగుటూరు, మూసీ, ముదిగొండ, గుండ్లకమ్మ మొదలగు ప్రాంతాలలో ఈ బ్రిడ్జిలను క్రొత్తగా నిర్మించవలసిన అవసరం వుంది. ఈరోజు బిల్డ్ ఓన్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ అనే దాని మీద ప్రైవేటైజేషన్ కోసం ఏడు బ్రిడ్జిలను రూ. 50 కోట్ల అంచనాతో ప్రపోజ్ చేయడం, సెంట్రల్ గవర్నమెంట్‌కు పంపడం జరిగింది. సెంట్రల్ గవర్నమెంట్ నుంచి క్లియరెన్సు కోసం వెయిట్ చేస్తున్నాము. ఈ యొక్క బ్రిడ్జి మీద ఆరోజు 30 టన్నుల బరువు గల లారీ క్రాస్ అయింది. వెంటనే ఒక బస్సు రావడం జరిగింది. బస్సు డ్రైవరు యొక్క అప్రమత్తత కారణంగా ప్రమాదం తప్పిపోయింది. వెంటనే ట్రాఫిక్‌ను వేరే రోడ్డు మీదకు మళ్లించడం జరిగింది. గౌరవ సభ్యులంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ డైవర్ట్ చేసిన కారణంగా జిల్లాలోని మిగతా రోడ్లు, హెవీ ట్రాఫిక్ కారణంగా చెడిపోయాయని రిపెయిర్స్ అవసరమని అంటున్నారు. కాశిరెడ్డిగారు, చంద్రశేఖర్, వెంకటరెడ్డి, శివరాం, చెంచయ్య, ఆంజనేయులు, బాల్‌రెడ్డి, వెంకటరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, శ్రీరాములు, రాఘవరెడ్డి, సుబ్బరాజు మొదలగు గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఆ హైవే మీద ఏ బ్రిడ్జికి అయినా ప్రమాదం ఏర్పడే అవకాశం వుందని తెలియజేశారు, వెంటనే అధికారులకు ఆదేశాలు యిస్తున్నాము. బ్రిడ్జిలు అన్నిటిమీద లోడ్ టెస్టులు చేసి, రిపెయిర్స్ వెంటనే చేపట్టి ఫ్యూచర్‌లో యిటువంటి ప్రమాదాలు ఏర్పడకుండా జాగ్రత్తపడాలని కోరుతున్నాము. ఈ బ్రిడ్జితో సహా మిగతా బ్రిడ్జిల మీద కాషన్ బోర్డులు వుంచాము. 16.5 మెట్రిక్ టన్నుల కంటే అధికంగా బరువు వుంటే వెళ్లవద్దని కాషన్ బోర్డులు పెట్టాము. ఈ చర్య ట్రాన్స్‌పోర్ట్ అండ్ పోలీస్ డిపార్ట్‌మెంట్ వారు తీసుకోవలసి వుంటుంది. రోడ్డు మీద ట్రాఫిక్ డైవర్ట్ చేసిన విషయంలో ట్రాన్స్‌పోర్ట్ అండ్ పోలీస్ డిపార్ట్‌మెంట్స్ వారు కోఆపరేట్ చేస్తున్నారు. ఎక్కడా యిబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను మళ్లించడం, యిబ్బంది లేకుండా చూసుకోవడం జరుగుతోంది.

1.20 అధ్యక్షా, చంద్రశేఖర్‌గారు మాట్లాడుతూ, ఎక్స్‌ప్రెస్ హైవే చేయమని
ఉ. ప్రపోజ్ చేశారు. ఆల్‌రెడీ చేశాం. But nobody is coming forward to take up the work.

అయితే ఎవరూ ముందుకు రావడంలేదు. ఏడు బ్రిడ్జిలకు గాను 50 కోట్ల రూపాయలతో అంచనా వేయడం జరిగింది. వాటిని బిల్డ్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌పోర్టు (బి.ఓ.టి) పద్ధతిలో తీసుకొంటున్నాం. ఈ విషయమై, మినిస్ట్రీ ఆఫ్ సర్ఫేస్ ట్రాన్స్‌పోర్టుతో సంప్రదించడం జరుగుతున్నది. అవసరమయితే ముఖ్యమంత్రిగారు అధికారులు కూడా ఢిల్లీకి వెళ్లి ప్రయత్నం చేస్తారు.

చెడిపోయిన రోడ్లు గురించి చాలా మంది సభ్యులు చెప్పారు. ఆ రోడ్లను బాగుచేసేందుకు తగిన చర్యలు తీసుకొంటాం. ముఖ్యంగా దెబ్బతిన్న 2.3 మీటర్ల భాగం ఏదయితే వుందో దానిని బాగు చేసేందుకు కావలసిన మెటీరియల్‌ను ఈరోజు

నైట్‌కే మద్రాస్ నుంచి తెప్పించి, 10 రోజుల్లో పనిని పూర్తిచేసి, లోడ్ టెస్ట్ చేసి, అవసరమయితే మిగిలిన బ్రిడ్జిల మీద కూడా లోడ్ టెస్ట్ చేసి అనుకూలంగా వుంటే, 10, 15 రోజుల్లోనే ట్రాఫిక్ అలా చేస్తామని మీకు సవినయంగా చెవుతున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్:- అధ్యక్షా, ఎక్స్‌ప్రెస్ హైవే గురించి లాస్ట్ టైమే గ్లోబల్ టెండర్సు పిలిస్తే, కొన్ని ఫారిన్ కంపెనీలు వచ్చాయని నా దృష్టిలో వుంది. ఇప్పుడు మంత్రిగారు లేదంటున్నారు. మరొకసారి, మినిస్ట్రీ ఆఫ్ సర్ఫేస్ ట్రాన్స్‌పోర్టుతో సంప్రదించండి. బ్రిడ్జిల మీద హెవీ లోడ్‌తో లారీలు పోతుంటాయి. ఇందులో ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ వాళ్ల బాధ్యత కూడా వుంది. కొన్ని కంపెనీలు ఇప్పుడు ఏమిచేస్తున్నాయంటే మొత్తం ఎక్విప్‌మెంట్ డిస్‌మ్యాంటిల్ చేసి తీసుకొని వెళ్లకుండా, మొత్తం మాన్యుఫ్యాక్చర్ చేసి, పెద్ద, పెద్ద స్ట్రక్చర్స్‌తో తీసుకొని వెళ్లుతున్నారు. దానివల్ల బ్రిడ్జిల మీద హెవీ లోడ్ పడుతున్నది. గతంలో విజయవాడలో కూడా ఇదేవిధంగా జరిగితే, కొన్ని నెలలపాటు బ్రిడ్జి పనికిరాకుండా పోయింది. మనకు ఎలాగూ కమర్షియల్, ట్రాన్స్‌పోర్టు చెక్‌పోస్టులుంటాయి కాబట్టి, అక్కడే ఈ హెవీ లోడ్స్‌తో వచ్చే వాహనాల్ని ఆపివేయాలి. ఆవిధంగా చేస్తే, ఫ్యూచర్‌లో ఇటువంటి డిస్ట్రబెన్స్ వుండదు.

శ్రీ ఎం. కాశిరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, 10 రోజుల్లో పూర్తిచేస్తామని అంటున్నారు. 10 రోజుల నుంచి ట్రాఫిక్ డైవర్ట్ చేయడం వల్ల ప్యారలల్‌గా జిల్లా మొత్తం మీద అన్ని రోడ్లపైన భారీ వాహనాల రాకపోకలు ఎక్కువై, స్టాండర్డ్స్ తక్కువగా వున్న, ఆ రోడ్లపై 30, 40 టన్నుల వాహనాలు వెళ్లుతున్నందువల్ల సింక్ అయిపోతున్నాయి. అంతే కాకుండా, లారీలన్నీ అడ్డంగా నిలిచిపోయి ట్రాఫిక్ ఆగిపోతున్నది. దానిని క్రమబద్ధీకరించేందుకు ఏమి చర్యలు తీసుకొంటున్నారు?

రెండవది, 15 టన్నుల కన్నా ఎక్కువ లోడ్ వున్న వెహికల్స్ పోతున్నందువల్ల ఈ ప్రాబ్లమ్ వస్తున్నది. ఈ ఏడు బ్రిడ్జిలు 1934లో కట్టిన బ్రిడ్జిలు. కాబట్టి వాటిని క్రమబద్ధీకరించేందుకు ఏవైనా చర్యలు తీసుకొంటారా?

శ్రీ టి. చెంచయ్య:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు తమ సమాధానంలో ఇప్పుడు చెడిపోయిన బ్రిడ్జిని వారం రోజుల్లో పూర్తిచేస్తామంటున్నారు. అయితే కొత్త రోడ్లు వేస్తున్నామని, దానికి కావలసిన ఎస్టిమేట్స్ చేస్తున్నట్లు మంత్రిగారు సమాధానంలో చెప్పలేదు.

అధ్యక్షా, ఎల్లంవల్లి దగ్గర చిన్న బ్రిడ్జి వుంది. అయితే ఆ బ్రిడ్జి దగ్గరే ఎక్కడ లేని లారీలు వచ్చి తిరగబడటం, యాక్సిడెంట్స్ జరగడం, మనుష్యులు చనిపోవడం జరుగుతున్నది. దాని గురించి ప్రస్తావించలేదు. నేను ఇంతకు ముందే చెప్పాను ముదిగొండ దగ్గర వున్న బ్రిడ్జి అటూ ఇటూ కదులుతున్నది. అది కూడా రేపో, ఎల్లుండో పడిపోయేటట్లుగా వుంది. ఇంజనీర్లను పంపించామంటున్నారు. అయితే వారు అక్కడ ఏమి చేయబోతున్నారు? ఒక్కొక్క బ్రిడ్జి గురించి వివరాలు చెప్పాలి.

దానికి ఎంత డబ్బు కేటాయించారు. కేంద్ర ప్రభుత్వాన్ని మీరు 62 సంవత్సరాల నుండి అడుగుతున్నారు. కేంద్రం ఇంతవరకు పట్టించుకోలేదు. ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు సరైన పద్ధతిలో వ్యవహరించడం లేదు. 49 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నా, జాతీయ రహదారుల్ని, ఇటువంటి బ్రిడ్జిల్ని విస్మరించారు. మరచిపోయారు. వాటిని గురించి పట్టించుకోలేదు. కాబట్టి మీరు మరల అదే పని చేయాలనుకొంటున్నారా? దీనికి పరిష్కార మార్గం వెతుకుతారా లేదా అనే విషయాన్ని మంత్రిగారు తమ సమాధానంలో చెప్పలేదు. అది సరికాదు. ఎప్పటిలోగా పరిష్కారం చేస్తారు? పాలేరు బ్రిడ్జికి గ్రాంట్ ఎంత ఇస్తున్నారు? ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవలసిన అవసరం వుంది. ఇది ప్రధానమైన అంశం. హైవేలో పాలేరు బ్రిడ్జి ఎంతో కీలకమైన బ్రిడ్జి. ఈ బ్రిడ్జి లేకపోవడం వల్ల, మిగతా రోడ్లపై ట్రాఫిక్ ప్రభావం పడి, అవి నాశనం అయిపోతున్నాయి. కాబట్టి దీని మీద మంత్రిగారు స్పష్టమైన సమాధానం చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

*శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):-* అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, 10 రోజుల్లో బ్రిడ్జిని రిపేర్ చేసి, పునరుద్ధరించడం జరుగుతుందని చెప్పారు, ఈ బ్రిడ్జి గురించి అందరూ మాట్లాడారు. ఈ బ్రిడ్జిల వయస్సు దాదాపు 62 సంవత్సరాలు. కాబట్టి అవి సరిగా వుండవు. అందువల్ల వాటి స్థానంలో కొత్త బ్రిడ్జిల నిర్మాణం చేయమని వారందరూ కోరుతున్నారు. దానికి సంబంధించి మంత్రిగారు ఏమి చెప్పడంలేదు. ముఖ్యంగా మార్టూరు నుంచి కావలి వరకు ఇటువంటివి 5 బ్రిడ్జిలున్నాయి. అదేవిధంగా నాలుగు కల్వర్టులు వున్నాయి. వాటిపైన 16, 17 టన్నుల బరువుతో వెళ్లే లారీల ట్రాన్స్‌పోర్టును క్రమబద్ధీకరించడంతో బాటు, కొత్త బ్రిడ్జిస్‌కు కొత్త కల్వర్టుస్‌కు సంబంధించి ప్రభుత్వం ఏమి చేస్తున్నది? వాటి గురించి చెప్పాలి. వాటి గురించి మంత్రిగారు సమాధానం చెప్పకుండా, మిగతా అంతా చెపుతూ వున్నారు. ఆ విషయం గురించి మంత్రిగారు స్పష్టంగా చెపితే, మిగతా శాసనసభ్యులందరూ కూడా అడిగిన దానికి జవాబు వచ్చినట్లు అవుతుంది. దానిని మాత్రం చెప్పమని మంత్రిగారిని కోరుతున్నాను.

*డాక్టర్ డి. శివరాం:-* అధ్యక్షా, నాకు తెలుసు ఈ నేషనల్ హైవేస్‌కు సెంట్రల్ గవర్నమెంట్ నుంచి డబ్బులు రావలసి వుందని. మంత్రిగారిని ఇప్పుడే ఆన్సర్ చెప్పమని బలవంతం పెట్టం. ఇప్పుడే చెప్పే అవకాశం లేదని మాకు తెలుసు. అయితే వారిని కోరుతున్నది ఒక్కటే, ముఖ్యమంత్రిగారే ఈ డిపార్ట్‌మెంట్‌ను కూడా చూస్తున్నారు కాబట్టి వీలైనంత త్వరలో సెంట్రల్ గవర్నమెంట్‌తో మాట్లాడి టేకప్ చేసి, కొత్త బ్రిడ్జిలు వచ్చే అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. వెంటనే సెంట్రల్ గవర్నమెంట్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి, మాకు వెంటనే ఆ సమాచారాన్ని అందచేయవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ బద్దం బాల్‌రెడ్డి:-* అధ్యక్షా...

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- అధ్యక్షా, ఇప్పటికే ఒకటిన్నర అయింది. కాల్ అటెన్షన్ కూడా వుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అయ్యా చంద్రశేఖర్‌రెడ్డిగారూ, మీ మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా బ్రిడ్జిలు కూలిపోతున్నాయి. అధ్యక్షా, పాలేరు బ్రిడ్జికి 10 సంవత్సరాల క్రిందటనే ప్రపోజల్ పెట్టారా? నేషనల్ హైవే క్రింద ఈ బ్రిడ్జిని చేపట్టడానికి ప్రభుత్వం దగ్గర శాంక్షన్ వున్నదా, లేదా? అది చెప్పాలి. రెండవది బ్రిడ్జి పడిపోయిన దగ్గర నుంచి ట్రాఫిక్ ప్రాబ్లమ్ ఏర్పడింది. కాబట్టి వెంటనే డైవర్షన్ రోడ్ స్టార్ట్ చేసేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. నేషనల్ హైవే క్రింద ఎన్ని బ్రిడ్జిలు శాంక్షన్ చేస్తున్నది చెప్పాలి.

1.30 మ. డాక్టర్ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఈ రోడ్ల వంతెనలు ఎప్పుడో పురాతన కాలం నాటివి. కొత్తవాటిని నిర్మించడం కోసం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించడం జరిగింది. దాదాపు రూ. 50 కోట్ల ఖర్చుతో పూర్తి డీటెయిల్డ్ డిజైన్సు మరియు ఎస్టిమేట్సుతో మినిస్ట్రీ ఆఫ్ సర్ఫేస్ ట్రాన్స్‌పోర్టుకు పంపించాం. రిపేర్సుకు డైరెక్టర్ జనరల్, రోడ్సు డిపార్టుమెంట్ మినిస్ట్రీ ఆఫ్ సర్ఫేస్ ట్రాన్స్‌పోర్టుతో మాట్లాడి వాళ్ల క్లియరెన్సు తీసుకుని చెప్పడం జరిగింది. ఈ ప్రాజెక్టు కోసం రూ. 10 లక్షలు రిపేర్సుకు శాంక్షను చేయడం జరిగింది. మిగిలిన బ్రిడ్జీలు అన్నీ కూడా ట్రాఫిక్ వర్థీ చేసి, రోడ్ వర్థీ చేసినట్లైతే ట్రాఫిక్‌కు సదుపాయం జరుగుతుంది. 15 టన్నుల కంటే ఎక్కువ బరువు వున్న వెహికిల్సు పోకుండా చెక్‌పోస్టులు, పోలీసులకు ఆదేశాలు యివ్వడం జరిగింది. చంద్రశేఖర్‌గారు మాట్లాడుతూ హైలెవెల్ కోసం గ్లోబల్ టెండర్సు విషయం చెప్పారు. అది పరిశీలిస్తాము. మిగిలిన రోడ్లు చెడిపోయినవి రిపేరు చేయడానికి అన్ని చర్యలూ తీసుకుంటాము. శివరాంగారు చెప్పారు, దాని విషయంలో యిప్పటికే వర్క్స్ స్టార్టు చేశాము. 10 రోజులలో అది కంప్లీట్ అవుతుంది. శ్రీ టి.వెంకయ్య గారు చెప్పినదానిని కూడా చూస్తాం. ఎగ్జామిన్ చేయించి తగిన చర్యలు తీసుకుంటాం.

శ్రీ ఎం. కాశిరెడ్డి:- అవర్స్యాండు ఏరియాలో సైక్లోను పీరియడ్‌లో, రెయినీ సీజనులో సమస్యను అధిగమించడానికి పేరలల్‌గా నేషనల్ హైవే వేయడానికి, నెల్లూరు నుంచి వినుకొండ, కనిగిరి మీదుగా నల్లగొండ వరకూ రోడ్లు వేయడానికి నిర్ణయం చేశారు. ఆ విషయం సెంట్రల్ గవర్నమెంట్‌తో సంప్రదిస్తారా?

డా. ఎన్. జనార్ధనరెడ్డి:- పరిశీలిస్తాం. మన రాష్ట్రానికి ఏ ఏ రోడ్లు అవసరమో వాటి విషయంలో తగు చర్యలు తీసుకుంటాము.

# ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన ప్రజా ప్రాముఖ్యము గల విషయము

## నల్లగొండ జిల్లా యాదగిరిగుట్ట శ్రీ నరసింహస్వామి దేవస్థానపు ఉద్యోగుల అవినీతి చర్యలను గూర్చి.

*దేవాదాయ శాఖ మంత్రి శ్రీ సింహాద్రి సత్యనారాయణ:-* అధ్యక్షా, యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం హైదరాబాదు నుంచి 65 కిలోమీటర్ల దూరంలో వుంది. ఇది కార్యనిర్వాహక అధికారి యాజమాన్యం క్రింద వున్న 6(ఎ) సంస్థ. ఇది ''తెలంగాణా తిరుపతి'' గా ప్రసిద్ధి గాంచింది. ఈ దేవాలయం వార్షిక నికర ఆదాయం ఈ సంవత్సరం వరకు రూ. 4 కోట్ల కంటె అధికంగా వుంది. ప్రస్తుతం, దేవాదాయ శాఖ డెప్యూటీ కమిషనరు శ్రీ బి.వసంతరావు హైదరాబాదులోని దేవాదాయశాఖ డెప్యూటి కమిషనరు పదవితోపాటు కార్యనిర్వాహక అధికార పదవి రెగ్యులరు చార్జిని కూడా నిర్వహిస్తున్నారు. గౌరవ హైకోర్టు స్టే ఉత్తరువులతో శ్రీ బి. నరసింహమూర్తి ఈ కార్యాలయంలో వంశపారంపర్య ట్రస్టీగా కొనసాగుతున్నారు. వంశపారంపర్య ట్రస్టు బోర్డు పదవీ కాలం 27-8-1996తో ముగిసింది.

### ప్రసాదాల అమ్మకం

ప్రసాదాలు అమ్మే విభాగంలో టికెట్లను మళ్లీ రెండవసారి తిరిగి అమ్ముతున్నారని, దేవాలయాని దానివల్ల నెలకు ఒక లక్ష రూపాయలు నష్టం వస్తుందని చెప్పడం నిజంకాదు. 1995 డిసెంబరు నుంచి 1996, ఫిబ్రవరి వరకు ప్రసాదాలకు ఇన్‌చార్జిగా వున్న శ్రీ జె.శంకర్ అనే జూనియర్ అసిస్టెంటు తప్పుడు రికార్డులను సృష్టించి ఒక లక్షా 83 వేల మొత్తాన్ని దుర్వినియోగం చేశారు. ఈ లోపాలను 1996, ఏప్రిల్‌లో కనుగొన్నారు. ఈ మొత్తాన్ని రాబట్టడానికి సంబంధితులపై క్రమశిక్షణ చర్యను ప్రారంభించడం జరిగింది. 23-5-1996 తేదీగల ఆర్.సి.నెం. ఏ1/3095/96లో ఆయనను సస్పెన్షన్‌లో వుంచడమయింది. శాఖీయ విచారణ జరుగుతున్నది. దేవస్థానంలో టికెట్లను మరోసారి తిరిగి అమ్ముతున్న సంఘటనలేవీ లేవు. ఏమైనప్పటికి భద్రతా చర్యగా, ప్రసాదాల తయారీని పర్యవేక్షించేందుకు ఒకరు, అమ్మకాలను, అమ్మగా వచ్చిన మొత్తాన్ని జమకట్టేందుకు ఒకరు చొప్పున జూనియర్ అసిస్టెంటుకు బదులుగా ఇద్దరు సూపరింటెండెంట్లను నియమించడం జరిగింది.

### ప్రచురణలు

3. జూనియరు అసిస్టెంటు శ్రీ జె.శంకర్ 1994-95 సంవత్సరంలో ప్రచురణలకు ఇన్‌చార్జిగా వున్న సమయంలో రూ. 10,028.00 మొత్తాన్ని దుర్వినియోగం చేశారు. ఆయన ప్రసాదం విభాగంలో దుర్వినియోగం చేసిన మొత్తంతోపాటు, ఈ మొత్తాన్ని కూడా ఆయన నుంచి తిరిగి రాబట్టడానికి చర్యను ప్రారంభించడం జరిగింది.

4. 31-8-1996 తేది దేవస్థానం ఆర్.సి. నెం. ఎ1/3095/96 ద్వారా జూనియర్ అసిస్టెంటు, శ్రీ జె.శంకర్‌కు 7-9-1996న తుది నోటీసులను జారీచేశారు, 10 రోజుల లోపల రూ. 1,03,028/- ల మొత్తాన్ని (ప్రసాదాలకు రూ. 1,83,000/- లు, ప్రచురణలకు రూ. 10.028/-లు) చెల్లించవలసిందిగా నోటీసులో ఆయనను ఆదేశించడం జరిగింది. నిర్దేశిత సమయంలోగా అంటే, 17.8.1996 నాటికి ఆయన పైకాన్ని జమచేయనట్లయితే, పైకాన్ని తిరిగి రాబట్టడానికి ఆయనపై క్రిమినలు ఫిర్యాదు దాఖలు చేయడం జరుగుతుంది. ప్రధాన పరిపాలన శాఖ నిఘా, అమలు విభాగం ఈ విషయాన్ని దర్యాప్తు చేస్తున్నది. ఈనెల 4, 5 తేదీలలో వారు ఈ రికార్డులను తనిఖీ చేశారు, వారి నివేదిక అందవలసి వుంది. ఏవైనా అవకతవకలు జరిగినట్లు ఆ నివేదికలో వెల్లడయినట్లయితే, సంబంధిత వ్యక్తులపై చర్య తీసుకోవడమతుంది.

5. జూనియర్ అసిస్టెంటు, శ్రీ పి.వి.సుధాకర్, 1992-93 సంవత్సరంలో ప్రచురణ విభాగంలో పనిచేస్తున్నప్పుడు రూ. 25,143.70 మొత్తాన్ని దుర్వినియోగం చేశారు. 26-8-96వ తేదీ, దేవస్థానం ఆర్.సి. నెం. ఎ1/649/94 ద్వారా ఆయనను సస్పెండు చేయడం జరిగింది. 1996, ఏప్రిలు నుంచి జూలై వరకు ఆయన జీతం నుంచి రూ. 5,537.40ల మొత్తాన్ని తిరిగి రాబట్టడం జరిగింది. విచారణ కొనసాగుతున్నది.

6. రికార్డు అసిస్టెంటు, శ్రీ ఆర్.తక్రియా 1995-96 సంవత్సరంలో ప్రచురణల అమ్మకం కౌంటరులో పనిచేస్తున్నపుడు, రూ. 22,789/-ల మొత్తాన్ని దుర్వినియోగం చేశారు. 21-3-96 తేదీ, దేవస్థానం ఆర్.సి. నెం.ఏ1/5645/96లో ఆయనను సస్పెండు చేయడం జరిగింది. 2-9-96న ఆయన నుంచి 20 వేల రూపాయలను తిరిగి రాబట్టారు. విచారణ కొనసాగుతున్నది.

7. ప్రసాదాల విభాగానికి, ద్రవ్యపరమైన లావాదేవీలు వున్న విభాగానికి బాధ్యతగల వ్యక్తులను ఇన్‌ఛార్జిగా నియమించి, అవినీతిని అరికట్టడానికి వారిపై నిశితంగా నిఘాను వుంచవలసిందిగా ఎగ్జిక్యూటివు అధికారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దేవస్థానం నిధులు దుర్వినియోగానికి సంబంధించి పెండింగులో వున్న విచారణలను వెంటనే పూర్తిచేయాలని తగురీతిగా విచారణ జరిపిన మీదట, ఇందుకు బాధ్యులైన వ్యక్తులను తగురీతిగా శిక్షించాలని ఆదేశించడమయింది. అవసరమైన సందర్భాలలో, క్రిమినలు ఫిర్యాదులను ఇవ్వడం వంటి చట్టపరమైన చర్యలతో పాటు, పైకాన్ని రాబట్టుకోవడానికి అవసరమైన చర్యలను తీసుకోవడం జరుగుతున్నది.

8. సిబ్బంది పాల్పడుతున్న అక్రమ చర్యలను నివారించడానికి దేవస్థానం ఎగ్జిక్యూటివు అధికారి, ఇతర అధికారులు ఆకస్మిక తనిఖీలను కూడా నిర్వహిస్తున్నారు.

*శ్రీ ఎన్. రఘురాం (జగ్గయ్యపేట)*:- అధ్యక్షా, మంత్రిగారు చెబుతూ ఈ దేవాలయ ఆదాయం సంవత్సరానికి రూ. 4 కోట్లు వుందని అన్నారు. అయితే రూ. 4 కోట్లు ఆదాయం వున్న ఈ దేవస్థానంకు సెంట్రల్ బ్యాంకులో రూ. 65 లక్షలు ఓవర్ డ్రాఫ్ట్ వుంది. దేవస్థానం నిర్వహణకు, తదితర ఖర్చులకు రూ. 4 కోట్లు సరిపోక యింకా రూ.65 లక్షలు ఓవర్ డ్రాఫ్ట్ వున్నదంటే ఈ దేవస్థానం నిధులు ఏస్థాయిలో దుర్వినియోగం అవుతున్నాయో అర్థం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. ఈ దేవస్థానంలో ఒకరో, యిద్దరో వ్యక్తులను ఈ ఛార్జ్ల మీద సస్పెండు చేయడం జరిగింది.

1.40 మ.

రెండు లక్షల 50 వేల రూపాయల మేరకు నిధులు దుర్వినియోగం అయింది. దీనిమీద ఎప్పటిలోగా చర్య తీసుకొంటారు? నిజానికి ఈ దేవస్థానంలోనే కాదు. రాష్ట్రంలోని అన్ని దేవస్థానాలలో, బహుశా ప్రభుత్వ శాఖలు అన్నింటిలో కన్నా, ఈ శాఖలో highest rate of corruption and misutilisation of funds. ఈ శాఖలోనే కనిపిస్తుంది. భక్తులు అనేకమయిన విశ్వాసాలతో సమర్పించే మొత్తాలు ఈవిధంగా దుర్వినియోగం భావ్యమా అని ప్రభుత్వం ఆలోచించవలసి వుంది. ఈ శాఖలో రెలిజియస్ చారిటబుల ఇనిస్టిట్యూషన్స్‌లో ఇలాంటి దుర్వినియోగానికి పాల్పడిన వ్యక్తులకు మామూలు చర్యలు సరిపోవు, దీనికి తీవ్రమయిన చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ప్రత్యేకంగా ఈ యాదగిరిగుట్ట దేవస్థానంలో వ్యక్తులమీద కఠినమయిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ సింహాద్రి సత్యనారాయణ*:- అధ్యక్షా, ఇందుకు సంబంధించిన ఇన్‌కం, ఎక్స్‌పెండిచర్ చదువుతాను. దయచేసి పర్మిషన్ ఇవ్వండి. 93-94లో ఒక కోటి 9 లక్షల 23 వేల 628 ఇన్‌కం అయితే, 98 లక్షల 34 వేల 600, 94-95లో ఒక కోటి 13 లక్షల 68 వేల 631 ఇన్‌కం అయితే, 90 లక్షల 36 వేల 984 ఖర్చయింది. 95-96లో ఒక కోటి 38 లక్షల 30 వేల 381 ఇన్‌కం అయితే ఒక కోటి 27 లక్షల 6 వేల 740 ఖర్చయింది. ఇందులో 430 మంది ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం, మిగిలిన 60 లక్షలు కన్‌స్ట్రక్షన్ వర్క్స్ చేపట్టడం జరిగింది. అందువలన దుర్వినియోగం జరగలేదు. చేసినవారిని పట్టుకోవడం జరుగుతుంది. విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ రికార్డులను సీజ్ చేశారు. ఒక నెల రోజులలో పూర్తిగా ఇందుకు సంబంధించిన అధికారులపై చర్య తీసుకొంటాము. రాష్ట్రంలోని అన్ని దేవస్థానాలలో విజిలెన్స్ గానీ, లోకల్ పోలీసు గాని వారిమీద సరైన చర్య తీసుకొని సస్పెండ్ చేయడం జరుగుతుంది. ఎవరిని స్పేర్ చేయడంలేదు. మిగిలిన డిపార్ట్‌మెంట్స్ మాదిరిగానే ఈ డిపార్ట్‌మెంట్‌లో కూడా సస్పెండ్ చేయడం, రిమూవ్ చేయడం జరుగుతోంది.

*శ్రీ ఎ. సుదర్శన్ (సూర్యాపేట)*:- అధ్యక్షా, ఈ దేవస్థానంలో చాలా సందర్భాలలో అనేకమయిన విచారణలు జరిగాయి. దీనితోపాటు 93-94లో హౌస్ కమిటీ వేశారు. ఎప్పుడూ కూడా విచారణ జరుగుతూనే వుంది. హౌస్ కమిటీలు వేస్తున్నారు కానీ ఈ దేవాలయంలో క్రిందిస్థాయి నుంచి ఇ.వో. వరకు అనేక ఆరోపణలు

వచ్చి వాటి మీద విచారణ జరిగింది. వీటిమీద ఎలాంటి చర్య తీసుకోకపోవడం వలన ఇటువంటివి తిరిగి ఉత్పన్నం అవుతున్నాయని తెలియజేస్తున్నాను. గతంలో హౌస్ కమిటి వేసినప్పుడు కిషన్ అనే అతని మీద ఆరోపణ వస్తే సస్పెండ్ చేసినా తిరిగి అందులోనే వేశారు. అలాంటివారికి అవకాశం ఇచ్చినందునే ఇటువంటివి జరుగుతున్నాయి. శంకర్ అనే జూనియర్ అసిస్టెంట్‌ను ప్రసాదాల ఇన్‌చార్జిగా పెట్టారు. 95 డిసెంబరు నుంచి ఫిబ్రవరి వరకూ మూడు మాసాలలో ఒక లక్ష రూపాయలు అని మంత్రిగారు చెప్పడం జరిగింది. ఈరకమయిన వాతావరణం నెలకొన్న తరువాత అనేక విచారణలు జరుపుతున్నా అవినీతి తగ్గడంలేదు. దీనికి సరైన నిర్ణయం తీసుకొని ఇకముందు ఇటువంటివి జరగకుండా చూడాలని కోరుతున్నాను. జూనియర్ అసిస్టెంట్ దగ్గర నుంచి 17వ తేదీలోపల డబ్బులు వసూలు కావాలని ఆదేశించినట్లు మంత్రిగారు చెబుతున్నారు. ఆ మొత్తం కట్టిన తరువాత తిరిగి ఉద్యోగంలోకి తీసుకొంటారా? క్రిమినల్ కేసులు పెడతారా? దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

*శ్రీ సింహాద్రి సత్యనారాయణ:-* జి.ఏ.డి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ చర్య తీసుకొంటోంది. రికార్డులు సీజ్‌చేసి మిగిలిన విషయాలు పరిశీలించి, ఈ నెలాఖరు వరకు అధికారులను రిమూవ్ చేయడం జరుగుతుంది. డబ్బు చెల్లించినా కూడా చట్టరూపంగా చర్య తీసుకోవడం జరుగుతుంది. మళ్లీ ఉద్యోగాలు ఇవ్వడం అనేది ప్రొవిజన్ ఆఫ్ యాక్ట్‌కు సంబంధించిన విషయం అధ్యక్షా.

*డా. జి.విజయ రామారావు (గజ్వేల్):-* అధ్యక్షా, ఈ యాదగిరిగుట్ట దేవస్థానంలో నిధులు స్వాహా చేయడం గుటుక్కుమనడం ఇది మొదటిసారి కాదు. చాలాసార్లు జరిగాయి. హెడ్ ఆఫీసులో డెప్యూటీ కమిషనర్‌గా వున్న వ్యక్తిని ఇన్‌చార్జిగా వేయడం వలన సరిగా పర్యవేక్షణ జరగడంలేదు. అతనికి రెండు డ్యూటీలు అప్పగించడం జరిగింది. హైదరాబాద్‌లో ఎక్కువ కాలం, యాదగిరిగుట్టలో తక్కువకాలం వుండడం వలన పర్యవేక్షణలో లోపం జరుగుతోంది. దీనివలన చాలా పెద్దమొత్తంలో నిధులు స్వాహా చేయడం జరుగుతోంది. దేవాలయానికి నాలుగుకోట్లు ఆదాయం వున్న దేవస్థానం ఈరోజు అప్పులపాలయింది. అది సక్రమంగా ఖర్చవుతుందా లేదా అది కూడా నిర్ధారించవలసి వుంది. మంత్రిగారు చెప్పిన కేసులే కాకుండా కొంతమంది గతంలో మేడి శివకుమార్ అనే అతను 32 వేలు దుర్వినియోగం చేశారు. జగన్మోహన్‌రెడ్డి ప్రచార శాఖలో 24 వేలు దుర్వినియోగం చేశారు. దేవాలయంలో గ్యాస్ సిలెండర్లు బ్లాక్‌లో అమ్ముకొని దేవస్థానంలో సిలెండర్లు లేనందున కట్టెలపైన వండవలసిన పరిస్థితి ఏర్పడింది. దేవాలయానికి ఇచ్చిన ఎల్.పి. సిలెండర్లు బయట మార్కెట్లో అమ్ముకొంటున్నారు. ప్రసాదాల శాఖలో రోజుకు 5 నుంచి 15 వేల రూపాయల ఆదాయం దేవస్థానానికి రాకుండా దానిని పక్కకు మళ్లిస్తున్నారు. ఇవన్నీ అక్కడ వున్న అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. దీనిని కరక్షన్ చేయాల్సిన అవసరం వుందని మంత్రిగారిని కోరుతున్నాను.

*శ్రీ సింహాద్రి సత్యనారాయణ:-* డి.సి. ర్యాంకులో డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ టెస్ట్ కాలేదు. క్యాండిడేట్స్ తక్కువగా వుండడం వలన అవిధంగా చేయవలసి వచ్చింది. డి.పి.సి. కాగానే అక్కడ వేయడం జరుగుతుంది.

ఈ 74 నోటీసులో రెండు వింగులకు సంబంధించి అడిగారు. ప్రసాదాల సెక్షన్, పబ్లికేషన్ సెక్షన్ కాబట్టి వాటిని గురించి చెప్పడం జరిగింది. మిగిలిన వింగ్స్‌లో వారు చెప్పినవారు వున్నారు. జరిగిన మాట నిజమే. వారి మీద చర్య తీసుకొంటాము. వారు సస్పెన్షన్‌లో వున్నారు. ఇది కాక వారిపై క్రిమినల్ కంప్లయింట్ కూడా ఇవ్వడం జరిగింది.

*శ్రీ ఎన్. రాఘవరెడ్డి:-* అక్కడ క్లర్క్‌ను ప్రసాదాల దగ్గర పెడితే ప్రసాదం మొత్తం వేశారు. దేవుడు నోరులేక మాట్లాడకుండా వున్నాడు. అకకడ వున్న ఇంజనీరు భూమి ఆక్రమించుకొంటే, ఇదివరకే ఆరోపణ రుజువయితే ట్రాన్స్‌ఫర్ చేసి మళ్లీ అక్కడే తెచ్చిపెట్టారు. మిగతా దేవాలయాల వద్ద షాపులు వేలం వేస్తున్నారు. ఇక్కడ వేలం లేదు. షాపులు కూడా ఇష్టం వచ్చినట్లు కేటాయిస్తూ ఇష్టం వచ్చినట్లు వేస్తున్నారు. ఎవరికి తోచినది వారు వేస్తున్నారు తప్ప వేరే పనిలేదు. భక్తులు డబ్బులు ఇస్తే వారికి సౌకర్యాలు కల్పించడంలేదు. వారే మేస్తున్నారు. మీ కమిషనరేట్ కూడా ఇందులో కొల్యూడ్ అయి వున్నారు. కావాలంటే రుజువు చేయుగలను. హౌస్ కమిటీ విచారించింది. విజిలెన్స్ వారు విచారిస్తున్నారు. మొత్తం అక్కడ వున్న వ్యవహారాలన్ని విచారణకు పెట్టించండి. షాపులు వేలం వేయించండి. సక్రమంగా చేస్తే ఓవర్ డ్రాఫ్ట్ కాదుగదా గవర్నమెంట్‌కే కోట్ల రూపాయలు మిగులుతుంది. మంత్రిగారు అర్థం చేసుకోండి.

*శ్రీ సింహాద్రి సత్యనారాయణ:-* అధ్యక్షా, గౌరవ సభ్యులు రాఘవరెడ్డిగారు చెప్పినవి అన్ని విషయాలూ విజిలెన్సు ద్వారా ఎంక్వైరీ చేయిస్తాను.

1.50 మ.

*శ్రీ ఎన్. రాఘవరెడ్డి:-* షాపులు అన్నీ వేలం వేయిస్తారా?

*శ్రీ సింహాద్రి సత్యనారాయణ:-* వారు చెప్పిన విషయాలన్నిటిమీద ఎంక్వైరీ చేయిస్తాను. వారు ఇచ్చిన అన్ని సూచనలను పరిగణనలోకి తీసుకుని, తగు చర్యలు తీసుకుంటాను.

**Chairman:-** All the papers are deemed to have been laid on the table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రము

A copy of the 4th Annual Report and Accounts of A.P. Urban Development and Housing Corporation for the year 1992-93 in compliance with Section 619 (A)(3) of the Companies Act, 1956.

## రొయ్యల పెంపకంపై సభా కమిటీ నివేదిక

**Chairman:-** A copy of the Report of the House Committee on Prawn Culture is deemed to have been presented.

**Sri Abati Brahmanaiah:-** Sir, I beg to present:

"The Report of the House Committee on Prawn Culture."

**Chairman:-** Report presented.

## 1996-97 సంవత్సరమునకు బడ్జెటు

## (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**Sri Kaduim Srihari:-** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 817,34,44,000/- under Demand No.XXIV - Social Welfare"

**Sri G.Ganesh:-** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 190,30,61,000/- under Demand No.XXV - Tribal Welfare"

"That the Government be granted a sum not exceeding Rs. 97,59,26,000/- under Demand No.XXVI - Tribal Sub-Plan."

**Smt. E.Seetharamamma:-** Sir, I beg to move:

"That the Government be granter a sum not exceeding Rs. 140,32,14,000/- under Demand No.XXVII - Woman and Child Welfare."

**Chairman:-** Demands Moved. Cut motions are deemed to have been moved.

DEMAND NO.XXIV - SOCIAL WELFARE Rs.817,34,44,000/-

**Sri D.Rajagopal:-** Sir, I move

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 500/-

ఆచంట మండలము భీమలాపురం గ్రామములో పేదవర్గాలకు యిండ్ల స్థలములు కేటాయించమని కోరినను ఇంతవరకు మంజూరు చేయుటకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 500/-

పోడూరు మండలము తూర్పుపాలెం గ్రామ పంచాయతి ఆనందపేటలో కమ్యూనిటీహాలు మంజూరు చేయుమని కోరినను యింతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 500/-

ఆచంట మండలం పెనుమంచలి గ్రామములో హరిజనులకు యిండ్ల స్థలములు మంజూరు చేయుటకు భూమి ఎక్వైర్ చేయమని కోరియున్నాను. యింతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 500/-

ఆచంట మండలము ఆచంట గ్రామము చినహరిజనవాడ ప్రజలకు యిండ్ల స్థలములు కేటాయించమని కోరియున్నాను. యింతవరకు చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 500/-

పోడూరు మండలము వేడంగి గ్రామ పంచాయతీ పెద హరిజనపేటలో కమ్యూనిటీహాలు మంజూరు చేయమని కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 500/-

పోడూరు మండలము మిని మంచలిపాడు హరిజనపేటలో కమ్యూనిటి శాఖ మంజూరు చేయమని అనేకసార్లు కోరినను యింతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా

**Sri K.Ramulu:-** Sir, I move:

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా యాచారం మండలము నక్కెర్త మేడిపల్లి గ్రామంలో ఎస్.సి. హాస్టల్ భవన నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రములో హాస్టల్స్‌లో చదువుచున్న హాస్టల్స్ విద్యార్థులకు సరఫరా చేస్తున్న నాసిరకము బట్టలు, దుప్పట్లు యిస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రములో దళిత, బి.సి. విద్యార్థులకు, స్కాలర్‌షిప్పులు సకాలములో చెల్లించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గము, మంచాల మండలము ఆరుట్ల గ్రామములో యస్.సి. బాలుర హాస్టల్ నిర్మాణము ప్రభుత్వం చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గములోని ప్రభుత్వ హాస్టల్స్‌లో వార్డెన్ల, మెట్రీన్ల కొరత తీర్చనందుకు నిరసనగా

**Sri S.Venkata Veeraiah:-** Sir, I move:

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

ఖమ్మం జిల్లా మదిగొండ మండలములోని వసువారి క్రిష్ణాపురంలో గ్రామ ప్రజలు విరాళంగా బి.సి. హాస్టల్ నిర్మాణంకు స్థలము ఇచ్చి అట్టి స్థలములో హాస్టల్ నిర్మాణ ప్రతిపాదన ఇంతవరకు అమలు పర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

ఖమ్మం జిల్లా పాడేరు నియోజకవర్గం పరిధిలోని కుసుమంచి మండలములో నేలపట్ల గ్రామములో బి.సి. హాస్టల్ నిర్మాణం కోసం ప్రతిపాదన వున్నా అమలు జరగనందునకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 150/-

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మంజారు చెర్వు గ్రామములో కమ్యూనిటి హాలు నిర్మాణం కొరకు ప్రతిపాదన వున్నా అమలు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 150/-

ఖమ్మం జిల్లా మదిగొండ మండలం వల్ల.బి గ్రామంలో కమ్యూనిటిహాలు నిర్మాణంకు ప్రతిపాదన నిర్మాణం ప్రారంభించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సత్వలగుణ గ్రామములో కమ్యూనిటి హాలు నిర్మాణం కోసం ప్రతిపాదనలు వున్నా పనులు ప్రారంభించనందులకు నిరసనగా

• To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

ఖమ్మం జిల్లా మదిగొండ మండలం కమలాపురం గ్రామములో కమ్యూనిటి హాలు నిర్మాణం ప్రతిపాదన వున్నా అమలు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

ఖమ్మం జిల్లా ఖానాపురం హవేలిలో నిర్మాణంలో వున్న అంబేద్కర్ కమ్యూనిటి హాలు నిర్మాణం పూర్తిఅవుటకు ప్రతిపాదనలు వున్న నిర్మాణము పూర్తి కనందుకు నిరసనగా

**Sri K.Ramulu:-** Sir, I move:

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గములోని వికలాంగులకు, పెన్షన్లు రుణ సదుపాయము కల్గించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గములోని అయిదు మండాలలో నివసించుచున్న దళితులకు, బి.సి.లకు కమ్యూనిటి భవనములు, 6 సంవత్సరముల నుంచి నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మంచాల బి.సి. బాలికల హాస్టల్, మరియు మహేశ్వరము మండలములో వున్న బాలుర హాస్టల్‌లో త్రాగునీటి సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లాలో వున్నటువంటి సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో సుమారు 10

సంవత్సరముల నుంచి పనిచేయుచున్న సిబ్బందిని క్రమబద్ధీకరణ చేయనందుకు నిరసనగా

**Sri N.Narsimha Reddy:-** Sir, I move:

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

నల్లగొండ పట్టణంలో అంబేద్కర్ కల్చరల్ సెంట్రల్‌కు నిధులు మంజూరు అయినా నేటికి పనులు ప్రారంభించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

నల్లగొండ జిల్లా తిప్పర్తి కేంద్రంలో యస్.సి. హాస్టలు నిర్మాణము అసంపూర్తిగా వున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

నల్లగొండ బి.సి. కార్పొరేషన్ ఆధ్వర్యంలో తిప్పర్తి గ్రామములో దోబిఘాటు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలో పానగల్లు తాబుల్లాపురం, ముశంపల్లి గ్రామ హరిజనవాడలో కమ్యూనిటి హాల్సు మంజూరి చేయనందుకు నిరసనగా

**Sri D.S.Redyanaik:-** Sir, I move:

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

For providing poor quality of food in Social Welfare Hostels including those that are meant for the Hostels.

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

For inaction on the part of administration to improve the conditions of Hostels in Social Welfare Hostels.

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

For failure on the part of the Government to provide adequate funds towards boarding and lodging of Students in Social Welfare

Hostels and also to increase the amounts of their stipends and mess charges in time with the raising prices.

**Sri D.China Mallaiah:-** Sir, I move:

To reduce the allotment of Rs.817 34,44,000/- for Social Welfare by Rs. 100/-

సోషల్ వెల్ఫేర్ సంస్థ ద్వారా ప్లాన్ ప్రకారం సంక్షేమ కార్యక్రమాలు అమలు పరుచుట లేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

యస్.సి/ యస్.టి. హాస్టల్స్ మరియు ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు మెస్ చార్జెస్ పెంచనందుకు అదేవిధంగా స్కాలర్‌షిప్స్ కూడా పెరుగుతున్న ధరలకనుగుణముగా పెంచబడనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

వెనుకబడిన తరగతుల జనాభాకు యస్.సి/ యస్.టి.ల మాదిరి ప్రత్యేక బడ్జెటు అవకాశం కల్గించబడుట లేనందుకు నిరసనగా

**Sri N.Raghava Reddy:-** Sir I move.

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

స్కాలర్‌షిప్‌లు క్వార్టర్లీ యిచ్చే పద్ధతిని సాధించనందుకు మరియు వాటిని యివ్వడంలో జరుగుతున్న అవినీతి, అవకతవకలను అరికట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

హాస్టల్‌లు బోగస్ (సేంత్‌ను అరికట్ట విద్యార్థులకు యిచ్చే సౌకర్యాలను సమకూర్చనందుకు నిరసనగా

**Sri M.A.Gafoor:-** Sir, I move:

To reduce the allotment of Rs.817,34,44,000/- for Social Welfare by Rs. 100/-

కర్నూలునగరంలోని నిరుపేదలకు ఇండ్ల స్థలాల కొరకు అవసరమైన స్థల సేకరణ జరపడంలో ఘోరంగా విఫలమైనందులకు నిరసనగా

## DEMAND NO.XXV - TRIBAL WELFARE Rs. 190,30,61,000/-

**Sri B.Venkateswara Rao:-** Sir, I move:

To reduce the allotment of Rs. 190,30,61,000/- for Tribal Welfare by Rs. 100/-

గిరిజన సంక్షేమ ఇంజనీరింగు విభాగములో వర్క్‌చార్జ్‌డ్, యన్.యం.ఆర్. వర్కర్లను ఖాళీలు అవకాశాలు ఉన్నా స్కేలుతో కూడిన శాశ్విత ఉద్యోగాలు ఇంతవరకు కలిగించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 190,30,61,000/- for Tribal Welfare by Rs. 100/-

గత కొన్ని నెలలుగా ఆంధ్రప్రదేశ్ హ్యాండీకాప్‌డు సంక్షేమ కార్పొరేషన్ ఉద్యోగులకు వేతనాలను చెల్లించేందుకు అవసరమైన నిధులకుప్రభుత్వం విడుదల చేయనందుకు నిరసనగా

**Sri K.Ramulu:-** Sir, I move:

To reduce the allotment of Rs. 190,30,61,000/- for Tribal Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గములోని 70 తండాలలో వున్న వెనుకబడిన గిరిజనులకు ట్రీమ్యాల్ సబ్ ప్లేన్ వుపయోగించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 190,30,61,000/- for Tribal Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గములోని గిరిజన విద్యార్థులకు, గిరిజన హాస్టల్స్ లేక యిబ్బందిపడుచున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 190,30,61,000/- for Tribal Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గములోని అయిదు మండలాలలో 70 తండాల గిరిజనులకు కమ్యూనిటి భవనములు నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 190,30,61,000/- for Tribal Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇ[illegible]టన్ నియోజకవర్గములోని 70 గిరిజన తండాలలో ఉపాధ్యాయులను నియ[illegible]ందుకు నిరసనగా

**Sri Kunja Bojji:** Sir, I move:

To reduce the allotment of Rs. 190,30,61,000/- for Tribal Welfare by Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గం వి.ఆర్. మండలంలో ముద్దులగూడెం (తోటపల్లి) 1995 ఆగస్టులో వర్షాలకు చెరువు కొట్టుకుపోయిన, ఇంతవరకు ఎస్టిమేట్ వేయనందుకు గిరిజన పొలాలకు నీరు అందించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 190,30,61,000/- for Tribal Welfare by Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలం, పెదమిడిసిలేర్లు ఆశ్రమ పాఠశాల 10 సంవత్సరముల నుంచి పనిచేయుచున్న సిబ్బంది సరిగా జీతాలు ఇవ్వనందుకు అక్కడ పనిచేయుచున్న వర్కర్స్‌ను పర్మినెంట్ చేయనందుకు నిరసనగా

**Sri N.Narsimha Reddy:-** Sir, I move:

To reduce the allotment of Rs. 190,30,61,000/- for Tribal Welfare by Rs. 100/-

నల్లగొండలో ట్రైబల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలోని హాస్టల్ ప్రైవేటు భవనములో యుండి కనీస వసతులు కూడా లేక విద్యార్థులు హాస్టలు మార్చమని కోరిన మార్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 190,30,61,000/- for Tribal Welfare by Rs. 100/-

నల్లగొండ జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ వారు నేటికి విద్యార్థులకు దుస్తులు, ట్రంకు పెట్టెలు ఇవ్వనందుకు నిరసనగా

**Sri J.Ranga Reddy:-** Sir, I move:

To reduce the allotment of Rs. 190,30,61,000/- for Tribal Welfare by Rs. 100/-

నల్లగొండ జిల్లాలో యస్.టి. జూనియర్ రెసిడెన్షియల్ హైస్కూలు కావాలని కోరినాము, మంజూరు చేయనందుకు నిరసన తెలియచేయుచున్నాము.

**Sri S.Venkata Veeraiah:-** Sir, I move:

To reduce the allotment of Rs. 190,30,61,000/- for Tribal Welfare by Rs. 100/-

ఖమ్మం జిల్లా మనుమంచి మండలము గిరిజన ఆశ్రమ పాఠశల నెలకొల్పు ప్రతిపాదన ఉన్న అమలు కానందుకు నిరసనగా.

**DEMAND NO. XXVI - TRIBAL SUB-PLAN Rs. 97,59,26,000/-**

**Sri S.Venkata Veeraiah:-** Sir, I move:

To reduce the allotment of Rs. 97,59,26,000/- for Tribal Subplan by Rs. 100/-

ఖమ్మంలో ఐ.టి.డి.ఎ. ప్రాంతీయ కార్యాలయం నెలకొల్పాలని ప్రతిపాదన ఉన్న ఇంతవరకు అమలు జరగనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 97,59,26,000/- for Tribal Sub-plan by Rs. 100/-

ఖమ్మం జిల్లా కుసుమంచి మండలంలోని మూడు గ్రామాలలో ఐ.టి.డి.ఎ.ను స్కీంలు అమలు కోసం దరఖాస్తులు పెట్టుకొన్నాము. అమలు జరపనందుకు నిరసనగా.

**Sri D.China Mallaiah:-** Sir, I move:

To reduce the allotment of Rs. 97,59,26,000/- for Tribal Sub-plan by Rs. 100/-

ఇందూర్తి నియోజవర్గములో కల అక్కన్నపేట రామవరం గండిపెల్లి రేగొండ ధర్మారం బస్వాపురం తదితర ప్రాంతాలలో కల లంబాడా ప్రజలకు ట్రైబల్ వసతులు, రోడ్లు పాఠశాలలు పక్క ఇండ్లు కరెంటు వగైరా అన్ని వసతులు కల్పించుటకు డబ్బు కేటాయించబడుట లేనందుకు నిరసనగా.

## DEMAND NO. XXVII - WOMEN AND CHILD WELFARE RS.140,32,14,000/-

**Sri K.Ramulu:-** Sir, I move:

To reduce the allotment of Rs. 140,32,14,000/- for Women and Child Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా డ్వాక్రా గ్రూపులకు ప్రభుత్వ సహాయం అందించనందుకు నిరసనగా.

**Sri D.S. Redyanaik:-** Sir, I move:

To reduce the allotment of Rs. 140,32,14,000/- for Women and Child Welfare by Rs. 100/-

For failure of the Government to check attrocities against Women in the State.

To reduce the allotment of Rs. 140,32,14,000/- for Women and Child Welfare by Rs. 100/-

For failure of the Government to prevent Child abuse in many parts of the State.

To reduce the allotment of Rs. 140,32,14,000/- for Women and Child Welfare by Rs. 100/-

For the failure of Government to provide one third quota for Women in Government Service.

To reduce the allotment of Rs. 140,32,14,000/- for Women and Child Welfare by Rs. 100/-

For shortage of Hostels for working Women in Twin Cities and also in other Cities in the State.

**Sri M.A.Gafoor:-** Sir, I move:

To reduce the allotment of Rs. 140,32,14,000/- for Women and Child Welfare by Rs. 100/-

కర్నూలులో గల వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్వహణలో అనేక అవకతవకలు చేస్తూ, హాస్టల్ ఇన్‌మేట్స్‌ను బెదిరిస్తూ దౌర్జన్యం చేస్తు వున్న సూపర్నెంటుపై తగు చర్య తీసుకోవటంలో డిపార్ట్‌మెంట్ యొక్క ఘోర వైఫల్యానికి నిరసనగా.

**Sri K.Ramulu:-** Sir, I move:

To reduce the allotment of Rs. 140,32,14,000/- for Women and Child Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఐ.సి.డి.యస్. ఇబ్రహీంపట్నం ప్రాజెక్టులో పనిచేస్తున్న ఆయాలను ట్రాన్స్‌ఫర్ చేసినందుకు నిరసనగా.

**Sri D.China Mallaiah:-** Sir, I move:

To reduce the allotment of Rs. 140,32,14,000/- for Women and Child Welfare by Rs. 100/-

వరకట్న దురాచారం తగ్గించుటకు తగిన చర్యలు చేపట్టటములో వైఫల్యము చెందుచున్నందుకు నిరసనగా.

**DEMAND NO. IX-TRANSPORT DEPARTMENT Rs. 13,88,67,000/-**

**Sri P.Janardhan Reddy:-** Sir, I move:

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

For abnormal increase of Bus fares in Road Transport Buses in the State.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

For failure of the Government to replace old and damaged Buses particularly in Districts.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

For failure of Government to issue instructions and implement them to maintain the time schedules of Buses in Twin Cities.

**Sri D.Rajagopal:-** Sir, I move:

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

పాలకొల్లు నుండి ఆచంట (వయా పెనుమదం) కు షెటిల్ సర్వీసెస్ బస్సులను వేయమని అనేకసార్లు కోరినను ఇంతవరకు చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

పాలకొల్లు మండలము వాలమర్రు గ్రామము నిద్రగన్నేరు చెట్టు వద్ద కమ్మ హరిజనపేట, అరకట్ల కట్ట గ్రామస్తులు బస్సు దిగే నిమిత్తము రిక్వెస్టు స్టాపు కల్పించమని నర్సాపురం డిపో మేనేజరు గారిని కోరినను ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఏలూరు డిపో నుండి మార్టేరుకు మధ్యాహ్నము సమయములో వస్తున్న బస్సును ఆచంట వరకు పొడిగించి చర్య తీసుకోమని కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

రావులపాలెం ఆర్.టి.సి. డిపో నుండి పోడూరుకు ఒక బస్సు నడపాలని అనేకసార్లు కోరినను ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

పాలకొల్లు మండలము పూలపల్లి గ్రామము రూరల్ పోలీసుస్టేషన్ ఏరియాలో అంబేద్కర్ విగ్రహము వద్ద రిక్వెస్టు స్టాపు పెట్టినప్పటికి భీమవరం, ఏలూరు, నర్సాపురం డిపోల బస్సులు ఆపుట లేదని అనేకసార్లు కోరినను ఇంతవరకు చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

పోడూరుమండలము పండితవిల్లూరు గ్రామములో ఆర్టీసి బస్సు స్టాండు నిర్మించి చాలా సంవత్సరాలు అయినప్పటికీ మార్టేరు మరియు ఆచంట వైపువెళ్ళే బస్సులు పండితవిల్లూరు మీదుగా నడపాలని అనేకసార్లు కోరుతున్నప్పటికి ఇంతవరకు చర్య తీసుకోనందుకు నిరసనగా.

**Sri S.Venkata Veeraiah:-** Sir, I move:

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఖమంమ బస్ డిపో నుండి నడుపుతున్న ప్రైవేటు డీలక్స్ సర్వీసులు పాడయి, కురుస్తున్న వాటిని మార్చమని, వాటి స్థానంలో ఆర్టీసీ డీలక్స్ సర్వీసులను నడపమని కోరినను నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఖమ్మం బస్‌స్టేషన్ పారిశుధ్యం, క్యాంటిన్, టాయిలెట్స్ శుభ్రంగా ఉంచమని కోరినను ఉంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖమ్మం బస్ డిపోకు 40 బస్సులు మంజూరు చేసామని ఆర్టీసీ ఎమ్.డి. గారు ప్రకటించి ఇంతవరకు డిపోకు పంపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

కూసుమంచిలో బస్‌స్టేషన్ నిర్మాణం చేపట్టమని కోరినను ఇంతవరకు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఖమ్మం నుండి పాతర్లపాడు, జల్లేపల్లి, హైదర్‌శాయిపేట గ్రామాలకు బస్ సర్వీసుల సంఖ్యను పెంచమని కోరినను నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఖమ్మం నుండి జీళ్ళచెర్వు, నేలపట్ల, లోన్స్ తండ గ్రామాల మీదుగా కూసుమంచి, ఖమ్మంకు బస్ సర్వీసు సంఖ్య పెంచమని కోరినను నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఖమ్మం నుండి చెర్వు మాచారం, రాయుగూడెం, అప్పునర్సింహపురం గ్రామాలకు అదనంగా బస్ సర్వీసు నడపమని కోరినను నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఖమ్మం నుండి అనాసాగరం, ముజ్జుగూడెం, సదాశివపురం గ్రామాలకు బస్ సర్వీసును నడమని కోరినను నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఖమ్మం నుండి నేలకొండపల్లి బస్‌స్టేషన్‌లో బస్‌ను పర్మినెంట్‌గా అక్కడ పెట్టి నేలకొండపల్లి నుండి రాజేశ్వరపురం గ్రామాల మీదుగా కూసుమంచి వరకు షటిల్ బస్ సర్వీసులను వేయమని కోరినను వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఖమ్మం నుండి రామచంద్రపురం, బోదాలచురడ, సర్దేపల్లి గ్రామాలకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్ ట్రిప్పులను పెంచమని అడిగినను పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఖమ్మం నుండి మల్లారం గ్రామాలకు ఒక ట్రిప్పును అదనంగా బస్ సర్వీసును నడపమని కోరినను నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఖమ్మం నుండి హైదరాబాద్‌కు హైటెక్ బస్ నడపమని కోరినను నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఖమ్మంలో రెండవ బస్‌స్టేషన్ నిర్మాణం చేపట్టమని కోరినను చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఖమ్మం నుంచి జగ్గయ్యపేటకు ఖమ్మం డిపో నుండి ప్రజల అవసరాలకు సరిపోను బస్సు సర్వీసులు నడపమని కోరినను నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఖమ్మం నుండి పమ్మి, మల్లన్నపాలెం, చిరుమర్రి గ్రామాలకు ప్రత్యేకంగా బస్సు సర్వీసు నడపమని కోరినను వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఖమ్మం నుండి వేండిపల్లి, మాదాపురం, కట్టగూరం గ్రామాలకు ఎ.పి.యస్.ఆర్.టి.సి. బస్ సర్వీసు నడపమని కోరినను నడపనందుకు నిరసనగా.

**Sri K.Ramulu:-** Sir, I move:

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, కందుకూర్ మండలము, ముచ్చర్ల గ్రామ ప్రజానీకానికి రవాణా సౌకర్యము కల్గించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, కందుకూర్ మండలము దాసర్లపల్లి గ్రామ ప్రజలకు 40 సంవత్సరముల తర్వాత కూడా బస్సు, రవాణా సౌకర్యము కల్గించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మహేశ్వరం మండలం, కల్వకోట గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం కల్గించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మహేశ్వరం మండలం పెండ్యాల గ్రామ ప్రజలకు, రవాణా సౌకర్యము కలిగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మంచాల మండలము, లోయపల్లి, ఆంబోతు, తండా, బోడకొండ, సత్తివాని తండా, ఎల్లమ్మ తండా, రంగాపురం, గడ్డ మల్లాయగూడెం, గున్‌గల్ గ్రామాల విద్యార్థుల రవాణా సౌకర్యార్థం సాయంత్రము 4 గంటలకు బస్సు సౌకర్యము కల్గించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గంలోని మహేశ్వర మండలంలోని, నాగారం గ్రామ పంచాయతీ నందు పల్లి గ్రామం (మధిర) ప్రజలకు రాత్రిపూట బస్సు రవాణా సౌకర్యము కల్గించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం, పోరండ్ల గ్రామానికి రాత్రి పూట (నైట్ హాల్ట్) బస్సు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ ఆర్. టి. సి. బస్సు డిపో నుండి, ఇబ్రహీంపటన్ నుండి, గున్‌గల్, గడ్డం మల్లాయగూడెం, రంగాపురం మీదుగా లోయపల్లి వరకు రెండు ట్రిప్పులు పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలము, బేగంపేటి గ్రామ ప్రజలకు ప్రయాణ సౌకర్యము కల్గించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలము, గుమ్మడవెల్లి మీదుగా ఆకుల మైలారం నుండి, బేగంపేట, రాచూలూర్ మీదుగా హైద్రాబాద్ వరకు ప్రయాణికులకు రవాణా సౌకర్యం కల్గించనందుకు నిరసనగా.

**Sri Kunja Bojji:-** Sir, I move:

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచల పట్టణం గోదావరి కరకట్ట నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

**Sri N.Narasimha Reddy:-** Sir I move:

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

నల్లగొండలో ఎ. ఎ. యస్. ఆర్. టి. సి. బస్‌స్టేషన్‌ను విస్తృతపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

నల్లగొండలోని ఎ.పి. యస్. ఆర్. టి.సి. బస్సు స్టేషన్‌లో యున్న వాటర్ కూలర్‌ను ఉపయోగములోనికి తీసుకురావడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

నల్లగొండలోని ఎ.పి.యస్.ఆర్.టి.సి. బస్‌స్టేషన్‌లో అసంపూర్తిగా వున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను పూర్తి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

నార్కట్‌పల్లి బస్‌స్టేషన్‌లో రోడ్డు రిపేరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ట్రాన్స్‌పోర్ట్ ఆర్.టి.ఎ. వారు ఏజెంటు విధానాన్ని కొనసాగించుచు వాహనంబుల వారికి మధ్యదళారి విధానాన్ని అలవాటు చేస్తున్నా దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

నల్లగొండ జిల్లా ప్రైవేటు టెంపోలు, ఇతర వాహనములు స్టేజి క్యారేజిగా నడుపుచున్న వారిపై చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

నల్లగొండ తిరుపతికి ఎ.పి.యస్.ఆర్.టి.సి. బస్సు నడిచి రద్దు పరచిన దానికి నిరసనగా.

**Sri D.Rajgopal:-** Sir, I move:

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఆచంటలో ఆర్.టి.సి. బస్సు స్టాండు లేక ప్రయాణీకులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆర్.టి.సి. బస్సు స్టాండ్ నిర్మించడానికి చర్యలు తీసుకోమని కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

**Sri K.R.Suresh Reddy:-** Sir, I move:

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

For not alloting sufficient funds to the Transport Department in the Budget.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

For increasing the Bus passes Fares abnormally in all Categories.

**Sri K.Ramulu:-** Sir, I move:

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ ఆర్.టి.సి. డిపోలో మంచినీటి కొరత తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ ఆర్.టి.సి. డిపోలో బస్సుల కొరత తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గంలో ప్రజల వద్దకు పాలన సందర్భంలో రవాణా సౌకర్యం కొరకు ప్రజల దగ్గర నుండి వచ్చిన దరఖాస్తుల ప్రకారము రవాణా సౌకర్యము కల్గించనందుకు నిరసనగా.

**Sri N.Raghava Reddy:-** Sir, I move:

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

జంట నగరాలలోని చాలా రూట్లలో ప్రయాణీకుల ఒత్తిడికి తగని బస్సులను నడపని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

నల్లగొండ జిల్లా కేతపల్లి మండలం నందిం అనుపాముల గ్రామము మీదుగా కొండ కింది నుండి వెళ్లి బస్సు వేసి రోడ్డు బాగుచేసినా తిరిగి నడపని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

నల్లగొండ మిర్యాలగూడ రోడ్డులో మాడ్గులపల్లి, జంక్షన్‌లో ప్రజలు, ప్రతినిధులు కోరిన ఎక్స్‌ప్రెస్ బస్సులు ఒకటి రెండు అయినా ఆపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

నల్లగొండ జిల్లా నకిరేకల్ బస్టాండు విస్తృతపరచి ప్రయాణీకులకు సరిపోయిన వసతులు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

నార్కట్‌పల్లి నుండి అమ్మనబోలు నకారల్ నుండి గురజాల చిత్తటురు సూర్యాపేట నుండి మిర్యాలగూడెం కొప్పోలు, బీమావరం మీదుగా వెళ్ళే బస్సుల కప్పుపై జనం కూర్చుని ప్రయాణిస్తున్నా అదనపు బస్సులు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

చెక్ పోస్టులు ఉన్న రహదార్లపై వాహనాలు ఆపు చేయకుండా రోడ్డు దూరంగా కొంత స్థల సేకరణ చేసి ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

జంట నగరాలలో ఆర్డనరి బస్సులను తగ్గించి మెట్రో ఎక్స్‌ప్రెస్ మెట్రో లైనర్లను ఎక్కువగా వేసినందుకు నిరసనగా.

**Sri N.Narsimha Reddy:-** Sir I move:

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి ఎ.పి.యస్.ఆర్.టి.సి. డిపోవారు దాసరిగూడెం గుర్రుల్ల బాడివి గ్రామాలకు బస్సు సౌకర్యం నిలిపివేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి ఎ.పి.యస్.ఆర్.టి.సి. డిపోవారు నార్కట్‌పల్లి చిన్నా నారాయణపురం మీదుగా శేరిబావిగూడెం యెల్లారెడ్డి గూడెం మీదుగ నల్లగొండకు బస్సు సౌకర్యం కల్పించనందుకు నిరసనగా.

Sri D.Chinna Mallaiah: Sir, I move:

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఆర్‌టివోలు, వెహికల్ ఇన్‌స్పెక్టర్‌లు అవినీతి, అక్రమాలకు పాలువడి ప్రభుత్వ ఆదాయాలు తక్కువ చేయుటకు ఉపయోగపడుతున్నా చర్యలను అరికట్టబడుట లేనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

ఇందుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు ఆర్.టి.సి. బస్సులు నడుపబడుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

కరీంనగర్ జిల్లాకు సరిపడే కొత్త బస్సులు మంజూరి చేయబడుట లేనందుకు అదేవిధంగా బస్సుల ప్రయాణాల ఛార్జీలు పెంచినందుకు నిరసనగా.

**Sri Kunja Bojji:-** Sir, I move:

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

భద్రాచల్ల డిపో నందు – బస్‌ల మధ్యా రిపేర్లు వచ్చి మధ్యలో ఆగిపోతున్నాయి, ప్రతి ట్రిప్పు ఆలస్యంగా త్రిప్పుతున్నారు. డిపో సరియైన కండిషన్‌లో లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

భద్రాచల్ల నియోజకవర్గములో- భద్రాచల్ల డిపోలో దాదాపు బస్సులు అన్ని కండమ్ అయినవి తిప్పుతున్నారు. మా డిపోకు చాలా బస్సులు కొత్తవి ఇవ్వవలసి యున్నా ఇవ్వనందుకు నిరసనగా యం.డి.కి అప్లికేషన్ ఇచ్చి చాలా నెలలు అయినా దాని గురించి పట్టించుకోనందుకు నిరసనగా.

**Sri M.Kodanda Reddy:-** Sir, I move.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

For failure of the Government to get repaired shelters at various bus stops in Twin Cities.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

For negligence of the Government to provide adquate number of Buses in the State particularly on various routs in Twin cities in view of the increase in traffic.

**Sri J.Ranga Reddy:-** Sir, I move.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

మిర్యాలగూడెం నుంచి హైదరాబాద్‌కు ఒక హైటెక్ బస్సు నడపాలని కోరినాము కాని ఇంతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా.

**Sri M.A. Gafoor:-** Sir, I move.

To reduce the allotment of Rs. 13,88,67,000/- for Transport Department by Rs. 100/-

రాష్ట్రములోని లారి క్లీనర్లలో అందరు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇన్సూరెన్స్ స్కీమ్ నందు చేర్చనందుకు నిరసనగా

**Chairman:-** Cut motions moved.

**Chairman:-** The House is adjourned to meet again at 8.30 AM on 17.9.1996.

(Then the House was adjourned at 1.55 PM to meet again at 8.30 A.M. on 17.9.1996).